లింగమగుంట తిమ్మకవి కృత

సులక్షణసారము

(ఛందశ్శాస్త్రము - వివరణసహితము)

విద్వాన్ శ్రీరావూరి దొరస్వామిశర్మచే

పరిష్కృతము

(క్రొత్తకూర్పు)

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే బ్రకటితము.

All Rights Reserved

C-6150

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
AT THE VAVILLA PRESS
Madras—1955.

Library
Ac. No 17016
Hyderabad-500 044.

పీఠిక

ఆంధ్రచ్ఛందోగ్రంథములలో సులక్షణసారము బహుళప్రచారముగల గ్రంథము. తెనుఁగున ఛందశ్శాస్త్రము నేర్వఁదలఁచిన విద్యార్థికి సులక్షణసారము ప్రథమపాఠ్యము. ఇందలి లక్షణములు సులభములు, విశదములు నగుటచేతఁ బండితులకు వానిలోఁ గొన్ని వాచోవిధేయములుగా నుండును.

ఈ గ్రంథమును లింగమగుంట తిమ్మకవి రచించెను. ఇతఁడు చదలువాడగ్రామనివాసి. చదలువాడలోని శ్రీ రఘురాముఁ డితని యిష్టదైవము. రంగరాట్ఛందమున సులక్షణసారము లోనివిగాఁ జేర్పఁబడిన పద్యములు రామసంబుద్ధితో వెలయుచున్నవి. కనుక తన యిష్టదైవమగు చదలువాడ శ్రీ రఘురామ నామాంకితములుగానే యితఁడు లక్షణములు విరచించుట స్పష్టము. ఇతఁడు ఋక్శాఖకుఁ జెందినవాఁడు. కాశ్యప సగోత్రుఁడు. ఇతని తండ్రి లక్ష్మణార్యుఁడు. తల్లి తిమ్మాంబ. ఇతని యగ్రసోదరుఁడు రామకవి. మత్స్యపురాణమును, వామనపురాణమును, చదలువాడ మాహాత్మ్యమును, ఆనందకానన మాహాత్మ్యమును రచించిన కవీశ్వరుఁడు. 'పాండురంగసుకవి, తెనాలి రామకృష్ణకవి కీరామకవి యల్లుఁడు. అందుచే నీతిమ్మకవి క్రీ. శ. పదునాఱవ శతాబ్ది యుత్తరార్ధమున జనించి యుండినట్లు నిశ్చయింపవలసి యున్నది. ఇతఁడు శ్రీవైష్ణవమతావలంబకుఁడు. భట్టరు చిక్కాచార్య యితనికి గురువు. ఇతఁడు లక్షణశాస్త్రములెల్లఁ బరీక్షించుటఁ గొంతకొంత రొుఱిఁగిన వాఁడు. తన సోదరుఁడగు లింగమగుంట రామకవి కితఁడు లేఖకుఁడుగాఁ గూడ నుండినట్లు తెలియుచున్నది. ఇతఁడు తన కాలమువఱకుఁ దెలుఁగులో వెలసిన లక్షణగ్రంథములెల్లఁ బరిశోధించి, యందలి లక్షణములకుఁ బ్రాచీన కవీశ్వరుల గ్రంథములనుండి లక్ష్యములఁ బరిగ్రహించియుఁ గొన్నిలక్షణముల స్వయముగా విరచించియు నీ సులక్షణసారమును రచించినాఁడు.

ఈ గ్రంథము క్రీ. శ. 1862 వ సంవత్సరమునుండి ముద్రితమగుచు వచ్చుచున్నది. కాని యింతవఱకుఁ బ్రచారములోనుండిన యీ గ్రంథమునకుఁ గర్త వెల్లంకి తాతంభట్టు అని పొరబాటుగాఁ బూర్వ ముద్రణముల యందుఁ జేర్పఁబడినది. మఱియుఁ బూర్వ ముద్రిత గ్రంథ మనుక్రమ విరహితమై, యసాధులక్షణ ప్రదర్శకమై, యసమగ్రమై యుండుటను బండితులు గుర్తించి తెలుపఁగా దానిని బండితులచేఁ బరిశోధింపించి మఱల ప్రకటింపవలయు నని మేము చిరకాలముగాఁ గోరుచుంటిమి. 'సులక్షణసార

మొనగూర్చి విమర్శనముచేసి మా 'త్రిలిఙ్గ'లో శ్రీరావూరి దొరస్వామి శర్మగారు అనేక వ్యాసములను విరచించిన వారగుట వారినే యీ గ్రంథమును బరిష్కరించి యిండని కోరితిమి. వారును తంజావూరులోని సులక్షణ ప్రతిని జూచివచ్చి యింకను సాంధ్రిచ్ఛందోగ్రంథ విషయములయందుఁ దమకుఁగల యనుభవముతోఁ బూర్వ ముద్రిత సులక్షణమును బరిచూచి యితర లక్షణగ్రంథములయందు సులక్షణసారములోనివిగా నుదాహరింపఁబడిన పద్యములెల్ల సమకూర్చి చేర్చి యింకను నావశ్యకమగుపట్టుల ననేక నూతనాంశములఁ జేర్చి యీ పరిష్కృత గ్రంథమును దయారుచేసి యిచ్చిరి.

పూర్వసులక్షణములో లేనివి యిరువదిపద్యము లిందుఁ గ్రొత్తగాఁ జేర్పఁబడినవి. గ్రంథాద్యంత పద్యములు తంజాపురపుఁ బ్రతి ననుసరించి కూర్పఁబడినవి. షట్ప్రత్యయములలో గలక్రియాప్రత్యయ మున్నదని తెలియుటచేఁ దక్కినవి యనంతుని ఛందమునుండి గ్రహింపఁబడినవి. వృత్తములు ఛందస్సంఖ్యానుక్రమ పద్ధతిలో నేకాదిషడ్వింశతి పర్యంత మిందుఁ బరిష్కరింపఁబడినవి. పూర్వ ముద్రణములో నెన్మిదవఛందమునుండి వృత్తములు చెప్పబడినవి. రంగరాట్ఛందములన నాఱవ, యేడవ ఛందస్సులలో నొక వృత్తము లెఱుకపడినవి. అందుచే మొదటి యైదు ఛందముల వృత్తములు కవిజనాశ్రయస్థములు గ్రహింపఁబడినవి. ఇతర లక్షణగ్రంథములలో సులక్షణసారములోని వని పేర్కొనఁబడిన పద్యము లిందాయాయి పట్టులఁ జేర్పఁబడినవి. నూతనముగాఁ జేర్పఁబడిన పద్యములకు వివరణములు రచింపఁబడుటేకాక పూర్వ సులక్షణ వివరణములోని స్ఖాలిత్యము లిందు సవరింపఁబడినవి. ప్రాచీన గ్రంథములలోనివని యుదాహరింపఁ బడినపద్యముల యాకరములు శ్రద్ధగాఁ బరిశోధింపఁ బడినవి. ఇట్లు బహుశ్రమకోర్చి మాకీ గ్రంథమును జక్కగా సర్వాంగ సుందరముగాఁ బరిష్కరించి యొసఁగిన శ్రీ రావూరి దొరస్వామి శర్మగారికి మా కృతజ్ఞతాపూర్వకవందనములు.

తెలుఁగునఁగల లక్షణగ్రంథముల నన్నిటిని గ్రమముగా విద్వత్పండితులచేఁ బరిష్కరింపించి ప్రకటింపవలయునని మా కోరిక. మా యీ ప్రయత్నమునకుఁ బండితామోదము లభింపఁగల దనియే విశ్వసింతుము.

మదరాసు
22-9-1950

ఇట్లు
వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రి.

విషయసూచిక

విషయము.	పుట.	విషయము.	పుట.
అవతారిక	1	తరువోజ	30
1. సంజ్ఞాప్రకరణము		మధ్యాక్కర	32
మాత్రాలక్షణము	4	ఆటవెలది, తేటగీతి	33
గురులఘు స్వరూపము	4	సీసము	34
గురులఘువులకు గుఱుతులు	5	4. వృత్తప్రకరణము	
గణస్వరూపము	6	సమవృత్తములు	38
సమ (ప్రధాన) గణములు	8	శ్రీవృత్తము	40
ఇంద్ర సూర్య చంద్ర గణములు	11	శ్రీపెంపు	,,
2. షట్ప్రత్యయ ప్రకరణము		వినయము	41
షట్ప్రత్యయములు	12	బింబము	,,
ప్రస్తారము	13	సుందరి	41
నష్టలబ్ధి	15	విజయశుభము	42
ఉద్దిష్టము	16	ప్రసవకరము	42
వృత్తసంఖ్య	17	విద్యున్మాల	43
అధ్వభాగము	18	భద్రకము	43
లగక్రియ	,,	మణిరంగ	44
సూర్యేంద్రచంద్రగణోత్పత్తి	23	ఇంద్రవజ్ర	,,
3. జాత్యుపజాతి ప్రకరణము		ఉపేంద్రవజ్ర	45
కందము	25	ఉపజాతి	45
ఉత్సాహ	27	రథోద్ధతము	46
ద్విపద	28	స్వాగతము	,,
		తోవకము	47

విషయము.	పుట.
పాదపము	47
భుజంగప్రయాతము	48
ఇంద్రవంశము	,,
వంశస్థము	49
స్రగ్విణి	,,
ద్రుతవిలంబితము	50
తోటకము	,,
తోదకము	51
మంజుభాషిణి	,,
వనమయూరము	52
వసంతతిలకము	,,
మదనము	53
మాలిని	,,
నరసాంకము	54
సుగంధి	,,
పంచచామరము	55
శిఖరిణి	,,
పృథ్వి	56
మందాక్రాంత	57
మత్తకోకిల	,,
తరలి	58
శార్దూలవిక్రీడిత	,,
తరలము	59
ధృవకోకిల	,,
మేఘవిస్ఫూర్జితము	60
చంద్రకళ	61
మత్తేభవిక్రీడిత	,,

విషయము.	పుట.
ఉత్పలమాల	62
అంబురుహము	63
చంపకమాల	64
స్రగ్ధర	,,
మహాస్రగ్ధర	65
మానిని	66
తరళము	67
కవిరాజవిరాజితము	,,
క్రౌంచపదము	68
సాధ్వి	69
ప్రభు	70
మలయజము	,,
మంగళమహాశ్రీ	71
ఉద్ధురమాలావృత్తములు	72
లయగ్రాహి	,,
లయవిభాతి	73
లాక్షణి	74
రమణకము	75
దండకము	76

5. యతిప్రకరణము

విషయము.	పుట.
యతిపర్యాయపదంబులు	77
యతినిర్వచనము	,,
యత్యక్షరమైత్రి	,,
యతిభేదంబులు	79
స్వరయతి	82
పరసస్వరయతి	83

విషయము.	పుట.
లుప్తవిసర్గకస్వరయతి	84
రివళి	85
ఋవళి	86
వృద్ధియతి	87
ఞకారయతి	88
వర్గయతి	89
బిందుయతి	90
ఞ్ఞావడి	91
పోలికవడి	92
ఛక్కటియతి	93
మావడి	94
యావడి	95
భిన్నయతి	97
అభిన్నయతి	99
భిన్నాభిన్నయతిభేదము	100
అభేదయతి	102
ఎక్కటివడి	103
సరసయతి	105
సంయుక్తయతి	106
వికల్పయతి	108
అనునాసిక వికల్పయతి	109
టావడి	110
ఉభయయతి	111
శకంధ్వాదియతి	112
ప్రాదియతి	,,
నిత్యసమాసయతి	113
ఆదేశయతి	116

విషయము.	పుట.
దేశియయతి	118
నిత్యయతి	,,
ప్రభుయతి	119
విభాగయతి	120
కాకుస్వరయతి	121
ప్లుతయతి	122
అఖండవడి	124
సౌభాగ్యయతి	129
ప్రాసయతి	130
అప్రాస్యయతులు	131
6. ప్రాసప్రకరణము	
ప్రాసలక్షణము	132
ప్రాసమైత్రి	,,
శబ్దాలంకారప్రాసములు	133
7. అక్షరగుణదోషవిచార ప్రకరణము	
వాయుబీజాక్షరములు	186
అగ్నిబీజాక్షరములు	,,
భూబీజాక్షరములు	137
ఉదకబీజాక్షరములు	,,
ఆకాశబీజాక్షరములు	,,
పంచభూతబీజాక్షర ఫలంబులు	138
అమృతాక్షర విషమాక్షరములు	139
విషమాక్షరప్రయోగములకు లక్ష్యములు	143

విషయము.	పుట.
శ్రీకారప్రభావము	148
వర్ణముల కధిపతిగ్రహములు	149
అక్షరములవిశేషము	,,
మాతృకార్చనావిధానము	150
సంయుక్తాక్షరప్రయోగము	152
అక్షరశుద్ధి	,,
8. గణవిషయవిచార ప్రకరణము	
గణోత్పత్తి	153
అష్టగణలక్షణములు	155
గణాధిదైవతములు	160
గణఫలములు	,,
గణయాహములు	162
గణజాతులు	163
గణలింగములు	,,
రసమైత్రి	164
గణదోషములు	165
గణములచాయలు	165
నక్షత్ర శుభాశుభఫలములు	166
జీవనిర్జీవనక్షత్రములు	,,
దగ్ధజ్వలితధూమితనక్షత్రములు	167
గణగ్రహమైత్రి	169
నైసర్గిక శుభపాపగ్రహములు	,,
గ్రహగణరాశిమైత్రి	170
గ్రహమైత్రి	171
గ్రహములవర్ణము	172
చంద్రునకుగల ప్రత్యేకఫలము	173
చంద్రునివశ్యకఫలము	,,
కావ్యారంభప్రశస్త వారములు	174
గణయోగములు	,,
గణసంయోగ విశేషములు	185
గ్రంథోపసంహారము	187

శ్రీరస్తు

సులక్షణసారము

అవతారిక

శ్రీ*వనితాసమభూతన
యావత్కోజార్ద్రకుంకుమాంకితవక్షుః
పావనతరచారిత్రుని
సేవించెదఁ జదలువాడ • శ్రీరఘురామున్.[1] 1

లఘువివరణము.—సులక్షణసార కర్తయగు లింగముగుంట తిమ్మన తా రచింపఁదలంచిన ఛందోగ్రంథ నిర్విఘ్నపరిసమాప్తికై ప్రాచీన కవిజనసంప్రదాయము చొప్పున గ్రంథాదియందు నమస్క్రియారూపమంగళమును గావించుచున్నాఁడు. కవి చదలువాడ గ్రామనివాసి. అందు వెలసియున్న యిష్టదైవమగు రామమూర్తిని స్తుతించినాఁడని గ్రహించునది.

*సీ. శ్రీవైష్ణవహితుండఁ, • జిక్కయభట్టరు
శిష్యుఁడఁ, గవితా•విశేషశేష

---

* ఈగుఱుతుగల పద్యము లీముద్రణమునఁ గ్రొత్తగాఁ జేర్పఁబడినవి.

1. పూర్వముద్రణమున అనంతునిఛందములోని కృతి ముఖస్తుతి పద్యము 'శ్రీరామాస్తనమండలీ'యన్నది యుండెను. ఈపద్యము తంజావూరులైబ్రరీలోని సులక్షణసారప్రతినుండి గ్రహింపఁబడినది.

తులితసర్వార్యపౌత్రుఁడ, లక్ష్మణయకుఁ ది
మ్మాంబకు సుతుఁడఁ, జెంద్దనకు మార
నకు రామకవివరునకు ననుజన్ముఁడ,
నారామకవి చెప్పినట్టి మహిత
[1]మత్స్యపురాణ వామనపురాణాదిస
త్కవితల కెల్ల లేఖకుఁడ, వృద్ధ
గీ. కుండికాతీర లింగమగుంటనామ
పట్టణస్థితికుండ, సౌభాగ్యయుతుఁడ,
నాదిశాఖాప్రవర్తన నమరువాఁడఁ,
గాశ్యపసగోత్రుఁడను, దిమ్మకవిని నేను. 2

వి. సుగమము. ఇందుఁ గవి స్వీయవృత్తాంతమును దెల్పుచున్నాఁడు.

ఛందోమహిమ

(అనంతుని-ఛందము)

క. విద్యలలోపల నుత్తమ
విద్య కవిత్వంబు మఱి కవిత్వము ఛందో
వేద్యము గావునఁ జెప్పెద
హృద్యంబుగఁ గవితచంద మేర్పడఁ గృష్ణా! 3

వి. ఓ శ్రీకృష్ణా! విద్యలన్నిటిలో శ్రేష్ఠమగువిద్య కవిత్వము. అట్టి కవిత్వము ఛందశ్శాస్త్రమువలననే తెలియనగును. కావున మిక్కిలి సులభముగాఁ గవిత్వముచేయుశక్తి గలుగునట్లు ఛందోగ్రంథమును జెప్పెదను.

క. లక్షణశాస్త్రము లెల్లఁ బ
రీక్షించుటఁ గొంతకొంత యెఱిఁగినవాఁడ

---

1. లింగమగుంట తిమ్మనకు జ్యేష్ఠభ్రాత రామకవి; ఇతఁడు మత్స్య వామనపురాణకర్త, మఱియు చదలువాడ మాహాత్మ్యము, ఆనందకానన మాహాత్మ్యము రచించె; ఇతఁడు తెనాలి రామకృష్ణుని యల్లుఁడు.

[1]లాక్షణికానుగ్రహిత సు
లక్షణసారము రచింతు • లక్ష్యము లమరన్. 4

వి. నేను ఛందశ్శాస్త్రమెల్లఁ జదివి, లక్షణగ్రంథముల నెల్లఁ బరికించి కొంచెముకొంచెము తెలిసికొని యున్నాఁడను. ఆచార్యులవలనను, ఛందోగ్రంథములను రచియించినవారిదయవలనను నేనిపుడు సులక్షణసార మను పేరుగల లక్షణగ్రంథమును జేయఁబూనితిని.

తే. [2]కొంద ఱెంచులక్షణమును • గొంద ఱెంచ
రందఱును నెంచినవి కొన్ని • యవియు నవియు
దొరయఁగాఁ గూర్చి కవిసమ్మతులను [3]వ్రాయు
దొకటి కొకటికి సంస్కృతాంధ్రోక్తు లెనయ. 5

వి. ఇంతకు మున్ను లక్షణగ్రంథముల రచించినవారిలోఁ గొందఱు చెప్పినవి మఱికొంద ఱొప్పుకొనలేదు. కావున నేను వారిలక్షణగ్రంథంబులను గొన్నింటిని నింక ననేక గ్రంథంబులను బరిశీలించి తెనుఁగుభాషలోని లక్ష్యలక్షణములకుఁ బొందికయగునట్లు సకలలాక్షణికసమ్మతంబుగా నీసులక్షణసారంబు రచియింపఁబోవుచున్నాఁడను.

*తే. గ్రంథసామగ్రి గలుగుటఁ • బ్రతిపదమున
కన్ని లక్షణములు [4]వ్రాయు • దనిన నందు

1. లాక్షణికానుగ్రహిత. పూ.ము; (రెండు రూపములు దుష్టములే)
2. పూ. ము. పా. కొంద ఱెంచెదు రీతులఁ గొంద ఱెంచ, రందఱును చెప్పినవి కొన్ని......వ్రాయ నుక్తలక్ష్యప్రదంబు లాంధ్రోక్తులెనయ.-పై పాఠము కవుల చరిత్రలోనిది. 3.4 వ్రాయుదుఙ్+ఒకటి, వ్రాయుదుఙ్+అనిన-సంధి ఘటన యసాధువు.

గ్రంథవిస్తర మగుఁ గానఁ • గవిత[1]మాత్ర
మెన్నిటను దేటపడు నన్ని • విన్నవింతు. 6

టి. ఛందములోని ప్రత్యంశమునకు లక్షణములు బహుగ్రంథములు కలిపించేసి వ్రాయవచ్చునుగాని గ్రంథవిస్తర మగునన్న భయమున సంగ్రహముగఁ గవితాలక్షణమును జెప్పెద ననుచున్నాఁడు.

---

1. సంజ్ఞాప్రకరణము

మాత్రాలక్షణము

క. మాత్ర యన నొక్క లఘు వగు
మాత్రలు రెం డైన గురువు • మఱి యొన్నఁబడున్
[2]ధాత్రిని నలుబదినాలుగు
మాత్రలుగాఁ గందమునకు • మాత్రలు వెలసెన్. 7

టి. మాత్ర యనఁగా జిటికవేయునంతకాలము. అ-ఇది ఒకమాత్రలో నుచ్చరింపఁదగును గాన లఘువు అనఁబడును. రెండుమాత్రలకాలములో నుచ్చరింపఁబడు వర్ణము గురు వనఁబడును. ఆ. కందపద్యమున నలుబదినాలుగు మాత్రలు గలవు.

గురులఘుస్వరూపము - (అనంతుని-ఛందము)

క. వివిధముగఁ జాఁపి పలికెడు
నవియును మఱి యూఁదిపలుకు నవియును గురువుల్

---

1. మాత్ర. 2. కందమునకు మాత్ర లిందుఁ జెప్పుట యప్రస్తుతము.

ఘువి నిలిపి పలుకువర్ణము
లవి యెల్లను లఘువు లయ్యె • నంబుధిశయనా. 8

వి. దీర్ఘాచ్చులును, దీర్ఘాచ్చులతోఁ గూడినహల్లులును గురువులనం బడు. ఉదా.—ఆ, ఈ, ఊ, కా, కీ, కూ మొదలైనవి. నిలిపి పలుకఁబడు వర్ణంబులు లఘువులనఁబడు. ఉదా.—అ, ఇ, ఉ, క, కి, కు, కృ మొదలైనవి. ఒకమాత్రకాలములో నుచ్చరింపఁబడునది లఘువు. రెండుమాత్రలకాలములో నుచ్చరింపఁబడునది గురువు.

(భీమన-ఛందము)

క. గురువులు - నిడుదలు, జడ్డ
క్కరముల వొట్టుల పిఱుందఁ కడ నూఁదిన య
క్కరములు; పెఱయవి లఘువులు;
గురులఘువులు మూఁడు గూడికొన [1]గణము లగున్. 9

వి. దీర్ఘములైన యచ్చులును, దీర్ఘములైన అచ్చులతోఁ గూడిన హల్లులును, సంయుక్తాక్షరములకు (ఒక హల్లుక్రింద నొకహల్లు-క్త, క్వ, ష్ట, త్త, క్క ఇట్టు కలసిన యక్షరములకు) ముందున్న యక్షరములును, న్, (ర్) ళ్, ర్. మొదలగు పొల్లుహల్లులతోఁ గూడిన హ్రస్వాక్షరములును, అనుస్వారమునకు ముందున్న హ్రస్వాక్షరములును గురువు లనఁబడును. తక్కినవి (తల కట్టు, గుడి, కొమ్ము, వట్రువసుడి మొదలగువానితోఁ గూడిన హల్లులు) లఘువు లనఁబడును.

గురులఘువులకు గుఱుతులు

క. గురువులకు సంజ్ఞ యొక్క
ట్లరయం దలక్రిందు వ్రాయునటులం జెలఁగున్

1. గణమయ్యెన్ - భీమనఛందములోని పాఠము.

ధరపై లఘువులు వెలయుఁగ
గరిమఁ నిడుగీటు వ్రాయుఁ కరణి ముకుందా. 10

వి. మనము తెనుఁగుభాషలో వ్రాయుం ౧ (ఒకటి) అను సంఖ్యను
ఒ ఇట్లు తలక్రిందుగా వ్రాసితిమేని యా గుఱుతు గురువును దెలుపును.
। ఇట్లు పాలికవలె నిడుపుగాఁ నొక్కటి గీచితిమేని యది లఘు వనంబడు.
అనఁగా :

ఒ ఈచిహ్నము గురువును దెలుపును. }
। ఈచిహ్నము లఘువును దెలుపును. }

అని ముఖ్యాభిప్రాయము.

(భీమనఛందము)

క. తరుణతర శిశిరకర సురు
చిరరేఖాకార మగును ♦ జెలువుగ వ్రాయఁగ
గురువు, మఱి లఘువు నిశిత
స్మరశరనిభ మగును వ్రాయ ♦ మల్లియరేచా! 11

గణస్వరూపము

(భీమనఛందము)

క. గగణ మన నొక్కగురువగు
లగణం బన నొక్కలఘువు ♦ లాలిత్యముగా
వగణ మన లఘువు గురువును
హగణం బన గురువు [1]లఘు వంహార్పతితేజా. 12

వి. ఒక గురువు 'గ' గణము అనియు, ఒక లఘువు 'ల' గణమనియుఁ
జెప్పఁబడును. మొదటి యక్షరము లఘువును రెండవ యక్షరము గురువును

---

1 లఘువు హారిభక్తపరా-మూ. సు. పా. విష్ణు సంబుద్ధి భీమనఛందమున
నుండఁజాలదు. పైపాఠమే భీమనఛందమున వెలయుచున్నది.

నైన మొదల 'వ' గణ మనఁబడును. మొదటి యక్షరము గురువును రెండవ యక్షరము లఘువునైనచో 'హ' గణ మనఁబడును.

క. లలమునకు రెండు లఘువులు
వలనొప్పఁగ లఘువు గురువు ♦ [1]వఱలును లగమై
గల మయ్యె గురువు లఘువును
జలజాక్షా గగ మనంగఁ ♦ జను గురుయుగముల్. 18

వి. లల మనఁగా రెండు లఘువులు గలగణము. లగ మనఁగా మొదట లఘువు, పిదప గురువును గలగణము. గల మనఁగా మొదట గురువు, పిదప లఘువును గలగణము. గగ మనఁగా రెండు గురువులు గలగణము.

గణము.	గుఱుతు.	ఉదా.	వివరణము.
లల=	। ।	వర	లఘువు, లఘువు
లగ= (వ)	। U	కదా	లఘువు, గురువు
గల= (హ)	U ।	కాదు	గురువు, లఘువు
గగ=	U U	కాదా	గురువు, గురువు

వీనిలో । U=లగమునకు వగణమనియు, U ।=గలమునకు హగణమనియు వేఱుపేళ్లు గలవు. [2]గగమునకు 'గా' యనియు, లలమునకు 'లా' యనియు దీర్ఘములుగాఁ జెప్పవచ్చును; ఇట్లంతట నూహించుకొనునది.

(అనంతుని-ఛందము)

క. శౌరి యనిన హగణం బగుఁ,
జేరి హరీ [3]యనిన నుల్లసిల్లును వగణం,

---

1. వగణంబయ్యెన్-ము. సు. పా. వగణ హగణములు పూర్వపద్యమునఁ జెప్పఁబడినవి. ఈపద్యమున లగ, గలములు చెప్పఁబడవలెను.
2......మఱి దీర్ఘ స్వరయుక్తమై యున్న గణాక్షర మది తద్గణము కట్టిగాఁ జెప్పఁబడున్. (భీమనఛందము.) 3. యనఁగ.

ఖారయఁ గృష్ణా యనినను
ధారుణి గగమంద్రు, లలము • దా హారి [1]యన్నన్. 14

సమ (ప్రధాన) గణములు—(భీమనఛందము)

క. గురువులు మూఁ డిడ మగణము
పరఁగంగా నాదిగురువు • భగణం బయ్యెన్
[2]ధర మధ్యగురువు జగణము
సరసగుణా యంత్యగురువు • సగణం బయ్యెన్. 15

క. నగణంబు మూఁడులఘువులు
యగణంబున కాదిలఘువు • యమతనయనిభా
రగణంబు మధ్యలఘు వగుఁ
దగణంబున కంత్యలఘువు • [3]దాక్షిణ్యనిధీ. 16

వి. సమగణములు మూఁడేసి యక్షరములం గలవి. అట్టిగణము లెనిమిది.

1 మగణము=మూఁడు అక్షరములు గురువులుగాఁ గలది.
2 భగణము=ఆద్యక్షరము గురువుగాఁ గలది.
3 జగణము=మధ్యాక్షరము గురువుగాఁ గలది.
4 సగణము=అంత్యాక్షరము గురువుగాఁ గలది.
5 నగణము=మూఁడక్షరములు లఘువులుగాఁ గలది.
6 యగణము=ఆద్యక్షరము లఘువుగాఁ గలది.
7 రగణము=మధ్యాక్షరము లఘువుగాఁ గలది.
8 తగణము=అంత్యాక్షరము లఘువుగాఁ గలది.

1. యనిరా. 2. జా. 2. దానవినోదీ.

(ఉత్తమగండచ్ఛందము)

క. మగణము శ్రీనాథా యన
భగణము కేశవ యనంగఁ • [1]బరికింపంగా
జగణము ముకుంద యనఁగా
సగణము వరదా యనంగ • సర్వజ్ఞనిధీ. 17

క. నగణము వరద యనంగా
జగతి మురారీ యనంగఁ • జను యగణంబున్
రగణంబు మాధవా యనఁ
తగణము దైత్యారి యనఁగఁ • దామరసాక్షా. 18

మగణము=ఉదా—శ్రీనాథా (అన్నియక్షరములు గురువులు.)

భగణము=ఉదా—కేశవ (మొదటియక్షరము గురువు.)

జగణము=ఉదా—ముకుంద (రెండవయక్షరము గురువు.)

సగణము=ఉదా—వరదా (కడపటియక్షరము గురువు.)

నగణము=ఉదా—వరద (అన్నియక్షరములు లఘువులు.)

యగణము=ఉదా—మురారీ (మొదటియక్షరము లఘువు.)

రగణము=ఉదా—మాధవా (నడిమియక్షరము లఘువు.)

తగణము=ఉదా—దైత్యారి (కడపటియక్షరము లఘువు.)

ఈగణములను సులువుగాఁ దెలిసికొనుటకై యీక్రింది చక్రమును చక్కఁగా గ్రహింపుఁడు.

---

1. బరికింపఁదుదిన్-ము. సు. పా. ఇందు తుదిశబ్దమున కర్థము లేదు గాన సవరింపఁబడినది.

సంఖ్య	గణముల పేర్లు.	గురులఘువులు.			ఉదాహరణము.	లక్షణములు.
		మొ.	న.	క.		
1.	మ	U	U	U	శ్రీనాథా	అన్నియక్షరములు గురువులు
2.	భ	U	I	I	కేశవ	కే=గు; శ=ల; వ=ల.
3.	జ	I	U	I	ముకుంద	ము=ల; కుం=గు; ద=ల.
4.	స	I	I	U	వరదా	వ=ల; ర=ల; దా=గు.
5.	న	I	I	I	వరద	అన్నియక్షరములు లఘువులు.
6.	య	I	U	U	మురారీ	ము=ల; రా=గు; రీ=గు.
7.	ర	U	I	U	మాధవా	మా=గు; ధ=ల; వా=గు.
8.	త	U	U	I	దైత్యారి	దై=గు; త్యా=గు; రి=ల.

క. నగణముపయి గురు వున్నను
నగ మగు, లఘువున్నయెడల • నల మగు వరుసన్,
సగణముపయి లఘు వున్నను
దగ సల మగుఁ, గంజహితసుధాకరనయనా. 19

వి. నగణ సగణములకు లక్షణము దెలిపియున్నదిగదా. ల యనఁగా లఘువనియుం, గ యనఁగా గురువనియుఁ దెలియవలయును. నగణముమీఁద లఘు వున్నయెడల నలమనియు, నగణముమీఁద గురువున్నయెడల నగ మనియుం, సగణముమీఁద లఘువున్నయెడల సల మనియుఁ జెప్పఁబడును.

నలము = I I I I = నాలుగులఘువులు = ఉదా—వదనము.

నగము = I I I U = ల, ల, ల, గ = ఉదా—జలధరా.

సలము = I I U I = ల, ల, గ, ల = ఉదా—సుమణాండు.

ఇంద్రసూర్యచంద్రగణములు

క. [1]నల, నగ, సల, భ, ర, తలు నా
నెలమిని నీయాఱుగణము • లింద్రగణంబుల్;
గల, నగణము లిరెండును
జలజాప్తగణంబు లయ్యె • జగదాధారా. 20

(అనంతునిఛందము)

క. [2]గల, నగణము లినుఁ; డింద్రుఁడు
నల, నగ, సల, భ, ర, త; లింక • నగగ, నహ, సలా,
భల, భగురు, మలఘు, సవ, పహ,
తల, రల, నవ, నలల, రగురు, • తగ, లిందుఁ డజా. 21

సూర్యగణములు

1. హ (గల) గణము U I
2. నగణము I I I

ఇంద్రగణములు

1. నల I I I I
2. నగ I I I U
3. సల I I U I
4. భ U I I
5. ర U I U
6. త U U I

చంద్రగణములు

1. నగగ = I I I | U U
2. నహ = I I I | U I
3. నలల = I I U I I
4. భల = U I I I + I
5. భగురు = U I | I U
6. మలఘు = U U | U I

---

1. ఇంద్రసూర్యగణములఁ దెల్పును. 2. సూర్యేంద్రచంద్రగణములఁ దెల్పును. మొదటిపద్య మధిక మేమైనను గ్రంథకర్తది యగుటచేఁ జేర్పఁబడ్డది.

7. నవ = I I U I U
8. సహ = I I U U I
9. భల = U U I I
10. రల = U I U I
11. నవ = I I I I U
12. నలల = I I I I I
13. భగురు = U I U U
14. భగ = U U I U

వీనికి వరుసగా నుదాహరణములు

1. నగగ=వరదుఁ డిచ్చున్
2. నహ=వరము లెల్ల
3. సలల=తిలకించిన
4. భల=రామునకు
5. భగురు=రామునకున్
6. మలఘు=సీతేశుండు
7. నవ=వారిదాయునిన్
8. సహ=జలజాతాక్ష
9. భల=గోపాలుఁడు
10. రల=దేవదేవ
11. నవ=వరదుఁడు దాన్
12. నలల=సురభిసుత
13. రగ=దేవదేవా
14. భగ=గోవిందుఁడా

---

2. షట్ప్రత్యయప్రకరణము

షట్ప్రత్యయములు - (అనంతునిఛందము)

క. *క్రమమునఁ బ్రస్తారము, న
ష్టము, నుద్దిష్టమును, వృత్తసంఖ్యయు, మఱి పెం
పమరులగక్రియయును, న
ధ్వము లన షట్ప్రత్యయములు • దనరు ముకుందా. 22

టీ. ప్రత్యయ మనఁగాఁ బ్రమాణము. పద్య గణోత్పత్తికిఁ బ్రమాణమే ప్రత్యయ మనఁబడు. ఆప్రత్యయముల ప్రస్తారము, నష్టలబ్ధి, ఉద్దిష్టము,

వృత్తసంఖ్య, లగక్రియ, అధ్వము అని యాఱు తెఱఁగులు. క్రింద వాని వివరణములు తెలుపఁబడుచున్నవి.

1. ప్రస్తారము (అనంతుని-ఛందము)[1]

క. [2]చాలుగను సర్వగురు లిడి,
లాలితముఁగ గురువు క్రింద • లఘువు, వలపటన్
ఓలి సమంబులు, [3]దాపలి
వ్రాలకు గురువులను నిల్పఁ • బ్రస్తారమగున్. 23

వి. ఎన్నవఛందమునకుఁ బ్రస్తారము వేయవలయునో యన్ని గురువులు వరుసగాఁ బెట్టుకొని, యావరుసలో మొదటి గురువుక్రింద లఘువు వ్రాసి, దానివలపటఁ బైవరుసలో నున్నవానినే యనఁగా దాని ప్రక్కనున్న గురువులక్రింద గురువులే నిల్పుకొనఁగా రెండుబాతు లేర్పడును. గావున నారెండవవరుసలో మొదటిగురువు ఎద్దియో దానిక్రిందఁ దిరుగ లఘువుం బెట్టికొని, వెలుపలనున్న గురువుల కన్నింటికిని గురువులం బెట్టి, దాపలనున్నలఘువుక్రింద గురువు పెట్టవలయు. ఇట్లేర్పఱచుకొని యేవరుసలోనైనను, మొదటి గురువుక్రింద లఘువు పెట్టుకొని వలపలఁ బైవరుసలో నున్నవానికి సమముగా గురువుక్రింద గురువును లఘువుక్రింద లఘువును బెట్టుకొని దాపలనున్న లఘువులక్రింద గురువులు పెట్టుకొనవలయును. ఈప్రకారము సర్వము లఘువు లగువఱకును వ్రాయవలయును. దీనికే ప్రస్తారమని పేరు.

ఈ క్రింద వృత్తగణ ప్రస్తారవిధానము చూపఁబడుచున్నది.

మొదటి-ఛందము

చాలుగను సర్వగురు లిడి	1. U
లాలితముగ గురువుక్రింద లఘువు	2. |

---

1. రంగరాట్ఛందమున నిది సులక్షణసారములోనిదని యున్నది. కేటి: యనంతునిఛందమున నిది గలదు. 2. చాలుగ సర్వగురువు లిడి......లఘువును వలప ల్లోలి-(అనంత). 3. దాపలివ్రాలువఱకుం గురువు లిడినఁ బ్రస్తారము.-(రంగ.వి.)

రెండవఛందము

చాలుగను సర్వగురు లిడి	...	1. U U
లాలితముగ గురువు క్రింద లఘువు		2. I U
దాపలి వ్రాలకును గురువు		3. U I
పలుకుల నోలి సమంబులు		4. I I

మూడవఛందము

చాలుగ	1. U U U	5. U U I
గురువు క్రింద లఘువు	2. I U U	6. I U I
దాపలి వ్రాలకును గురువు	3. U I U	7. U I I
పలుకుల నోలి సమంబులు	4. I I U	8. I I I

నాలుగవఛందము

1. U U U U	6. I U I U	11. U I U I
2. I U U U	7. U I I U	12. I I U I
3. U I U U	8. I I I U	13. U U I I
4. I I U U	9. U U U I	14. I U I I
5. U U I U	10. I U U I	15. U I I I
		16. I I I I

అయిదవఛందము

1. U U U U U	5. U U I U U	9. U U U I U
2. I U U U U	6. I U I U U	10. I U U I U
3. U I U U U	7. U I I U U	11. U I U I U
4. I I U U U	8. I I I U U	12. I I U I U

13. U U I I U
14. I U I I U
15. U I I I U
16. I I I I U
17. U U U U I
18. I U U U I
19. U I U U I
20. I I U U I
21. U U I U I
22. I U I U I
23. U I I U I
24. I I I U I
25. U U U I I
26. I U U I I
27. U I U I I
28. I I U I I
29. U U I I I
30. I U I I I
31. U I I I I
32. I I I I I

2. నష్టలబ్ధి (అనంతుని-ఛందము)

క. *సరు లర్ధించిన చోటుల
నరయఁగ లఘువులను వేసి యం దొక టిడి చె
చ్చెర నర్ధించినచోట్లన్
గురువుల నిడ నష్టలబ్ధి కుంజరవరదా. 24

వి. నష్టలబ్ధి ప్రత్యయమనఁగా ఇన్నవ ఛందమున నిన్నవ వృత్తమున కేయే గణంబులని యడుగఁగాఁ జెప్పువిధము. ఎన్నవవృత్త మడిగిరో యా లెక్క నర్ధింపవలయును. సరి సంఖ్య నర్ధించుచో లఘువును, బేసిగా నుండిన నొకటి గూడికొని యర్ధించి గురువును వ్రాసికొనునది. ఎన్నవ ఛందములోని వృత్త మడుగఁబడునో యన్ని యగునట్లు గురులఘువులు వ్రాసి యవి గణములు చేసి చెప్పవలయును.

ఉదా—౬ వ ఛందమునఁబుట్టిన ౧౦ వ వృత్తమునకు గణములేవి?

2 | 10
5 — I
1
2 | 6
3 — U
1
2 | 4
2 | 2 — U
1 — I
1
2 | 2
1 — U
1
2 | 2
1 — U

ఆఱవ ఛందములోని వృత్తమున కాఱక్షరము లుండునుగాన నందలి పదియవవృత్తము లక్షణము.

{ I U U I U U }
{ య య }

ఈరీతిగా నుండును.

ప్రస్తరించి చూచుకొనునది.

3. ఉద్దిష్టము (అనంతుని-ఛందము)

క. *ఒక్కటి మొదలుగ నినుమ
డ్లొక్కనచో లఘుయుతంబు • లిన్నియుఁ బ్రోగై
యొక్కటి కలయఁగఁ దోఁచును
గ్రక్కున నుద్దిష్ట మిత్తు • కార్ముకజనకా. 25

వి. ఉద్దిష్టమనఁగా - ఈగణములు గల వృత్త మేఛందములో నెన్నవది యని యడుగఁగాఁ జెప్పెడు విధము. ఆ వృత్తగణములందలి గురులఘువుల వరుసగా వ్రాసికొని వాని క్రింద ఒకటి మొదలుకొని రెట్టలినుమడించి వ్రాసి వానిలో లఘువుల క్రింది రెట్టలన్నిటిని మాత్రము కలయఁగూడి

ఆసంఖ్యతో నొక్కటి కలిపిన నెన్నియగునో యన్నవ వృత్తమగును. గురు లఘువు లెన్ని యిచ్చిరో యన్నవ ఛందమగును.

ఉ. । U U । U U—ఇది యెన్నవఛందమున నెన్నవ వృత్తము

। U U । U U లఘువుల క్రిందిసంఖ్యలు 1+8=9

1 2 4 8 16 32 ఒకటికూడఁగా- 9+1 = 10 వ వృత్తము.

గురులఘువు లాఱుంటచే నీవృత్తము 6-వ ఛందమున 10-వ వృత్తమనవలెను.

4. వృత్తసంఖ్య (అనంతునిఛందము)

క. [1]చేకొని ఛందోవర్ణము
లేకాదిద్విగుణితముగ • నిడి కడు లెక్కం
బ్రాకటముగ రెట్టించిన
శ్రీకరముగ వృత్తసంఖ్య • శ్రీనరసింహా! 26

వి. వృత్తసంఖ్య యనఁగా నెన్నవఛందమున నెన్నివృత్తములు పుట్టె నని యడుగఁగా సరిచెప్పెడి విధము. ఎన్నవఛంద మడుగుచున్నారో యన్ని వర్ణములవఱ కొక్కటి మొదలు రెట్టించుచు వ్రాసి తుదివర్ణము లెక్కను రెట్టించి యన్ని వృత్తములని చెప్పవలెను.

ఉదా. 5 వ ఛందమున నెన్ని వృత్తములు పుట్టినవి?

U U U U U

1 2 4 8 16×2 = 32 వృత్తములు.

---

1. క. ఎన్నవఛందం బడిగిన, నన్నియగురు లిడుచు మఱి గణాష్టక మును దాఁ, జన్నుచు లఘువులె తుదగా, నెన్నిక నిడ వృత్తసంఖ్య యేర్పడ వచ్చున్—పూర్వముద్రిత సులక్షణసారమున నీపద్యము గలదు. ఇది వృత్త సంఖ్యా ప్రత్యయము కావలెఁగాని యందర్థము స్పష్టముగాదు. "గణాష్టకము నున్నట" యనటేమో దురూహము.

5. అధ్వభాగము (అనంతుని-ఛందము)

క. *తిరముగ ఛందోక్షరములు
సురుతరముగ వృత్తసంఖ్యయును ద్విగుణములై
పొరి నొక్కొక్కఁడు దొలఁగఁగఁ
బరిశిష్టాంగుళము లధ్వభాగ ముపేంద్రా! 27

వి. అధ్వభాగ మనఁగా నిన్నవఛందము ప్రస్తరించుట కెన్ని యంగుళముల పొడవు వెడల్పులుగల భూమి కావలెనని యడిగిన నది చెప్పెడువిధము. అడిగిన ఛందోక్షరసంఖ్యను రెట్టించి యొకటి తీసివేయఁగా నేర్పడి నన్ని యంగుళముల వెడల్పును, నాఛందమునందు జనించు వృత్తసంఖ్యను రెట్టించి యొక్కటి తీసివేయఁగా నేర్పడి నన్నియంగుళముల పొడవును గల భూమి తచ్ఛందః ప్రస్తారమునకు వలయునని చెప్పవలయును.

ఉ. నాలుగవఛందము ప్రస్తరింప నెంత భూమి కావలె?
ఛందస్సంఖ్య 4×2 = 8—1 = 7 అంగుళములు వెడల్పు.
వృత్తసంఖ్య 16×2 = 32—1 = 31 అంగుళముల పొడవు.

6. లగక్రియ

సీ. *చక్రి లగక్రియాచక్రంబునకు [1]మేరు
వర్ధమేరు వనంగ నమరుచుండు

---

* ఈపద్యములు పూర్వముద్రణమున లేవు. ఆనందరంగరాట్ఛందమున నివి సులక్షణసారము నందలివని యుదాహరింపఁబడుటచే నిందుఁ జేర్పఁబడినవి. 1. ఇందు మేరువు, అర్ధమేరువను రెండు చక్రములు పేర్కొనఁబడినవి. ఇప్పద్యమున మేరుచక్రోద్ధారము మాత్రమే చెప్పఁబడియున్నది. ఈ మేరుచక్రమునకు శకటచక్రమని యప్పకవీయమున నున్నది.

నాది నొక్కటిఁ బెట్టి ♦ యాక్రింద టిండ్లలో
నారెంటి నిడుచు నయ్యడ్డబంతి
రెండవ దాదిగా ♦ రెట్టించి దానిలో
నొక్కటొక్కటి దీసి ♦ లెక్క నిడుచు
నడిచాలిలో నొప్పు ♦ కడలెక్క కెక్కుడౌ
నంతన నిలుపుచు ♦ నవలికడకు
ఆ. మీఁది యొలికుఱుచ ♦ లాఁవట నినుమడుల్
గూర్చి వ్రాసి కొదువంకుఱు మునుపటి
వలెనె యొకటి త్రోసి ♦ వ్రాయంగ నగు నిట్టు
లన్ని ఛందములకు ♦ నవధరింపు. 28

వరుస నీచ క్రాఁది ♦ బరఁగడ్డబంతిని
సర్వగుర్వలవృత్తసమితి కలదు
నాక్రింవిచాలున ♦ నమరువృత్తము లెల్ల
నొక్కొక్కమాత్రల ♦ నొప్పుచుండు
నావెన్క చాలి పద్యము లెల్ల రెండేసి
లఘువులు గలవియై ♦ లలిఁ దనర్చు
నానాలుగవచాలి ♦ నలరువృత్తములు మా
త్రలు మూఁటమూఁటనై ♦ తనరుచుండు
గీ. నిటుల బంతుల కన్నింటి ♦ కిట్టి సంజ్ఞ
జరుగుఁ గడబంతి వృత్తముల్ ♦ సర్వలఘువు
లిడి లగక్రియ యనఁదగు ♦ నిలను బ్రత్య
యంబు నాఱవదై యొప్పు ♦ నంబుజాక్ష! 29

౮. లగక్రియ - ఇన్నవఛందమున నిన్నేసి లఘువులుగల వృత్తము లెన్నెన్ని పుట్టినవో తెలియఁజేయునది. ఈప్రత్యయములో మేరువు, అర్ధమేరువు అని రెండు చక్రములు గలవు. అందు మేరుచక్రంబును వివరించుచున్నాఁడు. వారడిగినఛందము వృత్తసంఖ్య నిర్ణయించుకొని ముందుగా నొకయిల్లు వ్రాసి యాయింట నొకటి (సంఖ్య) పెట్టి దానిక్రింద నిలువుగా నిల్లు వ్రాసి యందుఁ బై దానిని రెట్టించిన సంఖ్యను (రెంటిని) బెట్టి యారెండవ యింటి కడ్డముగా నిండ్లు వ్రాసికొంచు నందు రెంటిసంఖ్యను రెట్టించుచు నొక్కటి త్రోసి మిగిలిన లెక్కను వేయవలయు. ఆఛందములోని వృత్తసంఖ్య కాలెక్క మించుకేని మానవలయు. మరల నిలువునఁ గ్రిందఁ బై లెక్కను రెట్టించివచ్చిన సంఖ్యను వ్రాసి యడ్డముగా దానిని రెట్టించుచు నొక్కటొక్కటి తీసి మిగిలిన లెక్కను మునుపటివలె వ్రాయుచు వృత్తసంఖ్యకు మించుకేని యది మాని పైచాలులో రెండవయిల్లు మొదలుకొని యున్న వానిలోని లెక్క నొక్కటొక్కటిని రెట్టించి తొలుత వ్రాసి తరువాత రెట్టించి యొకటితీసి వ్రాయవలయును. వృత్తసంఖ్య కెక్కువయయ్యెనేని విడిచిపెట్టవలయు. తరువాత నిట్లే నిలువున మరొక చాలి లెక్క వేయవలయు. ఈతీరున నిర్వదాఱుఛందములకు గణింపవచ్చును.

ఈచక్రమందు మొదటిబంతిది సర్వగురువృత్తము. రెండవబంతి యిండ్లలోనివి యొకటి లఘువృత్తములు. మూఁడవచాలున నున్నవి రెండేసి లఘువులవృత్తములు. నాల్గవచాలున నున్నవి మూఁడేసి లఘువుల వృత్తములు. ఇట్లే తక్కినవి తెలిసికొనవలెను. కడబంతిలోనిది సర్వలఘువృత్తము.

౯. ౫-వ ఛందమునకు లగక్రియామేరుచక్రము.

1	సర్వగురువృత్తము.									
2	3	5	9	17	ఒక్కొక్కలఘువు గలవృత్తములు.					
4	7	13	25	6	11	21	10	19	18	రెండేసి లఘువులు గలవృత్తములు.
8	15	29	14	27	26	12	23	22	20	మూఁడేసి లఘువులు గలవృత్తములు.
6	31	30	28	24	నాల్గేసిలఘువులు గలవృత్తములు.					
32	సర్వలఘువృత్తము.									

సరిచూచుకొనుటకై యీక్రింద నైదవఛందము ప్రస్తరింపఁబడుచున్నది.

1. U U U U U	12. I I U I U	23. U I I U I
2. I U U U U	13. U U I I U	24. I I I U I
3. U I U U U	14. I U I I U	25. U U U I I
4. I I U U U	15. U I I I U	26. I U U I I
5. U U I U U	16. I I I I U	27. U I U I I
6. I U I U U	17. U U U [illegible]	28. [illegible] I U I I
7. U I I U U	18. I U [illegible]	29. [illegible] I I
8. I I I U U	19. U [illegible] U I	30. I U [illegible] I
9. U U U I U	20. I I [illegible] I	31. [illegible] I I I
10. I U U I U	21. U [illegible] U I	32. I [illegible] I
11. U I U I U	22. I [illegible] I [illegible] I	

Hyderabad-500 044.

[1] అర్ధ (ఖండ) మేరుచక్రము - ఈచక్రమువలన నిన్నవఛందమున కెన్నిసి లఘువులవృత్తము లెన్ని యున్నవని తెలిసికొనవగును. మొదల నడ్డవీథిగా రెండిండ్లు వ్రాసి యాక్రింద మూఁడిండ్లడ్డముగా నేర్పఱచి యట్లే యొక్కొక్కిల్లధికముగాఁ గ్రిందఁ గ్రింద వ్రాయునది. మొదటిబంతి మొదటి ఛందమును దెల్పును. రెండవబంతి రెండవ ఛందమును దెల్పును. ఇట్లే యిరువదాఱు ఛందముల కని యెఱుంగునది. ఏఛందమున కడుగుదురో యాఛందస్సంఖ్యకు నొకటి యెక్కువ యగునిండ్లు ఆఛందము నడ్డవీథిలో నుండును. ఉభయపార్శ్వములందలి కడపటి రెండిండ్లలోఁ బ్రతిచాలున నొకటివ్రాయునది. అట్లు వ్రాయఁగా మొదటిచాలున రెండిండ్లయందు నొకటి యొకటి సంఖ్య యుండును. రెండవచాలునఁ గడయిండ్లలో నొకటి సంఖ్య యుండును గదా. మొదటిచాలులోని రెండుసంఖ్యలు కూడిన మొత్తమును రెండవచాలు రెండవయింటఁ బెట్టవలయు. మూఁడవచాలునఁ గడయిండ్ల నొకటి వ్రాసి రెండవ చాలిలోని మొదటిరెంటిని గూడిన మొత్తమును, రెంటిని మూఁటిని గూడిన లెక్కను వరుసగా నడుమ వ్రాయవలయు. ఇట్లే తక్కిన బంతులకు వ్రాయ్యము.

ఈక్రింది చక్రమున నిది స్పష్టమగును.

5-వ ఛందమునకు

1	1				
1	2	1			
1	3	3	1		
[illegible]	[illegible]	6	4	1	
1	5	10	10	5	1

1. అర్ధమేరుచక్రోద్ధారము పై పద్యములందుఁ గానరాదు. అప్పకవీయానుసారిగా నీచక్రోద్ధారము వ్రాయఁబడినది. మేరుచక్రమును శకటచక్రమని, అర్ధమేరుచక్రమును మేరుచక్రమని యప్పకవీయము దెల్పెడి.

అయిదవ ఛందమున నెన్నేసి లఘువుల వృత్తము లెన్ని జనించె? ఇందుఁ గడపటిచాఁ దైదవఛందమును దెల్పును. అందలి మొదటింటి యొకటి సర్వగురువృత్తము. రెండవయింటి యైదు ఒంటి లఘువృత్తములు. మూఁడవయింటి పది రెండేసి లఘువులవృత్తములు. నాల్గవయింటి పది మూఁడేసి లఘువులవృత్తములు. అయిదవయింటి యైదు నాల్గేసి లఘువులవృత్తములు. కడపటి యింటి యొకటి సర్వలఘువృత్తము. ఆఛందమున జనించిన వృత్త సంఖ్య. 1+5+10+10+5+1 = 32.

సూర్యేంద్రచంద్రగణోత్పత్తి - (అనంతుని-ఛందము)

క. ద్విత్రిచతుర్గురు[1]భవములు
[2]ధాత్రీధర రెండు [3]మడుఁప • దక్కినగణముల్
మిత్రేంద్రచంద్రు లనఁ[4]దగు
మాత్రాదిగణంబు మొదల[5]మాత్ర లిడంగన్. 30

వి. రెండవ, మూఁడవ, నాల్గవ ఛందంబులఁ బుట్టినగణములలో మొదటి రెండుబంతులు దక్కఁ దక్కిన గణములందుఁ దొల్త లఘువున్న వానికి మొదట మఱియొక లఘువు పెట్టినచో వరుసగా నవి సూర్య, ఇంద్ర, చంద్రగణము లగును. వీని ఉపగణములనియుం బేరుగలదు.

రెండవ ఛందమునఁ బుట్టినసూర్యగణప్రస్తారము

U U }
I U } ఈ రెండు విడిచి పెట్టవలయును.

U I ఇది గలము.

I I I ఇది మాత్రాదిగణముగాన దీని మొదట మాత్ర పెట్టవలయును. (మాత్రయనఁగా లఘు వని యర్థము.) ఇది నగణము.

---

1. భవముల. 2. ధాత్రీధవ. 3. మడఁచు, నుడుచు, నిలుచు. 4. జను. 5. మాత్రలు నిలుపక.

మూఁడవ ఛందస్సునం బుట్టినయింద్రగణప్రస్తారము.

U U U }
I U U } ఈ రెండు విడిచి పెట్టవలయును.

U I U ఇది మధ్యలఘువుగాన రగణము.
I I I U ఇది నగణముమీఁద గురువు నగము.
U U I ఇది అంత్యలఘువు తగణము.
I I U I ఇది సగణముమీఁద లఘువు సలము.
U I I ఇది ఆదిగురువు భగణము.
I I I I ఇది నగణముపై లఘువు నలము.

నాలవ ఛందస్సునం బుట్టినచంద్రగణప్రస్తారము.

U U U U }
I U U U } ఈ రెండు విడిచి పెట్టవలయును.

U I U U ఇది రగణముమీఁద గురువు గాన రగము.
I I I U U ఇది నగణముమీఁద రెండుగురువులు గాన నగగము.
U U I U ఇది తగణముమీఁద గురువు గాన తగము.
I I U I U ఇది సగణముమీఁద లఘువు గురువు గాన సలగము.
U I I U ఇది భగణముమీఁద గురువు గాన భగురువు.
I I I I U ఇది నగణముమీఁద లఘువుం గురువుం గాన నలగము.
U U U I ఇది మగణముమీఁద లఘువు గాన మలఘువు.
I I U U I ఇది సగణముమీఁద గురువు లఘువుం గాన సగలము.
U I U I ఇది రగణముమీఁద లఘువు గాన రలము.
I I I U I ఇది నగణముమీఁద గురువు లఘువుం గాన నగలము.
U U I I ఇది తగణముమీఁద లఘువు గాన తలము.
I I U I I ఇది సగణముమీఁద రెండు లఘువులు గాన సలలము.
U I I I ఇది భగణముమీఁద లఘువు గాన భలము.
I I I I I ఇది నగణముమీఁద రెండు లఘువులు గాన నలలము.

3. జాత్యుపజాతి ప్రకరణము

వ. *పద్యములు జాతులు, ఉపజాతులు, వృత్తములని త్రివిధం బులు. కందాదులు జాతులు. గీతాదు లుపజాతులు. ఉత్పల మాలాదులు వృత్తంబులు. 31

వి కందము, ఉత్సాహ, ద్విపద, తరువోజ, అక్కర - మున్నగునవి జాతు లనంబడును. ఇవి మాత్రాగణములచేతను నుపగణములగు సూర్యేంద్ర చంద్రగణములచేతను నడచును. వీనికి యతిప్రాసనియమములు గలవు. (యతిప్రాసములు దరువాత రచింపఁబడును.) తేటగీతి, ఆటవెలఁది, సీసము అనునవి యుపజాతులందుఁ జేరును. ఉపజాతులకుఁ బ్రాసనియమము లేదు. యతి యొండెఁ బ్రాసయతి యొండె నుండవచ్చును. మొదటినుండి యిరువదాఱు ఛందములలో జనించిన గణములతో నడచునవి వృత్తములు. వీనింగూర్చి తరువాతి ప్రకరణమునఁ దెలియఁగలదు.

[1]కందము

క. [2]కందము త్రిశరగణంబుల
నందము, గాభజసనలము లట వడి మూఁటం
బొందును, నలజల నాఱిట
నొందుం దుద గురువు, జగణ ముండదు బేసిన్. 32

---

1. ఏపద్యలక్షణ మాపద్యమందే సాధారణముగా నిందు రచితము.
2. ఇది కొంత పాఠభేదముతో భీమనఛందమునఁ గలదు. కాని పుటయందు గున నీపాఠముతో సులక్షణసారములోనిదిగాఁ జెప్పఁబడియున్నది. (చూ. కవి జనాశ్రయము.)

౮. కందము:— పద్యమునకు నాలుగుపాదములు గలవు. కందపద్యమున మొదటి పాదమునకు మూఁడుగణములును, రెండవపాదమున కయిదు గణంబులును నుండవలయును. అట్లే మూఁడవపాదంబునకు మూఁడుగణంబులును, నాలవపాదమున కయిదుగణములు నుండవలయును. ఈపైఁ జెప్పిన యెనిమిదియుం (1) గగ, (2) భ, (3) జ, (4) స, (5) నలము లనుగణములలో నేవి యైనను నుండవలయును. ఆఱవగణము 'నల' 'జ' గణంబులలో నొక్కటిగా నుండవలయును. రెండవపాదముయొక్కయు, నాలవ పాదముయొక్కయుఁ గడపటియక్షరము గురువుగా నుండవలయును. మొదటిది, మూఁడవది, అయిదవది, యేడవది యగుగణంబులు జగణములుగా నుండఁగూడదు. రెండవపాదమునను నాలుగవపాదమునను నాలుగవగణము యొక్క మొదటియక్షరము [1]యతిగా నుండవలయును.

1. భ. U I I	3. స. I I U	5. నల. I I I I
2. జ. I U I	4. గగ. U U	వీనిలో నొక్కటిగా నుండవలెను.

ఈ కందపద్యముయొక్క లక్షణము బాగుగఁ దెలియుటకై పైపద్యమును విభజించి చూపుచున్నాఁడను.

మొ. పా.	1. భగణము కందము	2. నల త్రిశర	3. భగణము ణంబుల		
రెం. పా.	4. భగణము నందము	5. భగణము గా భజ	6. నలము ననలము	7. నలము లటపడి	8. గగ మూఁటన్

1. యతి యన నిట్టిదనువిషయము పైనఁ జెప్పఁబడుఁ గాన నిచ్చట వివరింపఁబడ దయ్యె.

పైపద్యములో 6-వ గణము 'నల' 'జ' గణములలో నొక్కటిగా నుండవలెనని చెప్పినచోట్లను 'నలము' గా నున్నది. 1, 3, 5, 7, అను బేసి గణములలో జగణము లేదు. రెండవ పాదము కడపట 'టన్' అని గురు వున్నది. నాలవగణముయొక్క మొదటియక్షరము 'అ' అనునది యతిమైత్రి యున్నది. ఇట్లే మూఁడునాలుగుపాదములకు వరుసగా మొదటి రెండవ పాదముల లక్షణము లుండునని యెఱుఁగవలయు. ఈకందపద్యలక్షణముఁ దెలియుటకై బాలురు తమ పాఠగ్రంథములనుండి పది కందపద్యములకు గణవిభాగము చేయవలయును.

ఉత్సాహ

సాహచర్యపద్మమిత్ర • సప్తకంబు గురువు [1]ను
త్సాహవృత్తమునకె చెల్లు • జలజదళవిలోచనా. 33.

వి. ఏడు సూర్యగణంబులును, నాపై నొక గురువును గల్గి, యయిదవ గణము మొదటి యక్షరము యతిగాఁ గలది యుత్సాహ మనఁబడును. (నగణము. ||| -గలము U| — ఈరెండును సూర్యగణములు గాన నీయుత్సాహమునకు గల నగణములు గలిసి యేడు గణములును నాపై నొక గురువును ఒక పాదమున నుండవలయు. దీనికి నాల్గుపాదములని యెఱుంగునది.

---

1. ఉత్సాహము భీమనానంతచ్ఛందములలో వృత్తమని లేదు. కావ్యాలంకారచూడామణియందు, అప్పకవీయమునందు నుత్సాహవృత్తమని కలదు. కాని యిది వృత్త మెంతమాత్రము గాఁజాలదు. పూర్వముద్రిత సులక్షణసారమున ఫుట్‌నోట్సులో 'ఉత్సాహ వృత్తవైఖరిం బ్రశస్త మాను బరహా' పైపాదముఁ గ్రమభంగ మాట నిది చేర్పఁబడె—నని వ్రాయఁబడియున్నది. ఇది ప్రమాదము.

ఉదాహరణము.

సాహ	= U I	= గలము	=	సూర్యగణము	1.
చర్య	= U I	= గలము	=	,,	2.
పద్మ	= U I	= గలము	=	,,	3.
మిత్ర	= U I	= గలము	=	,,	4.
పత్ర	= U I	= గలము	=	,,	5.
శంఖ	= U I	= గలము	=	,,	6.
గురువు	= I I I	= నగణము	=	,,	7.
సు[శ్రా]	= U	= గ			

'సా' యను మొదటిగణము మొదటియక్షరమునకును మూడవగణము మొదటియక్షరమగు 'స' యనుదానికిని యతి యొప్పును.

ద్విపద

(భీమనఛందము)

ఇంద్రగణములు మూఁడినగణం బొకటి
చంద్రాస్య [1]ద్విపదకుఁ • జనుఁ జెప్ప రేచ. 34

వి. ద్విపదకు నొక్కొక్కపాదమునకు మూఁ డింద్రగణములును, నొక సూర్యగణమును నుండవలయును. పాదపాదమునకును మూఁడవగణము మొదటి యక్షరము యతిస్థానము. ద్విపదకుఁ దక్కిన వృత్తములకువలె నాలుగు పాదములు లేవు. రెండు పాదములే కాన, రెండేసి పాదముల కొక్క ప్రాసము చెప్పవలయును.

ఇంద్రగణము	ఇంద్రగణము	ఇంద్రగణము	సూర్యగణము
భగణము	నగము	నగము	నగణము
ఇంద్రగ	ణములు మూఁ	డినగణం	బొకటి

1. ద్విపదకుఁ జను రెంటు విరతి - అని మార్చిన యతియుఁ జెప్పినట్లగును.

ఇంద్రగణము	ఇంద్రగణము	ఇంద్రగణము	సూర్యగణము.
తగణము	నలము	నలము	గలము
చంద్రాస్య	ద్విపదకుఁ	జనుఁ జెప్ప	రేత

మొదటి ఇకారమునకును, మూఁడవగణము మొదటి యికారమునకును యతి. రెండవపాదమున దకార, జకారములకు యతి.

అవ. ద్విపదకే మఱియు లక్షణలక్ష్యములు చెప్పుచున్నాఁడు.

క. ఎలమిన్ మూఁడింద్రగణం
బులపై నొకసూర్యగణముఁ • బొందించిన స
ల్లలితముగ ద్విపదలక్షణ
మిలఁ బదములు రెండు, ప్రాస మేకము కృష్ణా. 35

అవ. లక్షణము కందమున నుంటచే ద్విపదలక్ష్య మొం డొసంగు చున్నాఁడు.

(రంగనాథరామాయణము)

నడురాత్రి యరుదెంచె • నరలోకనాథ!
కడు డస్సినాఁడవు • కనుమోడ్తు గాక. 36

1. ఇంద్ర గ. నలము (1) నడురాత్రి	2. ఇంద్ర గ. నలము యరుదెంచె	•	3. ఇంద్ర గ. నలము నరలోక	1. సూర్య గ. గలము నాథ
నలము (2) కడు డస్సి	భగణము నాఁడవు	•	నలము కనుమోడ్తు	గలము గాక

(1) పాదములో 'స' 'స' లకును, (2) పాదములో 'క' 'క' లకును యతి చెల్లును. మొదటిపాదములోని 'దు' అను రెండవ యక్షరమునకును, రెండవపాదములోని 'దు' అను రెండవ యక్షరమునకును ప్రాసము చెల్లెనని యెఱుంగవలయును.

తరువోజ

(భీమనచ్ఛందము)

నల నామగణము లింద్రగణంబుతోడ
♦నాలుగు గాఁ జేసి ♦ నాటించి యిట్లు
కలయంగ నెనిమిది♦గణములై రెండు
♦గణముల [2]తుద యతి♦గా నిల్పి యమర
వెలయంగఁ బాదముల్ ♦ [3]విరచింప వల్లె
♦వేర్వేఱ నిప్పాట ♦ విదితమై యుండ
[4]సలలితగతిఁ గృతి ♦ చనఁ జెప్పఁ డనియె
♦జానుగాఁ గవిజనా♦శ్రయుఁడు తర్వోజ. 37

వి. తరువోజపద్యమున నొక్కొక్కపాదంబునకును మొదట మూఁడింద్రగణములు వానివెంబడి నొకసూర్యగణమును, మరల నట్టే మూఁ డింద్రగణములు నొక్కసూర్యగణంబును జెప్పవలయును. అనఁగా నిట్లొక్కొక్క

1. ఇల నింద్రగణములు నినునితోఁ గూడ । నాలుగుగాఁ జేసి నయముతోడుతను - అని పూర్వముద్రిత సులక్షణసారపాఠము. ఇది ప్రమాదపతితము. ఇం దేకాక్షర యతి నియమము చెడినది. తక్కిన మూఁడు పాదములందు సరిగా నున్నది. ప్రథమపాదానుసారిగాఁ బూర్వవ్యాఖ్యాత యేకాక్షరయతి పాటింపఁడయ్యె. 2. తుదఁ గూర్చఁగా యతి నిల్పి. 3. విరచించి యిట్లు. 4. సలలితపదగతిః జన-అని పూ. ము. పాఠములు.

పాదమునకు నెనిమిదిగణము లుండవలయును. రెండురెండు గణములమీఁద యతి యుండును. అనఁగా నాద్యక్షరమునకు రెండుగణములకుఁ బిమ్మట మూఁడవగణంబు మొదటి యక్షరమును నట్లే యైదవగణము నాద్యక్షరమును నేడవగణము నాద్యక్షరమును యతిమైత్రి నొందవలయును. మూఁడుచోటుల నేకాక్షర యతిమైత్రి యని భావము. నలనామగణము లనఁగా నింద్రగణములు. ఇంద్రగణములు నల నగ సల భరతలు. నలాది గణములన్నను నలనామగణము లన్నను నింద్రగణములని గ్రహింపనగు. భీమనయే కాక విన్నకోటపెద్దనయుఁ దన కావ్యాలంకారచూడామణియందు నలనామకగణములు పేర్కొనినాఁడు. (చూ. తరువోజ - నలనామకంబులు నగణాంతములుగ - ఉల్లాస. 8-50.)

ఉదాహరణము :

1 ఇంద్రగణము నల I I U I నలనామ	2 ఇంద్రగణము నల I I I I గణముల	3 ఇంద్రగణము నల I I U I నగణంబు	4 సూర్యగణము హ U I తోఁడ
5 ఇంద్రగణము భ U I I నాలుగు	6 ఇంద్రగణము త U U I గాఁ జేసి	7 ఇంద్రగణము త U U I నాటించి	8 సూర్యగణము హ U I యిట్లు

ఇందు నాది నకారమునకుఁ దృతీయ పంచమ సప్తమగణముల యాద్యక్షరములగు నకారములకు నేకాక్షర యతిమైత్రి వెలయుచున్నది.

[1]మధ్యాక్కర

(భీమన-ఛందము)

సురరాజయుగముతోఁ గూడి
•సూర్యుతో నొడఁబడి యుండి
సురరాజయుగముతోఁ గూడి
•సూర్యుతో నొడఁబడి వెండి
కరమొప్పు నీపాట నాలు
•గణముల మధ్యాక్కరంబు
విరచింపఁ బ్రావళ్లు నిట్లు
•వెలయుఁ గవిజనాశ్రయుండ. 38

వి. మధ్యాక్కర యనుపద్యంబున నొక్కొక్కపాదమునను మొదట రెండింద్రగణములు, వానిపిదప నొక్కసూర్యగణము, మరల వానిపిదప రెండింద్రగణములు నొక్కసూర్యగణము నుండవలయుంను. నాలవగణము యొక్క మొదటియక్షరము యతిస్థానము.

---

1. అక్కర లైదు తెఱంగులు. అవి మహాక్కర, మధ్యాక్కర, మధురాక్కర, అంతరాక్కర, అల్పాక్కర యనఁబరఁగును. అందు నెక్కువ ప్రచారముగల మధ్యాక్కర మాత్రమే యిందు రచితము. శైలక్షణము కొంత పాఠభేదముతో భీమనఛందమున నొప్పుచున్నది.

సురరాజు సురరాజుఁ గూడి • సూర్యుతో నొడఁబడి మఱియుఁ
గరమొప్పు నిప్పాట నాలుగణముల మధ్యాక్కరంబు
విరచింపఁ బంచెఁ బ్రావళ్లు•వెలయుఁ గవిజనాశ్రయుండు
సురుచిరముగను సుశబ్దశోభితం బగునట్లు గాఁగ.

ఉదాహరణము

ఇం. గ.	ఇం. గ.	సూ. గ.	ఇం. గ.	ఇం. గ.	సూ. గ.
నలము	నగము	గలము	రగణము	నలము	గలము
సురరాజ	యుగములోఁ	గూడి	సూర్యుతో	నొదుఁబడి	యుండి

ఇందు మొదటి 'సు' అను వర్ణముతో నాలుగవగణములోని 'సూ' యనువర్ణము యతియందుఁ గూడియున్నది. ఇట్లే తక్కినపాదము లెఱుంగ వలయును.

గీతపద్యము

ఆటవెలఁది, తేటగీతి

(భీమనచ్ఛందము)

ఆ. [1]ఇనగణత్రయంబు • నింద్రద్వయంబును
హంసపంచకంబు • నాటవెలఁది
సూర్యుఁ డొక్కరుండు • సురరాజు లిద్దఱు
దినకరద్వయంబు • తేటగీతి. 39

వి. గీతములు సామాన్యముగా ఆటవెలఁది గీతమనియు తేటగీతమనియు రెండు తెఱంగులై యుండును. అందు ఆటవెలఁది గీతమును ఆటవెలఁది యని కూడ వ్యవహరింతురు. ఈపద్యంబున నీరెండిటికి లక్షణము చెప్పఁబడినది. గీతపద్యములలో నొక్కొక్క పాదమున నైదేసిగణము లుండవలయును. ఆటవెలఁదికి మొదటిపాదమున మొదట మూఁడు సూర్యగణంబులును, వానికి పిమ్మట రెండింద్రగణంబులును, రెండవపాదమున నైదు సూర్యగణంబులు

1. ఇనగణత్రయంబు నింద్రద్వయము తోడ హంస నైదు పిదప నాటవెలఁది - అన్నచో స్పష్టముగా నర్థ మగును.

నుండవలయును. మొదటిపాదముయొక్క లక్షణము మూఁడవపాదంబునకును, రెండవపాదముయొక్క లక్షణము నాలవపాదంబునకు నుండును.

తేటగీతమున నొక్కొక్క పాదమునకు మొదట నొక్కసూర్యగణమును, దానికి వెనుక రెండింద్రగణంబులును, వానికి పిదప రెండు సూర్యగణంబులు నుండును.

ఈ ఆటవెలఁది, తేటగీతములకు రెండింటికిని ప్రతిపాదమునను నాలవ గణముయొక్క మొదటియక్షరమున యతి చెల్లును. వీనికి ప్రాసనియమంబు లేదు.

ఈ రెండు పద్యముల లక్షణము దృఢముగాఁ దెలియుటకై యీ క్రిందిపద్యములకు గణవిభజన చేయుచున్నాఁడను.

ఆటవెలది

సూ. గ. నగణము ఇనగ 1	సూ. గ. గలము. ణత్ర 2	సూ. గ. గలము. యంబు 3	ఇంద్ర. గ. తగణము నింద్రద్వ 4	ఇంద్ర. గ. భగణము యంబును 5	(మొదటి పాదము)
సూ. గ. గలము హంస 1	సూ. గ. గలము పంచ 2	సూ. గ. గలము కంబు 3	సూ. గ. గలము నాట 4	సూ. గ. నగణము వెలది 5	(రెండవ పాదము)

మొదటిపాదమున 'ఇ' కారమునకును 'నిం' అను నాలుగవగణము మొదటి యికారమునకును, రెండవపాదమున 'హం' కారమునకును నాలవగణము మొదటి యక్షరమైన యాకారమునకును యతి చెల్లును. ఇట్లే తక్కిన మూఁడవ నాలుగవపాదముల లక్షణంబు తెలియఁగవలయును.

మూఁడవపాదము — 3 సూర్యగణములు, 2 ఇంద్రగణములు; నాలుగవపాదము—2 సూర్యగణములు.

అవ. పై లక్షణ మాటవెలఁది పద్యమున నుంటచే దేటగీతికి లక్ష్య మొక్కటిందిది యుదాహరింపఁబడుచున్నది.

(మొల్ల రామాయణము)

తే. జడలు దాల్చి తపసుల • చందమునను
దమ్ముఁడును దాను ఘోరదు•ర్గమ్ములందుఁ
గూరగాయలు కూడుగాఁ • గుడుచునట్టి
రాముఁ డేఁటి లంకకు • రాఁగలండు. 40

సూ. గ.	ఇం. గ.	ఇం. గ.	సూ. గ.	సూ. గ.	(మొదటి
నగణము	భగణము	నలము	గలము	నగణము	పాదము)
జడలు	దాల్చి	తపసుల	చంద	మునను	
1	2	3	4	5	

ఇందు మొదటిపాదములోని మొదటి 'జ' కారమునకును, నాలవగణము తొలియక్షరమగు 'చ' కారమునకును యతి. ఇట్లే తక్కిన మూఁడుపాదములకు నని యెఱుంగవలయును.

సీసపద్యము

[1]ఇంద్రగణము లాఱు • నినగణంబులు రెండు
పాదపాదమునను • బరఁగుచుండు
నాటవెలఁదియైనఁ • దేటగీతియునైనఁ
జెప్పవలయు మీఁద • సీసములకు. 41

1. ఇది యాటవెలఁది పద్యమువలెఁ గానఁబడుచున్నది. సీసలక్షణమునకును సరిపడుచున్న దని యెఱుంగునది.

౨. సీసపద్యమునకు నాలుగు పాదములు గలవు. ఒక్కొక్క పాదమునకు నెనిమిదేసి గణము లుండవలయు. వానిలో మొదటియాఱు నింద్రగణంబులు. తక్కినవి రెండు సూర్యగణంబులు. ఇట్లు నాలుగుపాదములు చెప్పవలయును. పిదప నాటవెలఁదియైనను తేటగీతియైనను చెప్పవలయును. దీనికి యతిగాని ప్రాసయతిగాని, రెండునుంగాని చెల్లును. ప్రథమ గణాద్యక్షరంబునకును తృతీయ గణాద్యక్షరమునకును యతి చెప్పవలయు. అట్లే పంచమ గణాద్యక్షరమునకును సప్తమ గణాద్యక్షరమునకును యతి చెప్పవలయు. ప్రాసయతియైనచోఁ బాదమున రెండవయక్షరమునకును మూఁడవగణము రెండవ యక్షరమునకును చెప్పవలయు. ప్రతిపాదమునకును రెండేసి యతులు గలవు. మఱియు నిదే ప్రకారంబుగా నైదవగణంబు రెండవయక్షరమునకును, యేడవ గణము రెండవయక్షరమునకును ప్రాసయతి చెప్పవలయును. ఈవివరణంబు సీలక్షణపద్యమువలననే తెలియనగును. ముందు 'ద్విపద సీసములకు విశ్రాంతి (యతి) రెంటిపై' ననుపద్యంబున యతి వివరింపఁబడుచున్నది.

సీసమునకు ఉదాహరణముగా నొక్క పద్యపాదమునకు గణవిభజన చేయుచున్నాఁడను.

1 ఇం. గ. భగణము U I I ఆటవె	2 ఇం. గ. నలము I I U I లఁదియైన	3 ఇం. గ. రగణము U I U తేటగీ	4 ఇం. గ. నలము I I U I తియైనఁ
5 ఇం. గ. భగణము U I I చెప్ప	6 ఇం. గ. నలము I I U I లయుమీఁద	7 సూ. గ. గలము U I సీస	8 సూ. గ. నగణము I I I ములకు

ఇందు తొలి నగణముఁ బ్రాసయతి, మలినగణమున యతి గూర్పఁబడెను.

ఆటవెలఁది తేటగీతములకు నుండు లక్షణంబులు చెప్పఁబడెను గాన నిచ్చట వివరింపఁబడవయ్యె.

వ. కందగీతపద్యము లనేకవిధంబులఁ జెప్పెనాఁడు గాని వాని వలనఁ బ్రయోజనం బంతగా లేనందున వానిని వ్రాయ లేదు. సీసపద్యమునకు నాలుగైదు లక్షణంబులను జెప్పెను గాని యీగ్రంథమునఁ బ్రయోగంబు చూపనందున వ్రాయ లేదు.

గణములమీఁది విశ్రమంబుఁ జెప్పుచున్నాఁడు.

ద్విపద సీసములకు ♦ విశ్రాంతి రెంటిపై
నెలమి గీత కందములకు మూఁటి.
కడల యతులు, నాల్గుగణములమీఁద ను
త్సాహమునకు విరతి ♦ సారసాక్షి! 42

వి. ద్విపద సీసపద్యములకు మూఁడవగణము మొదటియక్షరమును, గీత కందములకు నాలవగణము మొదటియక్షరమును, ఉత్సాహవృత్తమున కైదవ గణము మొదటియక్షరమును యతిస్థానంబు లని యెఱుంగుఁడు.

4. వృత్తప్రకరణము

ఇరువదియాఱు ఛందంబులును వానియందుఁ బుట్టిన
వృత్తంబులును జెప్పుచున్నాఁడు.

(భీమనఛందము)

౪. సమవృత్తములం జతుష్పా
దములం దొక్కక్షరము మొదలుగాఁ [1]బెరుఁగన్
గ్రమమున గణాక్షరంబులు
[2]సమమౌ మఱి యిరువదాఱు ఛందంబులకున్. 43

వి. ఛందంబు లిరువదియాఱు గలవు. ఒక్కొక్క ఛందంబున ననేక సమవృత్తంబులు పుట్టుచున్నవి. అట్టిసమవృత్తముల నొకపాదమున కెన్ని యక్షరములు గలవో, అయ్యది యన్నవఛందంబునఁ బుట్టినది యని తెలియఁగ వలయును.

ఇరువదియాఱు ఛందస్సు లేవి యనఁగా

1. ఉక్త	8. అనుష్టుప్పు	15. అతిశక్వరి	22. ఆకృతి
2. అత్యుక్త	9. బృహతి	16. అష్టి	23. వికృతి
3. మధ్య	10. పంక్తి	17. అత్యష్టి	24. సంకృతి
4. ప్రతిష్ఠ	11. త్రిష్టుప్పు	18. ధృతి	25. అభికృతి
5. సుప్రతిష్ఠ	12. జగతి	19. అతిధృతి	26. ఉత్కృతి
6. గాయత్రి	13. అతిజగతి	20. కృతి	
7. ఉష్ణిక్కు	14. శక్వరి	21. ప్రకృతి	

1. పెరుఁగ, హెచ్చఁగ. 2. సమానమై యిరువదాఱు, సమమై చను నిరువదాఱు.

ఛందస్సంఖ్య	ఛందస్సుల పేళ్లు	ఒక్కొక్క పాదమున కెన్ని యక్షరములు	వానియందు బుట్టిన వృత్త సంఖ్య
1.	ఉక్త	1	2
2.	అత్యుక్త	2	4
3.	మధ్య	3	8
4.	ప్రతిష్ఠ	4	16
5.	సుప్రతిష్ఠ	5	32
6.	గాయత్రి	6	64
7.	ఉష్ణిక్కు	7	128
8.	అనుష్టుప్పు	8	256
9.	బృహతి	9	512
10.	పంక్తి	10	1024
11.	త్రిష్టుప్పు	11	2048
12.	జగతి	12	4096
13.	అతిజగతి	13	8192
14.	శక్వరి	14	16384
15.	అతిశక్వరి	15	32768
16.	అష్టి	16	65536
17.	అత్యష్టి	17	131072
18.	ధృతి	18	262144
19.	అతిధృతి	19	524288
20.	కృతి	20	1048576
21.	ప్రకృతి	21	2097152
22.	ఆకృతి	22	4194304
23.	వికృతి	23	8388608
24.	సంకృతి	24	16777216
25.	అభికృతి	25	33554432
26.	ఉత్కృతి	26	67108864
26 ఛందములలోఁ బుట్టిన వృత్తసంఖ్య మొత్తము.			134217726

ఈప్రకారము మున్ను చెప్పిన వృత్తములలో నొక్కొక్క వృత్తమున నొక్కొక్క పాదమున కెన్నియక్షరము లేర్పడి యున్నవో, యావృత్త మన్నవ ఛందంబునం బుట్టినట్టు తెలియఁగవలయు.

ఉదాహరణము.

1. ఉత్పలమాలావృత్తమునకు భ, ర, న, భ, భ, ర, వ—2. చంపకమాలావృత్తమునకు న, జ, భ, జ, జ, జ, ర—వీనిలో మొదటిదానికి నొక్కొక్క పాదమునకు (6×3=18+2)=20 యక్షరములు; రెండవదానికి నొక్కొక్క పాదమునకు (7×3)=21 అక్షరములు. కావున ఉత్పలమాలావృత్తము కృతి యను నిరువదియవ ఛందంబునను, చంపకమాలావృత్తము ప్రకృతియను నిరువదియొకటవ ఛందంబునను బుట్టినవని యెఱుంగవలయును. ప్రస్తారంబు వేసినయెడల నాఛందంబులో నది యెన్నవవృత్తమైనది తెలియవచ్చును.

1. ఉక్త

*శ్రీవృత్తము

(భీమన-ఛందము)

శ్రీ, శ్రీగా, జే, యున్.

వి. శ్రీ వృత్తమున నొక్కొక్క పాదమున నొక గురువుండును.

ఉదా. శ్రీ U ×

2. అత్యుక్త

*[1] శ్రీపెంపువృత్తము

(భీమన-ఛందము)

శ్రీపెం, పోపుగా, బ్రాపుగా, గాపున్. 45

1. స్త్రీవృత్త మని యనంతాదులు పేర్కొనిరి.

వి. పాదమునకు రెండు గురువులు గలది శ్రీ వెంపువృత్తము.

ఉదా. శ్రీ రెం U U XX

3. మధ్య

*వినయవృత్తము.

(భీమనఛందము)

వినయం, బు నయం, బు నయ, జ్ఞానకున్. 46

వి. ప్రతిపాదమునను నగణముగలది వినయవృత్తము.

ఉదా. I I U

వినయం - న

4. ప్రతిష్ఠ

*బింబవృత్తము

(భీమనఛందము)

పంబి భకా, రంబు గకా, రంబునుగా, బింబమగున్. 47

వి. భగణముపై గురువు గలిసినది బింబవృత్త మనఁబడును.

ఉదా. U I I U

పం బి భ కా—భగురువు

5. ప్రతిష్ఠ

*సుందరీవృత్తము

(భీమనఛందము)

చెంది భకారం
బొంద గగంబుల్
సుందరి యన్నే
రందురు సూరుల్. 48

వి. ప్రతిపాదమునను భగణముపై గురుయుగము గలది సుందరీవృత్త మనఁబడు.

ఉదా. U । । [భ] | U U [గగ]
ఇం ది భ | శా రం

6. గాయత్రి

*విజయశుభవృత్తము [1]

నయగుణవృత్తిన్
నయచరణాప్తిన్
జయశుభవృత్తం
బె యగు మురారీ! 49

వి. ప్రతిపాదమునను నగణ యగణములు గలది విజయశుభవృత్త మగును.

ఉదా. నయగు ।।। న గణము
ణవృత్తిన్ । U U య గణము

7. ఉష్ణిక్కు

* ప్రసవశరవృత్తము [2]

ఎసఁగఁ బదమందున్
నసగములు చెందన్
బ్రసవశర మయ్యెన్
బిసరుహదళాక్షా. 50

---

1. సులక్షణసారములోనిదిగా రంగరాట్ఛందమున నుదాహృతము. దీనికే సురలత యనియు శశివదన యనియు నామాంతరములు గలవు. (చూ. అప్పకవీయము.) 2. సులక్షణసారములోని దని రంగరాట్ఛందమునఁ గలదు.

వి. పాదమునకు నసగ గణములు గలది ప్రసవశరవృత్తము.

ఉదా.	I I I [న]	I I U [స]	U [గ]
	ఎసఁగ	బదము	దుర్

8. అనుష్టుప్పు

[1] విద్యున్మాలావృత్తము

(భీమనచ్ఛందము)

ఉద్యన్మాగా • యుక్తం బైనన్
విద్యున్మాలా • వృత్తం బయ్యెన్. 51

వి. విద్యున్మాలావృత్తంబునకు నొక్కొక్క పాదంబునను మ, మ, గగ అనుగణంబులును ఐదింట యతియు నుండవలయును.

ఉదా.		
	విద్యున్మా = U U U = మగణము.	రెండవపాదమున మొదటి 'వి'
	లావృత్తం = U U U. ,,	కిని ఐదవ 'వృ' అనుదానికిని.
	బయ్యెన్ = U U = గగము.	యతి.

9. బృహతి

భద్రకవృత్తము

(భీమనచ్ఛందము)

విద్రుతాఘు! రసరంబులన్
భద్రకం బగు ధరిత్రిపై. 52

వి. భద్రకవృత్తమునకు రనర గణము లుండును.

వి.		
విద్రుతా	U I U	ర
ఘురస	I I I	న
రంబులన్	U I U	ర

---

1. విద్యున్మాలకు యతి నియమము లేదు. పదియవ ఛందము నుండియే వృత్తములకు యతినియమము గలదని మీఁద స్పష్టపడును. కాని భీమన మొదలుగాగల ఛందఃకర్తలందఱు యతిమైత్రి యీవిద్యున్మాలకుఁ గూర్చియున్నారు.

[1]10. పంక్తి

మణిరంగవృత్తము

శ్రీరసద్వ్యయ • సేవ్యగకారా
ధార మైనది • దా [2]మణిరంగన్. 53

వి. మణిరంగవృత్తమున నాల్గు పాదమునను, ర, స, స, గ యనుగణము లుండవలయు. ఆఱింట యతి.

ఉదా.		
శ్రీరస	= U I U = ర గణము	మొదటి 'శ్రీ' యను సంయుక్తాక్షరములోని శవర్ణమునకును ఆఱవయది యగు 'సే' వర్ణమునకును యతి.
ద్వ్యయసే	= I I U = స ,,	
వ్యగకా	= I I U = స ,,	
రా	= U = గ ,,	

11. త్రిష్టుప్పు

ఇంద్రవజ్రావృత్తము

(భీమనఛందము)

ఇత్తాజగాసంగతి • నింద్రవజ్రా
వృత్తం బగుఁగా సన్నుత • వృత్త! రేచా! 54

వి. ఇంద్రవజ్రావృత్తమున నాల్గు పాదములకును త, త, జ, గగ అనుగణంబు లుండవలయును. ఎనిమిదవయక్షరము యతిస్థానము.

ఉదా.		
ఇత్తాజ	= U U I = త గణము	మొదటి 'ఇ' కారమునకును, ఎనిమిదవ యక్షరమగు 'ని' అను దానిలోని ఇకారమునకును యతి.
గాసంగ	= U U I = త ,,	
తినింద్ర	= I U I = జ ,,	
వజ్రా	= U U = గగము	

---

1. పదియవ ఛందము మొదలుకొని యిరువదాఱవ ఛందమువఱకుఁ గల వృత్తములకెల్ల యతులు గలవు. మొదటి తొమ్మిది ఛందముల వృత్తములకుఁ యతి లేదని తెలియంగునది. లక్షణమునఁ గొన్నింటికి యతిస్థలము నిర్దేశింపఁ బడలేదు. కాని వివరణమువలన తెలియంగునది. 2. మణిరంగం-అని పూ. ము

ఉపేంద్రవజ్రావృత్తము

(భీమనఛందము)

జపాధ్య! రేచా! జత • జల్ గగంబుల్
ఉపేంద్రవజ్రాఖ్యము•నొప్పుఁ జెప్పన్. 55.

వి. జ, త, జ, గగ యనుగణంబులును, ఎనిమిదవయక్షరము యతిగాఁ గలది యుపేంద్రవజ్రావృత్త మనఁబడును.

ఉదా.		
జపాధ్య = | U | = జ గణము		ప్రథమగణాద్యక్షరంబగు 'జ'
రేచాజ = U U | = త	,,	వర్ణమునకును ఎనిమిదవవర్ణమగు
తజల్ గ = | U | = జ	,,	'జ' వర్ణమునకును యతి.
గంబుల్ = U U = గగము		

(¹ఉపజాతివృత్తము)

(భీమనఛందము)

ఈ రెండు²వృత్తంబులు • నిందుఁ గూడన్
సరోజనేత్రా! యుప•జాతి యయ్యెన్. 56.

వి. ఒకపాదమున నింద్రవజ్రావృత్తలక్షణమును, మఱియొక్క పాదమున నుపేంద్రవజ్రావృత్తలక్షణమును నున్నయెడల నయ్యది యుపజాతివృత్త మనఁబడును. అనఁగా నుపజాతివృత్తమున మొదటిపాదమునకు త, త, జ, గగ అనుగణంబులును, రెండవపాదమున జ, త, జ, గగ అనుగణంబులును నుండవలెను. మొదటిపాదమువలె మూఁడవపాదమును, రెండవపాదమువలె నాల్గవపాదము నుండును.

మొదటిపాదము.

ఉదా. ఈరెండు = U U | = త గణము
వృత్తంబు = U U | = ,,

---

1. ఇది వ్యస్థానార్ధసమవృత్తము. అర్ధసమవృత్తప్రకరణ మిందు లేమిచే నిది సమవృత్తములందే చేర్పఁబడియున్నది. భీమనానంతపెద్దనాదు లుపజాతిని సమవృత్తములందే చెప్పియున్నారు. 2. వజ్రంబులు.

లునిందుఁ = । U । = జ గణము
గూడన్ = U U = గగము

రెండవపాదము.

సరోజ = । U । = జ గణము
నేత్రాయు = U U । = త ,,
సజాతి = । U । = జ ,,
యయ్యెన్ = U U = గగము

మొదటిపాదమున 'ఈ' కారమునకును, ఎనిమిదవ యక్షరమగు 'ని' లోని ఇకారమునకును యతి. రెండవపాదమున 'స' వర్ణమునకును, ఎనిమిదవ యక్షరమైన 'జా' యనువర్ణమునకును యతి.

రథోద్ధతవృత్తము

(భీమనఛందము)
నందితప్రియ! రసంబుపై రవం
బొంది వచ్చిన రథోద్ధతం బగున్. 57

వి. ర, న, ర, వ యనుగణంబులును, ఏడింట యతియు గలది రథోద్ధత మనఁబడును.

ఉదా.	నందిత = U । U = ర గణము	సంబుపై = U । U = ర గణము
	ప్రియర = । । । = న ,,	రవం = । U = లగము

'న' యను మొదటియక్షరమునకును, ఏడవ 'స' వర్ణమునకును యతి.

స్వాగతవృత్తము

(భీమనఛందము)
స్వాగతం బగు లసద్గుణలక్ష్మీ
భాగభోగి! ర, న, భల్ గగయుక్తిన్. 58

వి. స్వాగతవృత్తంబున నొక్కొక్కపాదమునకు ర, న, భ, గగ యనుగణంబు లుండవలయు. ఏడింట యతి.

ఉదా. స్వాగతం = U I U = ర గణము | సద్గుణ = U I I = భ గణము
బగుల = I I I = న ,, | లక్ష్మి = U U = గగము

'స్వా' యను మొదటివర్ణమునకును, 'స' యను నేడవవర్ణమునకును యతి చెల్లును. ఇట్లితరపాదము లెఱుఁగుఁడు.

[1]తోవకవృత్తము

(భీమనఛందము)

శ్రీయుతభత్రయ • సేవ్యగగంబుల్
తోయజలోచన! • తోవక మయ్యెన్. 59

వి. భ, భ, భ, గగ అనుగణంబులతోఁ గూడి యేడింట యతి గలది తోవకవృత్త మనఁబడును.

ఉదా. శ్రీయుత = U I I = భ గణము | సేవ్యగ = U I I = భగణము
భత్రయ = U I I = భ ,, | గంబుల్ = U U = గగము

మొదటి 'శ్రీ' కారమునకును, ఏడవ 'సే' యనునక్షరమునకును యతి.

[2]పాదపవృత్తము

పాదపవృత్తము • భా,భ, గగంబుల్
మోదముతో నిరు•మూఁడిట క్రాంతిన్. 60

వి. మూఁడుభగణంబులును రెండుగురువులుం గల్గి యేడింట యతి గలది పాదపవృత్త మనఁబడును.

---

1. తోధకము, తోదకము, దోధకము - భీమన; తోదకము - అనంతుఁడు, చిత్రకవి పెద్దన; దోదకము-అప్పకవి. ఇట్లు పలుతెఱఁగుల నీవృత్తమునకు నామకరణ మొనర్చిరి. తోవకమని సులక్షణము. 2. తోవకపాదపము లొక్కటే. నామమాత్రభేదము. పూ. మ. లో నిరుమూఁటవిరామం - అని కలదు. వ్యాకృతిదోష మంటచే సవరింపఁబడెను.

ఉదా.	పాదప = U I I = భ గణము వృత్తము = U I I = భ ,, భాభగ = U I I = భ ,, గంబున్ = U U = గగము	మొదటిగణములోని 'పా' యను నక్షరమునకును మూఁడవగణము లోని 'భా' యనునక్షరమునకును యతి చెప్పినది.

12. జగతి

భుజంగప్రయాతవృత్తము

(భీమనఛందము)

జగద్గీతకీర్తీ! భుజంగప్రయాతం
బగుఁ జేచనా! యద్వయద్వంద్వ మైనన్. 61

వి. య, య, య, య అను నాలుగుగణంబులు గల్గి యెనిమిదింట యతి గలది భుజంగప్రయాత మనఁబడును.

ఉదా.	జగద్గీ = I U U = య గణము తకీర్తీ = I U U = య ,, భుజంగ = I U U = య ,, ప్రయాతం = I U U = య ,,	మొదటిగణములోని 'జ' కారమునకును మూఁడవగణము లోని 'జ' కారమునకును యతి. ఇట్లేతక్కిన పాదము లూహ్యములు.

ఇంద్రవంశవృత్తము

(భీమనఛందము)

సన్మానధారీ! త, త, జంబు రేఫతో
వి న్నింద్రవంశాహ్వయ[1]వృత్తమై చనున్. 62

వి. త, త, జ, ర యను గణంబులతోఁ గూడి, ఎనిమిదింట యతి గలది యింద్రవంశవృత్త మనఁబడును.

ఉదా,	సన్మాన = U U I = త గణము ధారీత = U U I = త ,,	తజంబు = I U I = జ గణము రేఫతో = U I U = ర ,,

మొదటి 'స' వర్ణమునకును, ఎనిమిదవ 'స' వర్ణంబునకును యతి.

1. వృత్త మయ్యెన్. పూ. ము. గణభంగ మగును.

వంశస్థవృత్తము

(భీమనఛందము)

సముజ్జ్వలాంగా! జ,త,జంబు రేఫతో
సమర్థ వంశస్థసమాహ్వయం బగున్. 63

వి. జ, త, జ, ర యను గణములు గూడి యెనిమిదవ యక్షరము యతిగాఁ గలది వంశస్థవృత్త మనఁబడును.

ఉదా.

సముజ్జ్వ	= I U I = జ గణము	
లాంగాజ	= U U I = త ,,	
తజంబు	= I U I = జ ,,	
రేఫతో	= U I U = ర ,,	

మొదటి 'స' వర్ణమునకును, ఎనిమిదవ 'జ' యను వర్ణమునకును యతి.

స్రగ్విణీవృత్తము

(భీమనఛందము)

వాగ్వధూవల్లభా! వార్ధిరేఫావళిన్
స్రగ్విణీవృత్త[1]విశ్రాంతి యాఱింటిపై. 64

వి. నాలుగురగణంబులు గలిగి యేడవయక్షరము యతిగాఁ గలది స్రగ్విణీవృత్త మనఁబడును.

ఉదా.

వాగ్వధూ	= U I U = ర గణము
వల్లభా	= U I U = ర ,,
వార్ధిరే	= U I U = ర ,,
ఫావళిన్	= U I U = ర ,,

'వా' యను మొదటి యక్షరమునకును 'వా' యను మూఁడవగణము మొదటి యక్షరమునకును యతి చెల్లెను. తక్కినయవియు నిట్లే.

---

1. విశ్రామముల్ ధాత్రిపై - భీమనఛందము పాఠము.

ద్రుతవిలంబితవృత్తము

(భీమనఛందము)

ద్రుతవిలంబితమందుష్కరవృత్త మ
ప్రతిమ మయ్యె నభారగణంబులన్. 65

వి. న, భ, భ, ర యనుగణంబులును, ఏడింట యతియుఁ గలది ద్రుతవిలంబితవృత్త మనఁబడును.

ఉదా.	ద్రుతవి = I I I = న గణము	దుష్కర = U I I = భగణము
	లంబిత = U I I = భ ,,	వృత్తమ(ప్ర) = U I U = ర ,,

'ద్రు' యను మొదటియక్షరమునకును 'దు' అను ఏడవయక్షరమునకును యతి చెల్లియున్నది.

తోటకవృత్తము

(భీమనఛందము)

తుదిదాఁక సకారచతుష్కముగా
విదితంబుగఁ దోటకవృత్త మగున్. 66

వి. తోటకవృత్తంబున నొక్కొక్కపాదంబునకు స, స, స, స, అను నాలుగు సగణంబు లుండవలయును. తొమ్మిదింట యతి.

ఉదా.	తుదిదాఁ = I I U = స గణము	మొదటి 'తు' వర్ణమునకును తొ
	కసకా = I I U = స ,,	మ్మిదవ 'తు' వర్ణమునకును యతి
	రచతు = I I U = స ,,	యొప్పినది. తక్కిన మూఁడు
	ష్కముగాఁ = I I U = స ,,	పాదము లిట్లూహ్యంబులు.

[1]తోదకవృత్తము

(భీమన-ఛందము)

జలరుహవక్త్ర! నజాయగణంబుల్
వెలయఁగఁ దోదక[2]వృత్తముఁ జెప్పున్. 67

వి. న, జ, జ, య అనుగణంబులు గలిగి యెనిమిదింట యతి గలది తోదకవృత్త మనఁబడును.

ఉదా.

జలరు	= I I I	= న గణము	మొదటి 'జ' కారమునకును
హవక్త్ర	= I U I	= జ ,,	ఎనిమిదవ 'జ' కారమునకును
నజాయ	= I U I	= జ ,,	యతి. ఇట్లే తక్కిన పాదము
గణంబుల్	= I U U	= య ,,	లూహ్యములు.

13. అతిజగతి

* మంజుభాషిణీవృత్తము

(భీమన-ఛందము)

జగదేకమిత్ర! సజసంబుపై జగం
బగు మంజుభాషిణికి నంద మొందఁగా. 68

వి. స, జ, స, జ, గ యను గణంబులు గల్గి తొమ్మిదింట యతి గలది మంజుభాషిణి యనఁబడును.

ఉదా.

జగదే	= I I U	= స గణము	ప్రథమాక్షరంబగు 'జ' కార
కమిత్ర	= I U I	= జ ,	మునకు తొమ్మిదవ యక్షరమగు
సజసం	= I I U	= స ,,	'స' కారంబునకు యతిమైత్రి.
బుపైజ	= I U I	= జ ,,	ఇట్లే తక్కిన పాదంబులు.
గం	= U	= గ ,,	

1. దీనికే తామరస మని పేరు. 2. వృత్తముఁగూర్-పూ. ము. సులక్షణము. గణభంగము గలదు. భీమనఛందము పాఠము గ్రహింపఁబడినది.

14. శక్వరి

వనమయూరవృత్తము

(అనంతునిఛందము)

ఉన్నతములై వనమయూరకృతు లొలిన్
ఎన్నఁగ భ,జంబులపయిన్ సన, గగంబుల్
చెన్నొదవ దంతియతిఁ జెంది యలరారున్
వెన్నుని నుతింతురు వివేకు లతిభక్తిన్. 69

వి. భ, జ, స, న, గగ యను గణంబులు గల్గి తొమ్మిదింట యతితోఁ గూడినది వనమయూరవృత్తము. దంతి - గజము - అష్టదిగ్గజములు - ఎనిమిది.

ఉదా.

ఉన్నత	= U I I = భ గణము	రకృతు	= I I I = న గణము
ములైవ	= I U I = జ ,,	లొలిన్	= U U = గగము
నమయూ	= I I U = స ,,		

మొదటి 'ఉ' కారమునకును తొమ్మిదవ 'యూ' కారమునకును యతి.

వసంతతిలకవృత్తము

(భీమనఛందము)

సారంబుగా త, భ, జ,జంబు వసంతరాజా
కారా! వసంతతిలకం బగు గాయుతంబై. 70

వి. వసంతతిలకావృత్తమున నొక్కొక్కపాదమునకును త, భ, జ, జ, గగ అను గణంబులును, ఎనిమిదింట యతియు నుండవలయును.

ఉదా.

సారంబు	= U U I = త గణము	వసంత	= I U I = జగణము
గాతభ	= U I I = భ ,,	రాజా	= U U = గగము
జజంబు	= I U I = జ ,,		

మొదటి 'సా' కును, ఎనిమిదవ 'జ' కును యతి.

మదనవృత్తము [1]

దైతేయభంజన హరీ! • త, భ, జా, గగంబుల్
మాతంగవిక్రమమునన్ • మదనాఖ్య యొప్పున్. 71

వి. త, భ, జ, జ, గగ యనుగణంబులు గల్గి తొమ్మిదింట యతి గలది మదనవృత్త మనఁబడును. మాతంగ - అష్టదిగ్గజములు - ఎనిమిది.

ఉదా.			
	దైతేయ =	U U |	= త గణము
	భంజన =	U | |	= భ ,,
	హారీత =	| U |	= జ ,,
	భజాగ =	| U |	= జ ,,
	గంబుల్ =	U U	= గగము

మొదటి 'దై' యను నక్షరమునకును, 'త' యను తొమ్మిదవ యక్షరమునకును యతి పొలి యున్నది. తక్కిన పాదములు నిట్లే.

15. అతిశక్వరి

మాలిని

(భీమనఛందము)

న,న,మ,య,య,[2]యుతంబై • నాగవిశ్రాంత మై యి
ట్లనుపమగుణ! మాలి • న్యాహ్వయం బయ్యె ధాత్రిన్. 72

వి. న, న, మ, య, య అను గణంబులతోఁ గూడి తొమ్మిదింట యతి గలది మాలినీవృత్త మనఁబడును. నాగ - గజము - ఎనిమిది.

---

1. మదనవసంతతిలకము లొకటే. వసంతతిలకమునకు 8-వ యక్షరము యతి. మదనమునకు 9-వ యక్షరము యతి. ఎనిమిదవ యతి లాక్షణికు లందఱు చెప్పిరి. కాని 9-వ యతి చారుతరము. వసంతతిలకమునకు సింహోన్నతము, శోభావతి, మధుమాధవి, ఉద్ధర్షిణి యను నామాంతరములు ఛందమునఁ గానవచ్చెడు. 2. యుతంబున్ నాగవిశ్రాంతమై యిట్లనుపమ మగు మాలి-భీమనఛందము. ఇందు చెన్నవయతి చెప్పెదరో యా తరువాతి యక్షరము నిగ్రహింపవలయు. ఇదే సర్వత్ర వర్తించును.

ఉదా.	స న య = । । । = న గణము	మొదటి గణము లోని 'న' వర్ణమునకును, తొమ్మిదవ యక్షరమగు 'శా' కును యతి యొప్పియున్నది. ఇట్లితరపాదములు తెలియందగు.
	య యయూ = । । । = న ,,	
	తంబై శా = U U U = మ ,,	
	గవిశ్రాం = । U U = య ,,	
	తమైయుం(ట్ల) = । U U = య ,,	

సరసాంకవృత్తము

సరసాంకవృత్త మమరుఁ ♦ స,జ,సా,య లొందఁ
సరసీజసంభవయతిఁ ♦ జలజాతనేత్రా! 73

వి. స, జ, స, స, య, యను గణములతోఁ గూడి పదియవ యక్షరము యతిగాఁ గలది సరసాంకవృత్త మనఁబడును. సరసీజసంభవ - బ్రహ్మ-నవ బ్రహ్మలు - తొమ్మిది.

ఉదా.	సరసాం = । । U = స గణము	సజసా = । । U = స గణము
	కవృత్త = । U । = జ ,,	యలొందఁ = । U U = య
	మమరుఁ = । । U = స ,,	

మొదటి 'స' కారమునకును, పదియవ యక్షరమగు 'స' కారమునకును యతి చెల్లెను. ఇట్లే తక్కిన మూఁడు పాదములు కని యెఱుంగవలయును.

సుగంధివృత్తము

[1] (చిత్రకవిపెద్దన)

ఏడు హామ్ములు న్గము స్వా ♦ డెన్మిదిఁ సుగంధికిన్. 74

వి. ఏడుహాగణములును వానిప్రక్క నొక్కగురువునుం గల్గి తొమ్మిదింట యతి గలది సుగంధివృత్త మనఁబడును.

1. చిత్రకవిపెద్దన లక్షణసారసంగ్రహకర్త.

ఉదా.

వీడు	= U I = గలము	1.	
హాష్టు	= U I = ,,	2.	మొదటి వికారమునకును 'డెన్ని దిగ్'
లున్న	= U I = ,,	3.	అను పదములో 'డె' యను నక్షర
మున్వ	= U I = ,,	4.	మందున్న 'వి' కారమునకును యతి
డెన్ని	= U I = ,,	5.	చెల్లి యున్నది. ఇట్లితరపాదము
దిన్న	= U I = ,,	6.	లూహ్యములు.
గంధి	= U I = ,,	7.	
గ్	= U = గ		

16. అష్టి

[1] పంచచామరవృత్తము

జరల్ జరల్ జగంబుఁ గూడ • సన్నుతిన్ రచింపఁగాఁ
బరాజితారిభీరవీర! • పంచచామరం బగున్. 75

వి. జ, ర, జ, ర, జ, గ యనుగణంబులును పదవయింట యతియుఁ గలది పంచచామరవృత్త మనఁబడును.

ఉదా.

జరజ	= I U I = జ గణము	'జ' యను మొదటి యక్షర
రజగం	= U I U = ర ,,	మునకు 'ప' యను పది యవ
బుఁ గూడ	= I U I = జ ,,	యక్షరము యతి పోలియు
సన్నుతిన్	= U I U = ర ,,	న్నది. తక్కిన పాదంబు లిట్లే
రచింపఁ	= I U I = జ ,,	యూహ్యంబులు.
గాఁ	= U = గ ,,	

17. అత్యష్టి

శిఖరిణీవృత్తము

(భీమనఛందము)

పురారాతిస్పర్ధీ! యమనసభవంబు ల్వెనఁగి సుం

---

1. ఇది యిందుకపాతభేదముతో కవిజనాశ్రయమునఁ బంటయుడు గున గీతక్రింద నొసఁగఁబడియున్నది. (చూ. కవిజనాశ్రయము.)

దరం బైనఁ రేచా! శిఖరిణి యగుం ద్వాదశయతిన్. 76

వి. శిఖరిణీవృత్తంబున నొక్కొక్క పాదంబునకును య, మ, న, స, భ, వ, యను గణంబు లుండును. పదుమూఁడవ యింట యతి.

ఉదా.	పురారా = | ∪ ∪ = య గణము	సభవం = | | ∪ = స గణము
	తిప్పుధీ = ∪ ∪ ∪ = మ ,,	బులైనఁ = ∪ | | = భ ,,
	యమన = | | | = న ,,	గిసుం = | ∪ = లగము

ప్రథమగణాద్యక్షరము 'పు' వర్ణమునకును 'బు' అను పదమూఁడవ యక్షరమునకును యతి యొప్పియున్నది.

[1] పృథ్వీవృత్తము

త్రయోదశయతిఁ గృతిఁ జ,స,జ,సల్, జ, తంబై యవల్
దయాజలనిధీ! చెలంగు విను పృథ్వీం ధాత్రిఁ దగన్. 77

వి. జ, స, జ, స, య, వ యను గణంబులతోఁ గూడి పదునాలవ యక్షరము యతిగాఁ గలది పృథ్వీవృత్త మనఁబడును.

ఉదా.	త్రయోద = | ∪ | = జ గణము	సజసల్ = | | ∪ = స గణము
	శయతిఁ = | | ∪ = స ,,	జతంబై = | ∪ ∪ = య ,,
	కృతిఁ జ = | ∪ | = జ ,,	యవల్ = | ∪ = లగము

'త్ర' యను మొదటి యక్షరమునకును పదునాలవ యక్షరమగు 'త' వర్ణమునకును యతి యొప్పెను. ఇట్లే తక్కిన పాదములకు నని యెఱుంగ వలయుం.

---

1. పృథ్వికి భీమనానంత పెద్దనాప్పకవ్యాది లాక్షణికులెల్లరు ద్వాదశాక్షరయతిని జెప్పిరి. నన్నయభట్టు నవమాక్షరవిరతిని బాటించెను. సంస్కృత వృత్తరత్నాకరమున నవమాక్షరవిరతియే యభిహితము. ఇట్లుండ నీ సులక్షణసారమునఁ గ్రొత్తగాఁ బదునాల్గవ యక్షరయతి నిర్దేశింపఁబడియున్నది. ఇది విచార్యము.

మందాక్రాంతావృత్తము

(భీమనఛందము)

కాంతాకాంతా! మ,భ,న,త,త,గా కాంతిసంక్రాంతి మందా
క్రాంతం బన్నే రమరు దశమా క్రాంతవిక్రాంత మైనన్. 78

వి. మ, భ, న, త, త, గగ యను గణంబులు గలిగి పదునొకండవ యక్షరము యతిగాఁ గలది మందాక్రాంతావృత్త మనఁబడును.

ఉదా.	కాంతాకాం	= U U U = మ గణము
	తామభ	= U I I = భ ,,
	నతత	= I I I = న ,,
	గాకాంతి	= U U I = త ,,
	సంక్రాంతి	= U U I = త ,,
	మందా	= U U = గగము

మొదటి 'కా' కును పదునొకండవ 'క్రా' కును యతి. ఇట్లు తక్కిన మూఁడు పాదములుఁ దెలియనగు.

18. ధృతి

మత్తకోకిలవృత్తము

(భీమనఛందము)

శ్రావకాభరణాంక! విజ్ఞ ర, స,జ,జా, భ, రేఫల దిగ్విరా
మావహంబుగ మత్తకోకిల మందు దీనిఁ గవీశ్వరుల్. 79

వి. మత్తకోకిలవృత్తము ర, స, జ, జ, భ, ర యను గణంబులు గలిగి పదునొకండవయక్షరము యతిచే నొప్పియుండవలయు నని కవులు చెప్పుదురు.

ఉదా.	శ్రావకా	= U I U = ర గణము	సజాభ	= I U I = జ గణము
	భరణాం	= I I U = స ,,	రేఫల	= U I I = భ ,,
	క విజ్ఞ ర	= I U I = జ ,,	దిగ్విరా	= U I U = ర ,,

మొదటియక్షరమగు 'శ్రా' కును, 'శా' యను పదునొకండవ యక్షరమునకు యతి యగును. ఇట్లే తక్కినపాదము లూహ్యంబులు. దిక్కులు పది.

తరలివృత్తము

చారు భ,స,న,భూరిజ,న,ర,సాంద్రగణములఁ[1]దిశా
సారవిరతి నందముగ నిజంబు తరలి చెన్నగున్. 80

వి. తరలివృత్తమున నొక్కొక్కపాదమునకు, భ, స, న, జ, న, ర యను గణంబులును, పదునొకండవయక్షరము యతియు నుండవలయును.

ఉదా.	చారుభ= U I I =భ గణము	రసాంద్ర= I U I =జ గణము
	సనభూ= I I U =స ,,	గణము = I I I =న ,,
	రిజన = I I I =న ,,	లఁ దిశా= U I U =ర ,,

మొదటిగణములోని 'చా' యను నక్షరమునకును, 'సా' యను పదునొకండవయక్షరమునకును యతి.

19. అతిధృతి

శార్దూలవిక్రీడితవృత్తము

(భీమనఛందము)

సారాచారవిశారదా! యినయతిన్ శార్దూలవిక్రీడితా
కారం బైమ,స,జమ్ము లిమ్ముగ స,తా,గ,ప్రాప్తమై చెల్వొగున్.

వి. మ, స, జ, స, త, త, గ యను గణంబులు గలిగి పదుమూఁడవ యక్షరము యతిస్థానముగాఁ గలది శార్దూలవిక్రీడితవృత్తం బనఁబడును.

ఉదా.	సారాచా= U U U =మ గణము	శార్దూల= U U I =త గణము
	రవిశా = I I U =స ,,	విక్రీడి =U U I =త ,,
	రదాయి = I U I =జ ,	తా =U =గ ,,
	నయతిన్ = I I U =స ,,	

1. దిగాసారవిరతి. (భూ. ను.) ఈపాఠము తప్పు.

'సా' యను మొదటి యక్షరమునకు 'శా' యను పదుమూఁడవ యక్షరమునకు యతి చెల్లును. ఇట్లే తక్కిన మూఁడు పాదంబులకును లక్షణము. ఇనుఁడు - సూర్యుఁడు - ద్వాదశసూర్యులు - పండ్రెండు.

[1]తరలవృత్తము

(భీమనఛందము)

ప్రవరరుద్రవిరామయుక్తినభంబులుఁ రస,జాగముల్
కవిజనాశ్రయ! పొంది యందముగా ధరం దరలం బగున్.

వి. తరలవృత్తమున నొక్కొక్క పాదమునకు, న, భ, ర, స, జ, జ, గ యను గణములును, పండ్రెండవయక్షరము యతిగాను నుండవలయును. —

ఉదా.

ప్రవర	= । । । = న గణము	బులుఁ రస	= । ں । = జ గణము
రుద్రవి	= ں । । = భ ,,	సజాగ	= । ں । = జ ,,
రామయు	= ں । ں = ర ,,	ముల్	= ں = గ ,,
క్తినభం	= । । ں = స ,,		

'ప్ర' యను మొదటియక్షరమునకు 'భ' యను పండ్రెండవ యక్షరమునకును యతి.

[2]ధ్రువకోకిలవృత్తము

శుభవిలాస! ముకుంద! కేశవ! శూలిభవ్యవిరామముఁ
న,భ,ర,సంబులు జాగముల్ దగునవ్యమై ధ్రువకోకిలన్. 88

వి. న, భ, ర, స, జ జ, గ యనుగణంబులు గలిగి పండ్రెండవ యక్షరము యతిగాఁ గలిగినది ధ్రువకోకిలవృత్త మనంబరును. శూలివిరామము రుద్రులు - పదునొకండ్రు.

---

1. ఇరువదిరెండవ ఛందమున మత్తకోకిల తరళ మన్నది గాన దీనిని లఘు లకారముగా మార్చితిని. 2. తరలధ్రువకోకిలములు రెండొక్కటే యని తెలియంగునది.

ఉదా. శుభది = I I I = న గణము | లిభవ్య = I U I = జ గణము
లాసము = U I I = భ ,, | విరామ = I U I = జ ,,
కుంద శే = U I U = ర ,, | మూర్ = U = గ ,,
శవశూ = I I U = స ,, |

'శు' అను మొదటి యక్షరమునకును, 'శూ' యను పండ్రెండవ యక్షరమునకును యతి చెల్లును. ఇట్లే తక్కిన పాదములందు నని యెఱుంగ వలయును.

మేఘవిస్ఫూర్జితవృత్తము

(అనంతుఁడు)

రమానాథుఁ నాథుఁ యదుకులశిరో
•రమ్యరత్నాయమానుఁ
సముద్యత్తేజస్కుఁ దనుజయువతి
•స్ఫార[1]హారాపహారుఁ
డిముం బ్రీతిం బేర్కొం ద్రసణవిరతిఁ
•మేఘవిస్ఫూర్జితాఖ్యఁ
గ్రమం బొప్పఁ బెద్దల్ య,మ,న,స,ర,ములుఁ
•రాగము ల్గా ముకుందా. 84

వి. య, మ, న, స, ర, ర, గ అను గణములు గలిగి పదమూఁడింట యతి గలది మేఘవిస్ఫూర్జితవృత్త మనఁబరఁగు. అరుణవిరతి - సూర్యయతి - పండ్రెండు.

ఉదా. రమానా = I U U = య గణము
థుఁ నాథుఁ = U U U = మ ,,
యదుకు = I I I = న ,,

1. హార్యాపహారుఁ.

లలితో	= I I U = స	గణము
రమ్యర	= U I U = ర	,,
శ్నాయమా	= U I U = ర	,,
నుక్	= U = గ	,,

మొదటి 'ర' వర్ణంబునకును, పదుమూఁడవ 'ర' వర్ణమునకును యతి.

చంద్రకళావృత్తము

(భీమనఛందము)

శ్రావణాభరణాంక! దిశావిశ్రామములోఁద ర,సా,స,త,ముల్
జావిలగ్నగకారయుతంబై చంద్రకళాహ్వయమై చనున్.

వి. ర, స, స, త, జ, జ, గ అనుగణంబులలోఁ గూడి పదునొకండవ యక్షరము యతిగాఁ గలది చంద్రకళావృత్త మనఁబడును.

ఉదా.				
	శ్రావణా = U I U = ర	గణము	ములోఁద = I U I = జ	గణము
	భరణాం = I I U = స	,,	రసాత = I U I = జ	,,
	కదిశా = I I U = స	,,	ముల్ = U = గ	,,
	విశ్రామ = U U I = త	,,		

'శ్రా' యను మొదటియక్షరమునకును 'శ్రా' యను పదునొకండవ యక్షరమునకును యతి చెల్లియున్నది. ఇట్లు తక్కిన మూఁడుపాదములు నూహ్యములు.

20. కృతి

మత్తేభవిక్రీడితవృత్తము

(భీమనఛందము)

స్మయదూరా! విలసత్త్రయోదశ యతిన్
మత్తేభవిక్రీడితా

స్వాయ మయ్యెన్ [1]స,భ,రంబులున్ న,మ,య,వ
వ్రాతంబులుం [2]గూడఁగాన్. 85

వి. మత్తేభవృత్తము స, భ, ర, న, మ, య, వ యను గణంబులం గల్గి పదునాలవయక్షరము యతిగాఁ జెల్లినదిగా నుండవలయును.

ఉదా.

స్వయదూ = I I U = స గణము	తిన్మత్తే = U U U = మ గణము
రావిల = U I I = భ ,,	భవిక్రీ = I U U = య ,,
నత్త్రయో = U I U = ర ,,	డితా = I U = వ ,,
దశయ = I I I = న ,,	

'స్వ' యనుదానిలోని 'మ' కారమునకును 'న్మ' యనుదానిలోని 'మ' కారంబునకును యతి చెల్లును. ఇట్లే తక్కిన పాదంబు లూహ్యంబులు.

ఉత్పలమాలావృత్తము

(భీమనఛందము)

భానుసమాన! విన్ భ,ర,న,భా,ర, లగంబులఁ గూడి విశ్రమ
స్థానమునందుఁ బద్మజయుతంబుగ నుత్పలమాలయై చనున్.

వి. ఉత్పలమాలావృత్తమునకు

భగణము = U I I	భగణము = U I I
ర ,, = U I U	ర ,, = U I U
న ,, = I I I	లగ ,, = I U
భ ,, = U I I	

అను నీగణంబులును పదియవయక్షరము యతిగా నుండవలయు.

పద్మజ - బ్రహ్మ - నవబ్రహ్మలు - తొమ్మిది.

1. సభరమ్ములన్...వ్రాతంబులన్. 1. గూడినన్.

ఉదాహరణము.

భ	ర	న	భ	భ	ర	లగ
భానుమ	మానవి	నృవర	భారల	గంబులఁ	గూడిని	శ్రమ
U I I	U I U	I I I	U I I	U I I	U I U	I U

నిట్లు గీచిన 1-10 యవ యక్షరములకు యతి యని యెఱుఁగుడు. ప్రాసము ప్రతిపాదమునకు రెండవయక్షరమునకుఁ జెల్లును. ఇట్లే సకల వృత్తముల కన్నింటికి నని యెఱుఁగఁదగు.

అంబురుహావృత్తము

(భీమన-ఛందము)

శ్రీరమణీప్రియ! [1]మల్లయరేచ! విశిష్టకల్పమహీజ! భా
భారసవంబుల [2]భానువిరామముఁ బల్కఁ నంబురుహం బగున్.

వి. భ, భ భ, భ, ర స, వ యనుగణంబులం గూడి, పదుమూఁడింట యతిగలది యంబురుహావృత్త మనఁబడును. భాను - సూర్యుఁడు - చంద్రుండు.

ఉదా.	శ్రీరమ = U I I భ గణము	శిష్టక = U I U=ర గణము
	ణీప్రియ= U I I =భ ,,	ల్పమహీ= I I U=స ,,
	మల్లయ = U I I =భ ,,	జభా = I U=వ ,,
	రేచవి = U I I =భ ,,	

మొదటి 'శ్రీ' కిని పదుమూఁడవయక్షరము 'శి' కిని యతి.

1. మల్లియ. 2. నంబురుహం బగు భానువిక్రమయుక్తమై - భీమన ఛందము పాఠము.

21. ప్రకృతి

చంపకమాలావృత్తము

(భీమనఛందము)

న,జ,భ,జ,జల్,జ,రేఫలఁ బెనంగి దిశాయతితోడఁ గూడినన్
[1] త్రిజగదభీష్టదా! బుధసంధీ! విను చంపకమాలయై చనున్.

వి. చంపకమాలావృత్తము న, జ భ, జ, జ, జ, ర యను గణంబులం గూడి పదునొకండవ యక్షరము యతిగాఁ గల్గి యుండవలయును.

ఉదా.

న జ భ = I I I = న గణము		దిశాయ = I U I = జ గణము	
జ జ ల్జ = I U I = జ	,,	తితోడఁ = I U I = జ	,,
రేఫలఁ = U I I = భ	,,	గూడినన్ = U I U = ర	,,
పెనంగి = I U I = జ	,,		

మొదటి గణముయొక్క మొదటియక్షరమగు 'న' కారమునకును పదునొకండవ యక్షరమగు 'న' కారమునకును యతి చెల్లెనని యెఱుంగుఁడు.

ఇట్లే తక్కిన మూఁడు పాదములకు లక్షణముఁ దెలియవలయు.

స్రగ్ధరావృత్తము

(భీమనఛందము)

శ్రీమన్మూర్తీ! మకారాంశ్రిత ర,భ,న,య,యా,
సేవ్యమై సానుమద్వి
[2] శ్రామంబు న్సానుమద్విశ్రమము నమరఁగా
స్రగ్ధరావృత్త మయ్యెన్. 90

వి. మ, ర, భ, న, య, య, య అను గణంబులు గలిగి ప్రతి యేడవ యక్షరమునకు పిమ్మట యతి యుండవలయును. (అనఁగా పాదమునకు రెండేసి

---

1. త్రిజగదభిష్టుతా. 2. శ్రామంబై.

యతు లుండవలెను.) సానుమద్విశ్రామము - సానుమంత మనఁగాఁ బర్వతము. కులగిరు లేడు.

ఉదా.				
	శ్రీమన్మా = U U U = మ గణము	యయాసే = | U U = య గణము
	శ్రీమకా = U | U = ర ,,	న్యామై సా = | U U = ,,
	రాశ్రిత = U | | = భ ,,	నుమద్వి(శ్రా) = | U U = ,,
	రఘన = | | | = న ,,	

'శ్రీ' యను మొదటి యక్షరమునకు 'శ్రీ' యను యెనిమిదవ యక్షరమును 'సే' యను పదునైదవ యక్షరమును యతులై యొప్పియున్నవి. ఇట్లే తక్కిన మూఁడుపాదము లూహ్యములు.

22. ఆకృతి

మహాస్రగ్ధరావృత్తము

(భీమనఛందము)

లసదుద్యత్కీర్తివల్లీలలితగుణగణా
లంకృతాంగా! స్వస్థాన
స్థసరాగంబు ల్మహాస్రగ్ధరకు వసుముని
స్థాన విశ్రాంతు[1] లొప్పన్. 91

వి. స, త, త, న, స, ర, ర, గ, యను గణంబులు గల్గి తొమ్మిదవ యక్షరమును పదునాఱవయక్షరమును యతులై యొప్పినవృత్తము మహాస్రగ్ధరావృత్త మనఁబడును. వసు - ఎనిమిది, ముని - ఏడు.

ఉదా.		
	లసదు = | | U = స గణము	ణాగణా = | | U = స గణము
	ద్యత్కీర్తి = U U | = త ,,	లంకృతాం = U | U = ర ,,
	వల్లీల = U U | = త ,,	గాసతా = U | U = ర ,,
	లితగు = | | | = న ,,	న (స్థ) = U = గ ,,

1. విశ్రాంతి నొప్పన్

మొదటి గణంబున మొదటి 'ల' కారమునకు మూఁడవగణము మొదటి 'ల' కారంబును అంత్యగణంబులోని 'ల' కారమును యతియందు మైత్రి యున్నది. తక్కిన మూఁడు పాదముల యిట్లే లక్షణం బెఱుంగవలయును.

మానినీవృత్తము

(భీమన-ఛందము)

¹కారకముల్ క్రియ • గన్గొన నేఁడు భ
• కారము లొక్కగ • కారముతో
గారవమై ²చనఁ • గా వళు లన్నియుఁ
గల్గిన మానిని • కామనిభా! ౯౨

వి. మానినీవృత్తమున కొక్కొక్క పాదమున నేడుభగణములును వానిపై నొక్కగురువును నుండవలయును. ఏడేసి యక్షరముల కొక్కొక్కయతి యుండును. ౭, ౧౩ ౧౯-వ యక్షరములలో యతిమైత్రి.

ఉదా. కారక	=U | | =భ	గణము	1.
ముల్ క్రియ	=U | | =భ	,,	2.
గన్గొన	=U | | =భ	,,	3.
నేఁడుభ	U= | | =భ	,,	4.
కారము	U= | | =భ	,,	5.

1. మానినీకవిరాజవిరాజితములకు మూఁడు యతులు కావ్యాలంకారచూడామణి అనంతచ్ఛందము లక్షణసారసంగ్రహము అను గ్రంథములలోఁ జెప్పఁబడియున్నవి. అప్పకవి రెండే యతుల చెప్పినాఁడు. మానిని - 13, కవిరాజవిరాజితము-14. పై భీమనచ్ఛందమునందు మూఁడు యతులు ఘటితములు. గ్రంథములలో నుభయమతములు గలవు. 2. చనఁగా యతి సంస్కృతము. 'గారవమై రసకాంత యతిక్రియ' అని సవరించిన మేలు.

ొక్కఁగ = U I I = భ గణము 6.
కారము = U I I = భ ,, 7.
తో = U = గ ,,

[1]తరళవృత్తము

(పాదాంగచూడామణి)

న,న,న,న,న,న,న,గము లెలమిఁ నలినహితవిరమణతోఁ
దనరి తరళ మనఁగ వెలయు ♦ ధరణి మదనమదహరా! 93

వి. తరళవృత్తమున నొక్కొక్క పాదమున నేడునగణములును వానిపై నొక్కగురువు నుండవలయును. పదునాఱవ యక్షరము యతిస్థానము. నలినహిత - సూర్యులు - చంద్రుఁడు.

ఉదా.

న న న	= I I I =	న గణము	
న న న	= I I I =	,,	
నగము	= I I I =	,,	
లెలమి	= I I I =	,,	
నలిన	= I I I =	,,	
హితవి	= I I I =	,,	
రమణ	= I I I =	,,	
తోఁ	= U = గ	,,	

'న' యను మొదటి యక్షరమునకు పదునాఱవ యక్షరమగు 'న' కారము పోలియున్నది. ఇట్లు తక్కిన పాదముల గణవిభజన మూహ్యంబు.

23. వికృతి

కవిరాజవిరాజితవృత్తము

(భీమనఛందము)

క్రమమున నొక్కనకారము నాలుజ
♦ కారములుం బరఁగంగ వకా

1. 'ఐచిలిత' యని యప్పకవి.

రమును నొడంబడి రాఁ గవిరాజవి
రాజిత[1]మన్నది రామనిభా! 94

వి. కవిరాజవిరాజితవృత్తమున నొక్కొక్క పాదమునను న, జ, జ, జ, జ, జ, జ, వ యనుగణము లుండవలెను. ఎనిమిదింటఁ బదునాలుగింట నిర్వదింట యతు లుండవలయును.

ఉదా. క్రియము = ||| = న గణము		జకార = |U| = జ గణము	
ననొక్క = |U| = జ	,,	ములుఁబ = |U| = జ	,,
నకార = |U| = జ	,,	రఁగంగ = |U| = జ	,,
మునాజ = |U| = జ	,,	వకా = |U = లగము (వ)	

'క్ర' యనుచో నున్న కవర్ణమునకు, ఎనిమిదవ 'కా' యను వర్ణమును, పదునాలవ 'కా' యను వర్ణమును, ఇర్వదవ 'గ' యనువర్ణమును యతు లగును-

24. సంకృతి

[2] క్రౌంచపదవృత్తము

(భీమన-ఛందము)

పంచశరాభా! [3]యంచితపుణ్యా!
భ,మ,స,భ,న,న,న, య[4]పరివృతమైనన్
గ్రౌంచపదాఖ్యం బంచిత మయ్యెన్
గ్రమయతి దశవసుకలితము గాఁగన్. 95

వి. భ, మ, స, భ, న, న, న, య యనుగణంబులతోఁ గూడి పదునొక్కండవ యక్షరముమీఁదను, నది మొదలు తొమ్మిదవ యక్షరముమీఁదను యతి గలది క్రౌంచపదవృత్త మనఁబడును.

---

1. వృత్తము. 2. క్రౌంచపదమునకు నేడవయక్షరము ప్రాసయతి మైత్రి కలిగియుండవలెనని లక్ష్యమువలనఁ దెలియుచున్నది. లక్షణమున నెందును జెప్పఁబడలేదు. 3. నంచిత. 4. పరిమిత.

ఉదా.	పంచశ = U I I = భ గణము	నభన = I I I = నగణము
	రాభాయం = U U U = మ ,,	ననయ = I I I = న ,,
	చితపు = I I U = స ,,	పరివృ = I I I = న ,,
	గ్యాభిమ = U I I = భ ,,	తమైనన్ = I U U = య ,,

'ప' యను మొదటియక్షరమునకు 'భ' యను పదునొక్కండవ యక్షరము 'ప' యను నిరువదియవయక్షరము యతులై యున్నవి. తక్కిన పాదము లిట్లూహ్యములు.

25. అభికృతి

సాధ్వీవృత్తము

నారదసనకసు•నందనవినుతస
•నాథ ! భ,న,జ,న,స • నా,భ గురుల్
చారుశిఖరియతి • శైలవిరమణము
•స్మాధరవిరతియు • సాధ్వి నగున్. 96

వి. భ, న, జ, న, స, న, న, భ, గ యను గణంబులం గల్గి ప్రతి యెనిమిదవయింటను యతి గలది సాధ్వీవృత్త మనఁబడును.

ఉదా.	నారద = U I I = భ గణము	థధన = I I I = న గణము
	సనక = I I I = న ,,	జనస = I I I = న ,,
	సునంద = I U I = జ ,,	నాథగు = U I I = భ ,,
	నవిను = I I I = న ,,	రుల్ = U = గ ,,
	తసనా = I I U = స ,,	

ఈపద్యంబున 'నా' యను మొదటియక్షరమునకు, ఎనిమిదవదగు 'నం' పదునైదవదగు 'నా' ఇరువదిరెండవదగు 'నా' అను నక్షరములు మూఁడును యతులై యున్నవి.

26. ఉత్కృతి

ప్రభువృత్తము

ప్రముదితగజబుధ•¹రసవిక్రమముల్
•రమణం గవివ•ర్యనుతంబును నై
క్రమమున న, న, నలు • రహి నైదు జకా
•²రములుం లగముం • బ్రభువృత్త మగున్. 97

వి. ప్రభువృత్తమునకు మూఁడు నగణములును వానివెంబడి నైదు జగణములును వానివెంబడి నొకలగమును నుండవలయును. తొమ్మిదియవ, పదునైదవ, ఇరువదొకటవ యక్షరములు యతిస్థానములు.

ఉదా. ప్రముది	= I I I = న గణము	1	రమణంగ	= I U I = జ గణము	3
తగజ	= I I I = న „	2	వివర్య	= I U I = జ „	4
బుధర	= I I I = న „	3	నుతంబు	= I U I = జ „	5
సవిక్ర	= I U I = జ „	1	నునై	= I U = లగము	
మముల్ర	= I U I = జ „	2			

ప్రథమాక్షరమగు 'ప్ర' లోని రేఫమునకును, 9-వ, 15-వ, 21-వ స్థానములలోని రేఫములకును యతిమైత్రి. ఇట్లే యితర పాదములు.

మలయజవృత్తము

నలినవిలోచన! • న,జ,న,స, నంబులు
• న,భ,న, గణంబులు • నట లగముం
కలసి గిరిత్రయ•మహితయతుల్ దగి
•మలయజవృత్తము • మహి వెలయున్. 98

---

1. రహివిక్రమముల్ - బ్రా. ము. పాఠము. ఇది పొరపాటు.
2. రములును గలముం - బ్రా. ము. పా. ఇది పొరపాటు. ప్రభువృత్తమునకుఁ బూర్వసులక్షణసారమునఁ దాత్పర్యమున 21-వ యతి వ్రాయలేదు.

వి. మంగళమహాశ్రీవృత్తమున నొక్కొక్క పాదమునకు న, జ, న,[?]న, న, న, భ, న, లగము లుండవలయును. ప్రతిపాదమునందు ఎనిమిదవ యొకటియు (అనగా ౮, ౧౫, ౨౨, వ యక్షరములలో) యతిస్థానము లని తెలియంగలదు.

ఉదా.				
నళిన	= I I I = న గణము	ధనగ	= I I I = న గణము
విలోచ	= I U I = జ ,,	ణంబులు	= U I I = భ ,,
నవవి	= I I I = న ,,	నటుల	= I I I = న ,,
నయనం	= I I U = స ,,	గమున్	= I U = లగము
బులున	= I I I = న ,,		

'న' యను ప్రథమగణాద్యక్షరమునకును, ఎనిమిదవ, పదునైదవ, యిరువదిరెండవ 'న' యను నక్షరములకును యతి.

మంగళమహాశ్రీవృత్తము

(భీమనఛందము)

శ్రీమహితలోకహిత • శిష్టజనసేవిత[1]వి
• శిష్టగుణ మంగళమహాశ్రీ
నామ మగు [2]నభ్యజ, సజనంబులకడన్ భ,జ,స
నంబులు గగంబులు చెలంగన్. ౬౯

వి. భ, జ, స, న, భ, జ, స, న, గగ అనుగణంబులం గూడి తొమ్మిద వదియు, దానికి తొమ్మిదవదియు నగునక్షరములు యతిగాఁ గలది మంగళమహాశ్రీవృత్త మనఁబడును.

ఉదా.				
శ్రీమహి	= U I I = భ గణము	విశేష	= I U I = జ గణము
తలోక	= I U I = జ ,,	గుణమం	= I I U = స ,,
హితశి	= I I U = స ,,	గళమ	= I I I = న ,,
ష్టజన	= I I I = న ,,	హాశ్రీ	= U U = గగము
సేవిత	= U I I = భ ,,		

1. విశేష. 2. నభ్యజసనంబులకడన్... చెలంగన్.

'శ్రీ' యను మొదటియక్షరమునకును 'శి' యనుతొమ్మిదవ యక్షరము నకును 'శి' యను పదునేడవయక్షరమునకును యతి చెప్పియున్నది.

ఉద్ధురమాలావృత్తములు

అవ. ఇరువదాఱింటి కెక్కువ యగువక్కరములు గలవృత్తములకు ఉద్ధురమాలావృత్తములని పేరు. ఇందు మూఁడు తెఱఁగులై యట్టి వృత్తములు గలవు. (1) లయగ్రాహి, లయవిభాతి — ప్రాసయతిమాత్రయుతములు. (2) లాక్షణి, రమణకము- సమవృత్తములకుబలె యతులు గలవి. (3) దండకము, ప్రాసము యతి లేనిది. (లయహారి త్రిభంగి యను రెండు వృత్తములు చెప్పఁ బడలేదు.)

లయగ్రాహి

(భీమనఛందము)

[1]ఇం బలరఁగా భజసనంబుల[2]తుదఁ భ,జ,స
నంబులు భకారము [3]నొండంబడ లయగ్రా
హిం బరఁగఁ జెప్పఁ గలశం బిడినయట్లు యగ
ణంబు కృతిమీఁద నమరుం బరహితార్థి! 100

వి. లయగ్రాహివృత్తమున కొక్కొక్కపాదమునను భ, జ, స, న, భ, జ, స, న, భ, య యనుగణంబు లుండవలయు. పాదపాదమునకుఁ దొమ్మిదవ యక్షరము, దానికిఁ దొమ్మిదవ యక్షరము, దానికిఁ దొమ్మిదవయక్షరము నిట్లు మూఁడుప్రాసయతులు గలవు.

ఉదా.	ఇంబల = U I I = భ గణము		సనంబు = I U I = జ గణము	
	రఁగాభ = I U I = జ ,,		లుభకా = I I U = స ,,	
	జసనం = I I U = స ,,		రమునొ = I I I = న ,,	
	బులతు = I I I = న ,,		డంబడ = U I I = భ ,,	
	దఁ భజ = U I I = భ ,,		లయగ్రా = I U U = య ,,	

1. ఇంబడరఁగా. 2. కడఁ. 3. నొడంబడి.

క్రింద గీతలు గీచిన 'స' 'నం' 'దం' అను నక్షరములకు ప్రక్క యక్షరములకుఁ బ్రాసయతి చెప్పఁబడియె. ప్రాసయతి యిట్టిదని ముందు వివరింపఁ బడును గాన నిందు వివరింపఁ బడదయ్యె. తక్కిన పాదము లిట్లూహ్యములు.

లయవిభాతి

(భీమనఛందము)

నసనన సనంబులును • నసనన సగంబులును
[1]నెసఁగఁ గృతిపాదముల • రసికతను జెప్పఁగ
[2]గుసుమశరసాయకవ • నసదృశ గుణాభినుత
వసలయవిభాతి యని • రసమసుకవీంద్రుల్. 101

వి. లయవిభాతివృత్తంబునకు న, స, న, న,స, నగణములును మరల నట్లే న, స, న, న, సగ అనుగణంబులును, పదియవయక్షరములమీఁదఁ బ్రాసయతియు నుండవలయును.

ఉదా.	నసన = I I I = న గణము	నెసఁగఁ	= I I I = న గణము
	ససనం = I I U = స ,,	గృతిపా	= I I U = స ,,
	బులును = I I I = న ,,	దముల	= I I I = న ,,
	నసన = I I I = న ,,	రసిక	= I I I = న ,,
	ససగం = I I U = స ,,	తను జెప్పఁగ	= I I U U = 'సగ'
	బులును = I I I = న ,,		యనుగణము

మొదటి 'న' వర్ణమునకును పదియవ 'న' వర్ణమునకును పందొమ్మిదవ 'సె' వర్ణమునకును, నిరువదియెనిమిదవ 'ర' వర్ణమునకును ప్రక్కనున్నయక్షరములకుఁ బ్రాసయతి.

లయగ్రాహిలయవిభాతులకు యతినిర్ణయమును జెప్పుచున్నాఁడు.

తే. తొమ్మిదింటను దొమ్మిది • తొమ్మిదింట
ధృతి లయగ్రాహికిని బ్రాసయతులు సెల్లుఁ

1. నొసఁగి కృతిపాదములు రసికముగఁ జెప్పన్ - ఛా. ము. సు. పా.
2. గుసుమశరసత్సుభగ యసదృశగుణా వినుతరస! - భీమన పా.

పదిటఁ బదిటను బదిటను ♦ ప్రాసయతులు
తగ లయవిభాతికిని జెల్లు ♦ దానవారి! 102

వి. లయగ్రాహికిఁ దొమ్మిదవ యక్షరముమీఁదను, మరల దానికిఁ దొమ్మిదవయక్షరముమీఁదను, మరల దానికిఁ దొమ్మిదవ యక్షరముమీఁదను ప్రాసయతి చెల్లును. అట్లే లయవిభాతికిఁ బదియవ యక్షరముమీఁదను, దానికిఁ బదియవయక్షరముమీఁదను, మరల దానికిఁ బదియవ యక్షరముమీఁదను ప్రాసయతి చెల్లును.

"అనన్తరాక్షరః ప్రాసః" అని యథర్వణాచార్యులవారు చెప్పిన చొప్పున నియమిత మయినయతివర్ణమునకు రెండవవర్ణము ప్రాస మని తెలియవలయును. లయగ్రాహికిఁ దొమ్మిదవ యక్షరము యతి గనుక పదియవ యక్షరము ప్రాసము. లయవిభాతికిఁ బదియవయక్షరము యతి గనుక పదు నొకొండవ యక్షరము ప్రాస మగును. కాన ప్రాసలక్షణంబులం దెలిసి ప్రయోగింపవలయును.

లాక్షణీవృత్తము

పక్షివిరమణము భ,న,న,న,న, ములును
♦భాసుర భ,న,న, స లెనసినచో
లాక్షణి యనఁదగు నతులితమదనవి
♦లాసలలితగుణగణజలధీ! 103

వి. భ, న, న, న, న, భ, న, న, స అను గణములును, పదునైదింట యతియుఁ గలిగినది లాక్షణీవృత్త మనఁబడును.

ఉదా.

	పక్షివి = U I I = భ గణము	భాసుర = U I I = భ గణము
	రమణ = I I I = న ,,	భవన = I I I = న ,,
	ముభన = I I I = న ,,	సలెన = I I I = న ,,
	ననన = I I I = న ,,	సినచో = I I U = స ,,
	ములును = I I I = న ,,	

మొదటి 'బ' యను నక్షరమునకును పదునాఱవది యగు 'భా' యను నక్షరమునకును యతి.

రమణకవృత్తము[1]

మనసిజజనక ! సుమదరిపుగజహరి !
సమద,గజ,వసువిరమణములతో
నన,న,న,న,న,న,న,న,లగము లెనయఁగ
జనవరనుత ! రమణక మమరున్. — 104

వి. రమణకవృత్తమున నొక్కొక్క పాదమునకుఁ దొమ్మిది నగణము లును దానిపై నొక్క లగమును నుండును. తొమ్మిదవ పదునేడవ ఇరువదయిదవ యక్షరములు యతిస్థానములు.

ఉదా.

మనసి = III = న గణము	రిమద = III = న గణము
జజన = III = ,,	గజవ = III = ,,
కసుమ = III = ,,	సువిర = III = ,,
దరిపు = III = ,,	మణము = III = ,,
గజహ = III = ,,	లతో = I U = లగము

ఇట మొదటి 'మ' యను వర్ణమునకును దొమ్మిదవ యక్షరము 'మ' వర్ణమునకును బదునేడవయక్షరము 'మ' వర్ణమునకును నిరువదయైదవ యక్షరము 'మ' వర్ణమునకును యతి కూర్పును. ఇట్లు తక్కినమూఁడు పాదములు నూహ్యములు.

---

1. రమణకమునకు మద-గజ-వసు విరమణములు లక్షణమున నుక్తము. పూర్వసులక్షణసారవ్యాఖ్యాత తొమ్మిదవ పదునేడవ యతి ద్వయము మాత్రము చెప్పె.

దండకము

(భీమనఛందము)

అమరంగ సనహాంబులం దాదిగా నొండెఁ, గాదేని నాదిన్
దకారంబుగా నొండె, లోనం దకారమ్ము లిమ్మై గకారావసానం
బుగాఁ జెప్పినన్ దండకం బండ్రు [1]దీనం గవుల్. 105

వి. దండకమునకు సనహాగణములలో నొకటినో యన్నింటినో యాది యందు నిల్పిన తరువాత తగణములు వ్రాయుచు గుర్వవసానముగాఁ జెప్పిన దండకవృత్త మగును. లేదా తగణములతోడనే యాదినుండి కడవఱకు నిల్పి గకారావసానముగాఁ జెప్పవచ్చు. యతిప్రాసములు లేవు. ఐచ్ఛికముగా శబ్దాలంకారప్రాసములు గూర్చుట కలదు.

ఉదా. అమరం	= I I U	= స గణము	కారమ్ము	= U U I	= త గణము
గనహ	= I I I	= న ,,	లిమ్మైగ	= U U I	= త ,,
హాంబు	= U I	= గలము(హా)	కారావ	= U U I	= త ,,
లందాది	= U U I	= త గణము	సానంబు	= U U I	= త ,,
గానొండెఁ	= U U I	= త ,,	గాఁ జెప్పి	· U U I	= త ,,
గాదేని	= U U I	= త ,,	నన్ దండ	= U U I	= త ,,
నాదిన్ ద	= U U I	= త ,,	కంబండ్రు	= U U I	= త ,,
కారంబు	= U U I	= త ,,	దీనింగ	= U U I	= త ,,
గానొండె	= U U I	= త ,,	వుల్	= U	= గ ,,
లోనంద	= U U I	= త ,,			

1. దండకమునకు నేకగురు వంతమం దుండవలెనని లక్షణము. ప్రా. ము. సులక్షణసారములో 'దీనిం గవీంద్రుల్' అని యున్నది. ఇది పొరపాటు. భీమనఛందమున 'దీనిం గవీంద్రుల్ జగద్గీతకీర్తీ......వణిగ్వంశమాడామణీ...రేచనాకావ్యసంసూచనా.' అని యున్నది. ఈసంబోధనలం మాని యున్నందున 'దీనిం గవుల్' అని సవరింపవలసి వచ్చె.

5. యతిప్రకరణము

యతి పర్యాయపదంబులు

(భీమనఛందము)

క. విశ్రాంతి విరతి విశ్రమ
విశ్రామ విరామ విరమ • విరమణము లనఁగ
విశ్రుత మగు యతి కృతి నధి
కశ్రావ్యంబై బెడంగు•గా నిడవలయున్. 106

వి. విశ్రాంతి, విరతి, విశ్రమము, విశ్రామము, విరామము, విరమము, విరమణము-ఈ యేడును యతికిఁ బేర్లు. యతికి వడి యనియుం బేరు గలదు.

యతినిర్వచనము

(భీమనఛందము)

క. *చరణాద్యక్షరమే [1]యతి
చరణంబు ద్వితీయవర్ణ•సమితియె ప్రాసం
బరయఁగఁ బ్రాసం బొక్కటి
చరణంబుల వళ్లు వేఱె • జగతిం జెల్లున్. 107

వి. ప్రతిచరణాద్యక్షరము యతి (వడి) యనఁబడును. ఆద్యక్షరమునకుఁ బాదమధ్యమందలి నిర్ణీతస్థానాక్షరమునకు సంబంధమును గల్పించుట యతిమైత్రి యగును. ఆయా చరణమునకుఁ బ్రత్యేకయతు లుండును. తరువాతఁ జెప్పఁబోవు ప్రాసమును గూర్చి యిందే తెల్పుచున్నాఁడు. ప్రాసము ద్వితీయాక్షరము. అన్ని చరణంబులను బ్రాసవర్ణ మొక్కటియై యుండవలయు.

యత్యక్షరమైత్రి

సీ. తూఁకును కఖగఘల్, • చఛజఝల్ శషసలు,
అయహల కెల్లఁ గి•య్యలు ఘటించుఁ,

---

1. వడి.

గీ. త్రింపఁ గ్రారయు • గిలకయు రేఫకు,
నావడి సెల్లును • [1]ణనల కెల్ల,
మావడి సెల్లును • [2]మాకునుం బొలకుఁ,
దావడి సెల్లును • తథదధలకుఁ,
బోలింప పుఫుబుభుల్ • మూలకు విలసిల్లు,
లావడి సెల్లును • రళల కెల్లఁ,
తే. దలఁపఁ దలకట్ల కైత్వ మౌత్వమును దీర్ఘ,
మిత్వ మేత్వంబు వట్రువ • లేకసరణిఁ,

	యత్యక్షరములు.		వేనికి మిత్రములు.
1.	...క ఖ గ ఘ ...చ ఛ జ ఝ ...శ ష స	...	క్ష
2.	... ఙ ...	...	అ, య, హ
3.	... ృ ...	...	ర
4.	... [illegible] ...	...	ణ, న
5.	... [illegible] ...	...	మ, ంప, ంఫ, ంబ, ంభ
6.	... [illegible] ...	...	త, థ, ద, ధ
7.	... పు, ఫు, బు, భు	...	ము
8.	... [illegible] ...	...	ర, ఱ, ల
9.	... ఆ, ఐ, ఔ	...	అ
10.	... ఎ, ఏ, ఋ, ౠ	...	ఇ
11.	... ఒ, ఓ, ఊ	...	ఉ

1. ణనలకెల్ల. పూ. పా. 2. మాకును బొలకు-పూ. పా. ప, ఫ, బ, భ, లు పూర్ణబిందు పూర్వకము లయినఁ గాని మకారముతోఁ జెల్లవు.

గ్రామ్యమునకుఁ జెల్లు నొత్వంబు • లిమ్ముగాను,
యతుల కివి లక్షణములు పద్మాయతాక్ష ! 108

*యతి భేదంబులు

సీ. *స్వర, సరసస్వర విరతులు, లుప్తవి
సర్గకస్వర, రివిక్రాంతి, ఋవళి,
వృద్ధి, ఋ, వర్గముల్, బిందువు, జ్ఞా, పోల్కి,
యవల జక్కటియు, మా,యా వళులును,
భిన్న, మభిన్న, మభేద, మెక్కటియును,
సరస, సంయుక్తముల్, మరి వికల్ప,
మనునాసికవికల్పమును, తా,యుభయ, శకం
ధ్వాదులు, ప్రాది, నిత్యసమసనము,
తే. నెగడు నాదేశ, దేశీయ, నిత్య, ప్రభు, వి
భాగ, కాకు, ప్లుతా, ఖండ, ప్రాసయతులు
పరఁగు సౌభాగ్య మెనసి ముప్పదియు నేడు
వళులు ప్రాజ్ఞమతంబున జలధిశయన ! 109

* ఇది క్రొత్తగాఁ జేర్పఁబడ్డది. మూలములోని 'సరసంపు యతి యగును' అనుపద్య మనుక్రమణికాన్యమై యున్నది. అందుఁ జెప్పఁబడని కొన్నిటి యతు లధికముగాఁ బూర్వముద్రిత సులక్షణసారమున నడుమ నడుమఁ గానవచ్చెడు. మూలములో యకారవర్గ యతులు రెండు గలవు. అవి యగ్రామ్యము లగుటచే నీపద్యమందుఁ జేర్పలేదు. మూలములోని పద్యము ఖండితము తరువాత వ్రాయఁబడుచున్నది.

౭. ముప్పదేడు యతు లెవ్వి యనఁగా :—

1. స్వరయతి	20. సంయుక్తయతి
2. సరసస్వరయతి	21. వికల్పయతి
3. లుప్తవిసర్గకస్వరయతి	22. అనునాసికవికల్పయతి
4. ఋవడి	23. ఊావడి
5. ౠవడి	24. ఉభయయతి
6. వృద్ధియతి	25. శకంధ్వాదియతి
7. ఌవడి	26. ప్రాదియతి
8. వర్గయతి	27. నిత్యసమాసయతి
9. బిందుయతి	28. ఆదేశయతి
10. ఞావడి	29 దేశియవళి
11. పోలికవడి	30. నిత్యయతి
12. చక్కటియతి	31. ప్రభుయతి
13. మావడి	32. విభాగయతి
14. యావడి	33. కాకువడి
15. భిన్నయతి	34. ప్లుతయతి
16. అభిన్నయతి	35. అఖండవడి
17. అభేదయతి	36. సౌభాగ్యయతి[1]
18. ఎక్కటియతి	37. ప్రాసయతి
19. సరసయతి	

౮౭. మూలములో నున్నయతిభేదపద్యము వ్రాయఁబడుచున్నది.

[2](లక్షణచూడామణి)

సీ. సరసంపుయతియును, • సంయుక్తయతి, వర్గ,
గరిమ దేశీయ, మొక్కటియుఁ, బోల్కి,

1. పద్యమున ప్రాసయతి తర్వాత సౌభాగ్యయతి కలదు. పద్యమునఁ గుదురుటకై యట్లు రచితము. 2. ఈ లక్షణచూడామణి యేదో తెలియరాదు. రంగరాట్ఛందమునకు లక్షణచూడామణి యని నామాంతరము. అందిది కానరాదు.

చక్కటియతి, యనుస్వారయతి, స్వరయతి,
యావడి, ఋవ్వడి, మావడియును,
ప్రభు, విభాగంబు, సౌభాగ్యంబు, ప్రాసంబు,
భిన్నంబు, ప్రాది, యభిన్నవిరతి,
వెలయు నభేద్యంబు, వృద్ధి, నిత్యసమాస,
ప్లుతయతు, లాదేశయతి వికల్ప,

తే. కాకువులు. రివ్వడియును, సఖండవిరతి,
యుభయయతి, య, శవర్గాదు లొనవు మెఱసి
కృతుల ముప్పదియొక్కట యతులు దనరు
సత్కవులసమ్మతంబున జలధిశయన! 110

వ. *[1] మఱియు జ్ఞా, సరసస్వర, లుప్తవిసర్గకస్వర, నిత్యా, నునా
సికవికల్ప, ఋకార, పరరూప, తావదు లనునెన్మిదియునుం
గలసి ముప్పదితొమ్మిది యతులు మహాకవుల మతంబునఁ
గలవు. వాని లక్షణలక్ష్యంబులు వివరించెద. 111

వి. ఈ క్రింది పట్టికలోఁ బాఠకుల సౌకర్యార్థము పూర్వపద్యములోని యతి నామానుక్రమణికం బట్టి ప్రక్కలందు నంకములు చేర్పఁబడుచున్నవి.

1. సరసయతి (19)
2. సంయుక్తయతి (20)
3. వర్గయతి (8)
4. దేశియయతి (29)
5. ఎక్కటియతి (18)
6. పోలికయతి (11)
7. చక్కటియతి (12)
8. అనుస్వారయతి (9)
9. స్వరయతి (1)
10. యావడి (14)
11. ఋవ్వడి (5)
12. మావడి (13)
13. ప్రభుయతి (31)
14. విభాగయతి (32)

---

1. ఈవచనము క్రొత్తగాఁ జేర్పఁబడెను.

15. సౌభాగ్యయతి (36)	28. అఖండయతి (34)
16. ప్రాసయతి (37)	29. ఉభయయతి (24)
17. భిన్నయతి (15)	30. యవర్గయతి[1]
18. ప్రాదియతి(26)	31. శవర్గయతి[2]
19. అభిన్నయతి (16)	32. క్షావడి (10)
20. అభేదయతి (17)	33. పరసస్వరయతి (2)
21. వృద్ధియతి (6)	34. లుప్తవిసర్గకస్వరయతి (8)
22. నిత్యసమాసయతి (27)	35. నిత్యయతి (30)
23. ప్లుతయతి (34)	36. అనునాసికవికల్పయతి (22)
24. ఆదేశయతి (28)	37. ఋకారయతి (7)
25. వికల్పయతి (21)	38. పరరూపయతి (25)
26. కాకువడి (33)	39. ఊవడి (23)
27. రివ్వడి (4)	

అవి ప్రతియతి లక్షణలక్ష్యము లీక్రింద వ్రాయఁబడుచున్నవి. మొదటి యేడు స్వరయతులు. తరువాత నిర్వదిమూఁడువఱకు హల్యతులు. ఇరువదినాలుగునుండి ముప్పదియాఱువఱకుఁ గలవి యుభయయతులు (సంధి విడఁదీసి యచ్చునకుఁగాని, విడఁదీయక హల్లునకుఁగాని యతిమైత్రి ఘటింప నగునవి యుభయయతులు). తరువాతిది ప్రాసయతి.

1. స్వరయతి

(భీమనఛందము)

క. అ ఆ ఐ ఔ లకు మఱి
ఇ ఈ లు ఋకారసహితంబె ఏ లకు నా
ఉ ఊ ల్వమలో నొడఁబడ
ఒ ఓ లకు వళ్లగు నయోన్నతచరితా! 112

1, 2-యవర్గ శవర్గ యతులు గ్రాహ్యములు గావు గాఁక బరిత్యక్తములు. ఇవి యగ్రాహ్యయతులక్రింద వ్రాయఁబడును.

వి. అచ్చులకు యతిమైత్రి యిందుఁ జెప్పఁబడుచున్నది.

1. అ, ఆ, ఐ, ఔ—వీనిలో నొకదానికొక్కటి యతి చెల్లును.
2. ఇ, ఈ, ఋ, ఎ, ఏ—వీనిలో నొకదానికొక్కటి మిత్రములగును.
3. ఉ, ఊ, ఒ, ఓ—వీనిలో నొకదానితో నొక్కటి యతి యగును.

2. సరసస్వరయతి [1]

క. ఇరుగడల హల్లు నొందిన
నొరవుగ నొకచోటఁ బొందియున్నను స్వరమౌ
విరసముగ నచ్చు లున్నను
సరసవిరామం బటండ్రు • జలరుహనాభా! 113

వి. పాదాదియందును, యతిస్థానంబునందునుంగాని, లేక వీనిలో నొక చోటఁగాని హల్లుమీఁద నానియున్న యచ్చు సంధివేళలందు మఱొండు స్వరముగా మాఱిపోయినను యతిమైత్రిని జెందును అని భావము. దీనికి స్వర ప్రధానవళు లని నామాంతరము గలదు.

*(అనంతుని-ఛందము)[2]

ఆ. ప్రాది నిత్యసమాసశబ్దములు గాక
వెఱపదంబులపై నచ్చు • చెరసినప్పు
[3]డన్నియును స్వరయతు లగు • సాంబగురుఁడ!
[4]యింద్రుఁ డమరాన్వయాబ్ధిపూర్ణేందుఁ డనఁగ. 114

---

1. సర్వప్రధానవడి యని యప్పకవీయము. 2. కవిరాక్షసచ్ఛందము లోనిదిగా రంగకవి వ్రాసియున్నాఁడు. కాని యది యనంతునిఛందమున నున్నది. 3. అన్నియును సరసస్వరాఖ్యలఁ దనరుచు, 'అన్ని సరసస్వరయతులౌ సాంబగురుఁడ - అని మార్చుకొన్న నిందుఁ జొరఁగియుండును. అనంతుఁడు దీనిని స్వరయతి క్రిందనే చెప్పినాఁడు. 4. క్రిందుఁ దమరా-అనంతుని పా.

వి. ప్రాదియతియు, నిత్యసమాసయతియు ముందుఁ జెప్పఁబోవు చున్నాఁడు గాన నిట్టి సమాసంబులందుఁ దక్క దక్కినచోటఁ బాదాది యందున్న యచ్చు విశ్రమస్థానంబుననున్న యచ్చు సంధివలన వచ్చినను దనకు మిత్రమయ్యేని యతి చెప్పవచ్చును.

ఇప్పద్యంబున నాలవపాదమునందు 'పూర్ణ+ఇందు' అను రెండు పదం బులను 'అద్గుణః' యను సంస్కృతసంధిచే ఏకారము రాఁగా 'పూర్ణేందు' అని యాయెను. పాదాదియందున్న 'ఇ' కారమునకు 'పూర్ణేందు' అనుచో సంధి వశంబున వచ్చిన ఏకారము 'ఇత్వమేత్వంబు వట్రువ రేకసరణి' యను లక్ష ణముచే మిత్రమై యతి యొప్పియున్నది యని యెఱుంగవలయును.

3. లుప్తవిసర్గకస్వరయతి

(అనంతుని ఛందము)[1]

తే. స్వరము తుదనుండి లుప్తవిసర్గకోత్వ
మైన స్వరవిరామంబు దాసోఽహ మనఁగ
నచ్యుతాశ్రితు లుర్వి సాన్వోఽన్యమిత్రు
[2]లన ముకుందుండు విమలయశోర్థి యనఁగ. 115

వి. సంస్కృతసంధులలో విసర్గసంధిప్రకరణంబున నొక సంధి చెప్పఁ బడియున్నది—'దాసః+అహమ్' అనుచో 'విసర్జనీయస్య సః' అనుసూత్రం బుచే విసర్గకు సకారము రాఁగా, దాసస్+అహమ్ అని యయినది. 'ససజు షోరుః' అనుసూత్రముచే సకారమునకు రేఫమురాఁగా, దాసర్+అహమ్ అని రాఁగా, 'అతోరోరప్లుతాదప్లుతే' అను సూత్రముచే రేఫకు ఉకారమురాఁగా, దాస ఉ+అహమ్ అని యేర్పడఁగా, 'అద్గుణః' అను సూత్రముచే సకారము

1. సన్నయ లక్షణసారములోనిదని కొంత పాఠభేదముతో రంగకవి ప్రాసి. (చూ. 89 పు.) 2. లనఁగ నమ్ముకుందుండు యశోర్థి యనఁగ - అనంతుని ఛం.

కైని అకారమునకు ఉకారమునకు ఓకారమువచ్చి, దాసో+అహమ్ అని రూపము సిద్ధించఁగా, 'ఏఙః పదాన్తాదతి' యనుసూత్రముచే పూర్వరూపము వచ్చుటచేఁ దాసోఽహమ్ అని రూపంబయ్యె. 'అహమ్' అనుదానిలోని 'అ' కారము ఓకారములోఁ జేరిపోయెను. ఇట్లే అన్యోన్యము యశోఽర్థి యను పదములును సిద్ధించినవి.

1. దాసః+అహమ్=దాసోఽహం
2. అన్యః+అన్యంబు = అన్యోన్యంబు
3. యశః+అర్థి = యశోఽర్థి

పైయూఁటియందు నుండుఅకారము ఓకారములోఁ జేరి మడిఁగి యున్నది. అట్లు మడిఁగియున్నను అ, ఆ, ఐ, ఔలు మిత్రంబు లని చెప్పఁబడియున్నందున రెండవపాదము మొదటనున్న ఐకారములో దాసోఽహమనుచో ఓకారములో మడిఁగియున్న అకారము మిత్రత్వంబు నొంది యతియై యొప్పినది. ఇట్లే మూఁడవపాదంబున అకారమునకు అన్యోన్య యనుచోట నున్న అకారమును, నాలవపాదమున అకారమునకు 'యశోఽర్థి' యనుచో నున్న అకారమును మిత్రంబులయి యతులయి యొప్పుచున్నవి.

4. రివడి

(అనంతునిఛందము)

క. [1]విలసదృకారమ్మును మఱి
రిలవి విరమ మొందు శౌరి • ఋషులకు శశ్వ

---

1. రివడి పద్యమున ననేకపాఠాంతరములు గలవు. శశ్వత్ప్రులఘుఁ దనఁగ నిప్పులుగులు తలఁపఁగ రీఠోడివిరతి దలఁకొనువపుడుగ్ - (యులక్షణ సారము.) విలసద్రికారమును వట్రిల విరమణ మొందు గౌరి (అనంతునిఛందము-పూ. ము.) వట్రిల రీవిరమంబు-అనియుఁ బాఠముగలదు. ఈపాఠములన్నింటికి - రి - ఋలు చెల్లుననియే తాత్పర్యము. అనంతునిఛందము ద్వితీయ ముద్రణమున నీక్రిందిరీతి నున్నది. "విలసదృకారమ్మును వట్రులం విరమణ మొందు గౌరి ఋషులకు" ఇది రు-ఋ లకు యతిమైత్రి చెప్పుచున్నది.

త్సులభుఁ డనఁగ ఈ ఏలకుఁ
దలఁపఁగ రీతోడి విరతి • దలకొన దెంచున్. 116

వి. ఇకారయుక్త రేఫమునకును ఋకారమునకును యతి చెల్లుట రివడి యనంబడును. రి-రీ-రె-రే లకు ఋ చెల్లుననియుఁ జెఱుంగునది. పై పద్యమున రెండవపాదమున రి-ఋలకు యతి ఘటింపఁబడియె.

5. ఋవళి

(అనంతుని-ఛందము)

తే. శ్రుతిఋకారస్వరూపమై • యతులు పరఁగు
ఋగ్యజుస్సామవినుతుండు • కృష్ణుఁ డనఁగ
వృష్ణికులజుండు కరుణాసమృద్ధుఁ డనఁగ
హేమపీతాంబరుఁడు దేవవృషభుఁ డనఁగ. 117

వి. కేవలఋకార, ౠకారంబులు కకారము మొదలగు హల్లులతోఁ జేరిన వట్రువసుడు అన్నింటికిని జెల్లును. ఇ, ఈ, ఋ, ౠ, ఎ, ఏ యను నీయచ్చులతోఁ గూడిన హకార యకారములు వట్రువసుడితో మైత్రి నొందును.

ఈ పద్యమున రెండవపాదంబున ఋకారమునకును కకారముమీఁది వట్రువసుడికిని యతి చెప్పఁబడెను. మూఁడవపాదమున వకారముమీఁద నున్న వట్రువసుడికిని మకారముమీఁది వట్రువసుడికిని యతి చెప్పఁబడియె. నాలవ పాదమునందు 'హే' యనుచోట హకారముమీఁద నున్న 'ఏ' కారమునకును 'వృషభ' యనుచోట నున్న వకారముమీఁది వట్రువసుడితో యతి చెల్లెను. ఈ ఋవళికే ఋత్వసంబంధవళి యనియుఁ జెప్పుదురు.

దీని కుదాహరణము

(దశకుమారచరిత్రము)

ఆ. ఋషులు సంతసిల్లఁ • గృతముఖ్యు లరుదంద
దితిజతతికి నెల్ల • ధృతి గలంగఁ
దృణముమాడ్కి దాన•వేంద్రుని దునుమాడి
జయము నొందు వేగ • జగదధీశ! 118

వి. పైపద్యంబున మొదటిపాదము మొదటనుండు ఋకారమునకును యతిస్థానంబునందున్న గకారముమీఁది వట్రువసుడికిని, ద్వితీయపాదాది యందున్న దకారముమీఁది ఇకారమునకును విశ్రమస్థానంబునందున్న ధకారముమీఁది వట్రువసుడికిని, మూఁడవపాదము మొదటనున్న దకారముమీఁది వట్రువసుడికిని విశ్రమస్థానంబున నున్న వకారముమీఁది ఏకారమునకును యతి చెల్లినది యని తెలియఁగవలయును.

6. వృద్ధియతి

(కావ్యాలంకారచూడామణి)

క. [1]ఏకైకము సోదరనా
కౌకసు లసుశబ్దములకు • నచ్చటివడిగా
నైకారౌకారంబులు
గైకొనఁ జను వృద్ధివళ్లు • కవు లాదఁబడఁగన్. 119

వి. సంస్కృతమునందు అకార ఆకారములకు 'ఏ' 'ఓ' లు పరంబులగు నప్పుడు క్రమంబుగా వానికి ఐకార, ఔకారములు ఆదేశము లగును. అట్లు

1. ఏకైకము సోదరనా, కౌకులు దనుశబ్దములకు నెగి చేలోత్వా ము వళులుగఁ గొందఱు, కైకొందురు వృద్ధివళులు కవు లాదఁబడికొన్.

(కా. చూడామణి పాఠము.)

ఆదేశముగా వచ్చిన ఐకార, ఔకారములు వరుసగా ఏకారాదులకును. ఓకారము మొదలగువానికిని మిత్రము లగును. ఏక+ఏక = ఏకైక, నాక+ఓకసులు - నాకౌకసులు అని వృద్ధిసంధి వచ్చెను. పైపద్యము రెండవపాదమున వృద్ధిసంధివశమున వచ్చిన ఔకారమునకు ఆకారము యతి చెల్లినదని తెలియఁగునది. ఆదేశముగా వచ్చిన ఔకారమునకే కాక తత్పూర్వమున్న ఓకారమునకును యతిమైత్రి ఘటింపవచ్చును. దాని క్రింది యుదాహరణ మొసఁగఁబడుచున్నది.

(భాస్కర రామాయణము)

శా. నీకంఠార్పితకాలపాశము శిరోనిర్ఘాతపాతంబు లం
కౌకస్సన్నుతకాలరాత్రి గళబంధోదగ్రకాలాహిఁ గ
న్యాకారాగతమృత్యువుర్వి జనకకన్య న్వేగ నిప్పించి లో
కైకత్రాణుని రామునిం గనుము నీకీబుద్ధి గాకుంపినన్. 120

వి. పైపద్యము రెండవపాదంబున 'లంకా+ఓకస్' అనియుండ సంధివశంబున ఔకారంబు వచ్చినను మున్నున్న ప్రకృతిస్వరూపమైన ఓకారమునకును, యతిస్థానమందు 'బద్ధ+ఉదగ్ర' యని యుండఁగా సంధివశంబున ఓకారంబు వచ్చినను మొదటనున్న ఉకారమునకును యతి చెల్లినది యని లక్ష్యము చూపంబడెను. ఇట్లే 'లోకైక' యనుచోట ఐకారమునకును విశ్రమస్థానమందున్న ఆకారమునకును యతి చెల్లునని యెఱుంగునది.

7. ఋకారయతి

(అనంతుని-ఛందము)

తే॥ [1]మును ఋకార మీవలతో • నొనరినట్లు
చేర దొకట యణాదేశ • కారణమున

1. మును ఋకారము కలిమితో నొనరినట్లు, చేర దొకట యణాదేశ కారణమున, ఘనరకారమున స్వరాకారవిరతి, క్షప్తిలేదు గాని గుణావళుల కనంగ. ఇది సులక్షణసార పూర్వపాఠము. ఇందుఁ దప్పులు మెండు. ఋ-కు మైత్రి చెప్పఁబడియున్నది.

ఘనలకారంబ యగును ౡకారవిరతి
క్లృప్తిలేదు శౌరి గుణావళికి ననంగ. 121

వి. ఋకారము ఇత్వ ఏత్వయుతరేఫముతో యతిమైత్రి నందినట్లు ౡకారము ఇత్యాదివిశిష్ట లకార ళకారములతో యతిమైత్రి నందును. ఇచట నాలవపాదమున 'ౡ-ళి' యతిమైత్రి నందెను.

8. వర్గయతి

(భీమనఛందము)

క. నిక్కువ మయ్యెడ [1]వర్గుల
యక్కరములవల్లు నడుమనగు ఙ ఞ ణ న మల్
దక్కఁ బెఱ నాలుగింటఁ
దిక్కరిసన్నిభుఁడ! రేచ! ధీజనవినుతా! 122

వి. వర్గము లైదు.

1	క ఖ గ ఘ	ఙ
2	చ ఛ జ ఝ	ఞ
3	ట ఠ డ ఢ	ణ
4	త థ ద ధ	న
5	ప ఫ బ భ	మ

ఈయైదు వర్గంబులలో నొక్కొక్క వర్గమునందు కడపటి యక్కరములు దక్కఁ దక్కినవి తమలోఁదాము మిత్రములై యతియం దొప్పును. క ఖ గ ఘ— ఇవి యొక్కటితో నొక్కటి యతిమైత్రి గలవి. ఇట్లు చ ఛ జ ఝ లును; ట, ఠ, డ, ఢ, లును; త, థ, ద, ధ, లును; ప, ఫ, బ, భ, లును. అయ్యాయి వర్గంబులలో నొండొంటికి మిత్రములై యొప్పుయతి వర్గయతి యనఁబడును.

దీని యుదాహరణము— కందపద్యము నాలవపాదమున 'ది' 'ధీ' యని ద, ధ, లకు యతి చెప్పఁబడియె. ఇదియే వర్గయతి యనఁబడును.

1. వర్గపు టక్కరముల వల్లు నిలుచునగు......నాలుగింటికి.

౯. బిందుయతి (అనుస్వారయతి)

(భీమనఛందము)

క. [1]పంచకవర్గాక్షరములు
పంచమవర్ణములఁ గూడి • పరఁగఁగ నిలుచున్
వంచింపక పెఱ నాలుగు
నంచితముగఁ బిఱుఁద సున్న • లంటినచోటన్. 123

వి. సున్న ముందుగాఁగల కవర్గమందలి మొదటి నాలుగక్షరములు ఙకారమునకును, అట్లె సున్న ముందుగాఁ గలచవర్గములోని మొదటి నాలుగక్షరములు ఞకారమునకును, అట్లే టవర్గములో మొదటి నాలుగక్షరములకు 'ణ' కారమునకును, తవర్గములోని మొదటినాలుగింటికి 'న' కారమునకును, పవర్గములోని మొదటి నాలుగింటికి 'మ' కారమునకును యతిమైత్రి యొప్పును. ఇది యొ బిందుయతి (అనుస్వారయతి) యనఁబడు.

ఇందు కుదాహరణము

షట్పాదగీతి

(భీమనఛందము)

ఙాకు వడి సెల్లు రత్నకం•కణ మనంగ
ఞాకు వడి సెల్లు బర్హి పిం•ఛం బనంగ
ణాకు వడి సెల్లుఁ గనకమం•టప మనంగ
నాకు వడి సెల్లు దివ్యగం•ధం బనంగ
మాకు వడి సెల్లు విచిత్రశం•బరుఁ డనంగ
[2]జరుగు నిబ్భంగిఁ దగ ననుః•స్వారయతులు. 124

---

1. పంచమవర్గాక్షర - ప్రా. సు-సా. పంచమ-ఐదవ యని యర్థము. ఐదువర్గము లనవలె. పంచక అనుపాఠము భీమనఛందమునఁ గలదు. వంచింపఁగ-ప్రా. సు. సా. 2. ఈ పాదము కవిజనాశ్రయమున లేదు. పంచపాదగీతిగా నున్నది. (చూ: సంజ్ఞాధికారము).

1. ఙా ... ంక | ఈరీతిగా వర్గపంచమాక్షరములకును
2. ఞా ... ంఛ మున్నవుందుగల యాయా వర్గములలోని
3. ణా ... ంట | తక్కిన యక్షరములకును యతి చెల్లుఁ.
4. నా ... ంద | బడియెం.
5. మా ... ంబ

10. జ్ఞావడి

(అనంతునిఛందము)

గీ. అప్రసిద్ధము జ ఞ లు [1]శబ్దాదియందు
ఞా జ సంయుక్తి తద్భవవ్యాజమునను
నణలతోఁ బొందు విరతి యాజ్ఞప్తి యనఁగ
జలరుహోదరాశ్రితులును సుజ్ఞాను లనఁగ. 125

వి. కవర్గపంచమాక్షరమైన ఙకారమును, చవర్గపంచమాక్షరం బయిన ఞకారంబును నొకపదముయొక్క మొదట లేవు. జకారముక్రింద ఞావత్తు చేర్చిన సంస్కృతపదమునందున్న జ్ఞకారమునకు తద్భవమునందు 'న' 'ణ' కారములు వచ్చును. అట్టి నకారణకారములకును జ్ఞకారమునకును యతి చెల్లునని తెలియంగవలయు.

నణలతో ననుచోట 'న' కారంబునకును విజ్ఞప్తియనుచో 'జ్ఞ' కారమునకును యతి చెల్లెను. తద్భవపదములఁ జెప్పుచున్నాడు.

(అనంతునిఛందము)

ఆ. యజ్ఞమునకు జన్న మాజ్ఞప్తి కానతి
యాజ్ఞ కాన సంజ్ఞ సన్న

1. శబ్దాదులందు...జలరుహోదరాశ్రితులు సుజ్ఞాను లనఁగ - అనంతుని పా.

విన్నపంబు నగును • విజ్ఞాపనమునకు
జ్ఞాకుఁ దద్భవంబు • [1]నా ధరిత్రి. 126

ప్రకృతి.	తద్భవము.	ప్రకృతి.	తద్భవము.
యజ్ఞము	జన్నము	ఆజ్ఞ	ఆన
ఆజ్ఞప్తి	ఆనతి	సంజ్ఞ	సన్న
		విజ్ఞాపనము	విన్నపము

ఇట్లు పైసంస్కృతపదములలోని 'జ్ఞ' కారమునకు బదులు 'న' కారము వచ్చినది. పైపద్యము నాలవపాదమున 'జ్ఞా'కును 'నా'కును యతి చెప్పఁబడెను.

[2]నైషధము

ఉ. శ్రీలలనాతమూభవవి• శేషజగన్మయమూల మన్మథా
జ్ఞాలతికాలవాల రతి•నాథమరాళ మదాంధగంధశుం—127

వి. ఈపద్యమున రెండవపాదంబున 'జ్ఞా'కును 'నా'కును యతి చెప్పఁబడెను.

11. పోలికవడి

[3](భీమన-ఛందము)

క. [4]పోలుక్, పు ఫు బు భులకు మూ
పోలికవడి శీల ముల్ల•మున కైన యనఁగా
శీలం బుల్లం బనఁగా
భూలోకం బమరలోక•మున కైన యనఁగన్. 128

---

1. నాఁ దనర్చు. 2. నైషధములో లేదు. 3. ఫ్రా. ప - అనంతుని ఛందములోనిదని గలదు. కాని యిది యందు లేదు. 4. పోలుక్ పు, ఫు, బు, భులకు వంటి - ఫ్రా. ప. పా.

వి. పృ, ఫృ, బు, భు అనువర్ణములకును, విభక్తి 'ము'కారమునకును యతి చెల్లుట పోలికవడి యనఁబడును. దీనికే 'ము' విభక్తియతి యని మఱియొక పేరు గలదు.

పైపద్యమున రెండవపాదంబున 'పో' 'ము' లకును నాలుగవ పాదమున 'భూ' 'ము' లకును యతి చెప్పఁబడియె.

ఉదాహరణము

(ఉద్యోగపర్వము)

క. చను నీవు హస్తినాపుర
మున కేను బాండుభూమిపపుత్రులఁ బ్రీతిం
గని యిటు వత్తు నవశ్యం
బును వారలఁ జూడవలయుఁ బోయెద ననినన్. 129

వి. పైపద్యంబున రెండవపాదమున 'ము' వర్ణమునకు 'పు' వర్ణమునకు యతి చెప్పఁబడియె.

12. చక్కటియతి[1]

క. అక్కజముగ పు ఫు బు భు లకుఁ
జక్కటియతి యయ్యె శృంగసహిత మకారం
బక్కమలజేశ్వరాదుల
మ్రొక్కులు గైకొను సమస్తభువనాధీశా! 130

వి. ఈపద్యము నాలవపాదమున మ్రొక్కులు అనుచో 'మ్రొ' యను నక్షరమునకును, 'భువనాధీశా' యనుచో నున్న 'భు' యను నక్షరమునకును యతి చెల్లినది. పృ, ఫృ, బు, భు లకును, విభక్తి 'ము' కారమునకును యతి చెల్లుట పోలికవడి. కేవల 'ము' కారమునకును పు, ఫు, బు, భు లకును యతి.

1. అనంతునిఛందములోనిదని సులక్షణసారము. కాని యిది యందు లేదు.

చెల్లుట చక్కటియతి. పోలిక యతికిని చక్కటియతికిని స్థూలముగా భేదము గనుపించుట లేదు కావున నవి రెండు నొక్కటియే యని కొందఱు వ్రాసియున్నారు.

ఉదాహరణము

(పంచబాణవిలాసము)

క. చిత్తమున రంజిల్లుచు
ముత్తెదువ లప్పుడు గదిసి ♦ పూవిల్తునకున్
బిత్తరికిఁ బలుకెలుంగుల
నెత్తిరి హారతులు పౌరు ♦ లెల్లఁ జెలంగన్. 131

వి. పైపద్యమున రెండవపాదంబునందు కేవల 'ము' కారమునకును 'పూ' అనువర్ణంబునకును యతి చెప్పఁబడియె.

13. మావడి

(అనంతునిఛందము) [1]

తే. య ర ల వలు శ ష స హ లును ♦ నాదిబిందు
యుతములై మకారవిరామయుక్తిఁ దనరు
మారుతాత్మజుఁ డరిది సంయమి యనంగ
మదనజనకుండు దనుజసంహారుఁ డనంగ. 132

వి. పూర్ణబిందుపూర్వకములైన య, ర, ల వలు, శ, ష, స, హ లును మకారముతో మైత్రి నొందును.

ఇందుల కుదాహరణము—పైపద్యంబున మూఁడవపాదములో మొదటి మకారమునకు బిందుపూర్వకయకారంబును, నాలవపాదములో మొదటిమకారమునకు బిందుపూర్వకహకారమును యతియుండు మిత్రములని యెఱుంగునది.

1. పూర్వసులక్షణసారమున పెద్దిరాజుఛందమని, రంగకవి ఛందములో కొకర్ణచ్ఛందమని కలదు. రెండును పొరపాటే.

ఇందులకు లక్ష్యము

(దశకుమారచరిత్రము)

క. కమలాప్తాంశులు బలవి
క్రమవంతులు ఖడ్గధరులు • రాజులు మీరల్
మముఁ బ్రోవఁగఁ దగదే సం
యమివర్యులఁ జూచి రాకు•మారకు లెల్లన్. 133

వి. ఇచట నాలవపాదంబున యకారము మొదట నున్నతోఁ గూడి యున్నది గావున విశ్రమస్థానమందున్న మకారముతో విశ్రమంబు నొందినది యని యెఱుంగునది.

మఱియొక యుదాహరణము

(భీమకవిచాటువు)

చ. గరళపుముద్ద లోహ మవ•గాఢమహాశనికోట్లు సమ్మెటల్
హరునయనాగ్ని కొల్మి యురగాధిపుకోఱలు పట్టుకార్లు ది
క్కరటిశిరంబు దాయ లయ•కాలుఁడు కమ్మరి వైరివీరసం
హరణగుణాభిరాముఁ డగు • మైలమభీమన ఖడ్గసృష్టికిన్.

వి. నైరుద్యంబున నాలవపాదము మొదటనున్న హకారము నున్నదుం దుగాఁగలది గాన విశ్రమస్థానంబున నున్నమకారముతో మైత్రిని బొందినది.

14. యావడి

(కవిజనసంజీవని)

తే. [1]కాయెతును నుయ్యాలయుఁ బయ్యె•దయును దక్కఁ
గలుగ దెత్వంబు మధ్యయ • కారమునకుఁ,

---

1. 'కాయెతులు నుయ్యాలయు...తుదిని (తుదను) గ్రియ దక్క నెత్వంబు గదియ దాది నత్వ మొందదు తెనుఁగున' అని యప్పకవీయ కవి సంజీవని పాఠములు.

దుదలఁ గ్రియలందు నెత్వంబుఁ గడియు, వాని
కత్వ మిడరాదు తెనుఁగున • నబ్జనాభ! 135

వి. తాయెతు, ఉయ్యేల, పయ్యెద యను మూఁడు నామంబులయొక్క మధ్యనున్న యకారమును కనియెన్, చనియెన్, వినియెన్ మొదలగు భూతార్థక క్రియాపదములయొక్క తుదనున్న యకారమును ఎత్వములోఁ గూడినదే కాని అత్వములోఁ గూడినది కాదు. కావున తాయతు, ఉయ్యాల, పయ్యాద, కనియన్, వినియన్, చనియన్ అనుట తప్పు. తాయెతు, ఉయ్యేల, పయ్యెద, కనియెన్, చనియెన్, వినియెన్ అనుట సరి యని తాత్పర్యము. తాయెతు, ఉయ్యేల, పయ్యెద, కనియెన్, వినియెను ఇత్యాది శబ్దములందు యకారము ఎత్వవిశిష్ట మగుటచే యతియందు ఎకారస్వరమైత్రి పొసఁగవలయునని తెలుపుటకే యీవడి చెప్పఁబడినది. అత్వవిశిష్టయకారము యతియం దుంచరాదని యెఱుఁగవలె.[1]

తాయెతు అనుపదమునకు లక్ష్యము

(చంద్రభానుచరిత్రము)

సీ. ఒక [2]కాంత యొసఁగిన • సిక[3]మీఁదిముడిపువ్వు
టెత్తులు [4]మెఱయఁ దాయెతులు చుట్టి... 136

వి. ఈపద్యంబున 'పువ్వు+ఎత్తులు = పువ్వుటెత్తులు' అని సంధి యయ్యెను. 'పువ్వుటెత్తు' అనుచోట టకారముమీఁద నున్న ఎకారమునకు, తాయెతు అనుపదమున నున్న యకారంబుమీఁది ఎకారమునకు యతి చెల్లినది. ఇది తాయెతు అనుదానికి నుదాహరణము.

---

1. పయ్యద, ఉయ్యల అని యత్వవిశిష్టయకారముతోడను రూపాంతరము లుండు నని యెఱుఁగునది. 2. యింతి. 3. మీఁద. 4. దొరయు.

ఉయ్యెలకు లక్ష్యము

(విక్రమార్కచరిత్రము)

క. వల నొప్పఁగ నప్పుడాయు
య్యెలలోపల బాలు నునిచి • యిందునిభాస్యల్
కలకంఠనాదమాధురిఁ
బలుమఱుఁ జెలరేఁగి జోలఁ • బాడిరి ప్రేమన్. 137

వి. ఈపద్యంబున రెండవపాదంబునందలి ఉయ్యెల యను పదములోని యకారముమీఁది 'ఎ' కారమునకు, 'ఇందునిభాస్యల్' అనుచోట 'ఇ' కారమునకును యతి చెల్లినది యని లక్ష్యము చూపఁబడెను.

పయ్యెద యనుటకు లక్ష్యము

(యయాతిచరిత్రము)

సీ. వలఁబడ్డ జక్కవకవల్వలె నున్నజిలుగుఁబ
య్యెదలోనిగుబ్బపాలిండ్లు[1]నెరయ... 138

వి. ఈపాదంబునఁ బయ్యెద యనుపదములోని యకారముమీఁది ఎకారమునకును 'పాలిండ్లు' అనుచో లకారము మీఁది యికారమునకును యతి చెల్లినది.*

15. భిన్నయతి

(అనంతునిఛందము)

క. అంచితతిలకము శౌరి ధ
రించె ననఁగ జగణమధ్య • రేఫవిరతి [2]యా

---

1. మెఱయ. 2. యైపూ. సు. పా. *అయ్యో! నీసుతు గ్రద్ద తన్ను కొనిపోయెన్ భీతి వాపోవఁగన్ -'పోయెన్' అని యుండవలె. అట్లున్న యతి భంగమగు. ఇది వేంకటనాథ పంచతంత్రములోనిది. 'పోయెన్' ఇత్యాదిగాఁ బ్రయోగించుట దుష్టమని తెల్పుటకే యీవడి సృజింపఁబడినది.

నంచితతిలకము [1]హారి ధరి
యించె ననఁగ భిన్నవడికి • నిత్యము చెల్లున్. 139

వి. "గురువిరహితంబులయి యయాంతంబులయిన యేకస్వర ద్విస్వరంబుల యించుగ్వ్రక్రంబుల కియుండాగమంబు విభాషనగు" నను బాల వ్యాకరణ క్రియాపరిచ్ఛేదసూత్రము (50) చొప్పున భుజ్+ఇంచు - భుజించు భుజ్ - ఇయ్ - ఇంచు - భుజియించు, గుణ+ఇంచు - గుణించు, గుణియించు అను రూపద్వయ మేర్పడును. ధృ+ఇంచు - 'ఇ ఉ ఋ లకు ఇంచుక్కు పరంబగునపుడు అయుంగవృగరుక్కు లగు' (క్రియా-60) అను సూత్రముంబట్టి 'ధర్+ఇంచు' అయి, మీఁది సూత్రముచే ధరించు, ధరియించు ననురూపద్వయ మలరారును. ఇయుండాగమము రాకున్నచో ధరించు, భుజించు, అను రూపములందిండి జగణములగును. వీని మధ్యాక్షరము యతిస్థానపతితమగుచో వాల్లునకే మైత్రి. ఇయుడాగమమువచ్చినచో 'ధరియించు' అనురూప మేర్పడి యతిస్థానమందు ఇకారస్వరమునకు మైత్రి నందునని రెుంగవలయు.

. మీఁది పద్యమున రెండవపాదమున ఇయుండాగమము రామిచే జగణ మధ్యరేఫవిరతి ఘటిల్లినది. ఇది సాధారణయతి.

చతుర్థపాదమున 'ధరియించు'లో నియాగమ 'యి' వర్ణమునకు 'ఇ' కారమునకు యతి సూచింపఁబడెను.

ఉదాహరణము

(శ్రీరంగమాహాత్మ్యము - భైరవకవి)

ఉ. *గందపుఁగొండ నెత్తముల • కందువ నేలకితీవయిండ్లలోఁ
గొందలిరాకుపాన్పున సుఖించి నితాంతరతిశ్రమంబునన్

1. గా॥ ధరించె ననఁగ భిన్నవడికి నిత్యము వచ్చెఁ -పూ. ము. పా.

జెంకిన చెంచుగుబ్బెతల చెక్కులఁ జిమ్ముజవాదివాసనల్
విందులుచేయుచు న్మెలఁగు వేఁకువఁగోమలగంధవాహముల్.

వి. ఇందు ద్వితీయపాదమున జగణమధ్యయతి. అనఁగా ఇయుఁడాగమము రామిచే హల్యతిమైత్రి. 'శ-జ' అను వర్ణములు చెల్లెనని యెఱుంగునది.

16. అభిన్నయతి

(లక్షణచూడామణి)

క. ఇంచియను నచ్చు హల్లు ను
దంచితముగ సంధిఁ గూడునప్పు డభిన్నం
బెంచఁగ బోలుఁడు హరిఁ బలి
కించె నన౯ రెండుఁ జెల్లు • నెలమిం గృతులన్. 141

వి. ఇంచు అనునది కొన్ని ధాతువులకు స్వార్థమందును కొన్నిం టికిఁ బ్రేరణార్థకమునందును వచ్చునట్టి ప్రత్యయము. ఈ 'ఇంచు' అనుదాని లోని ఇకారమునకు మైత్రి గలస్వరమైనను, హల్లయినను యతియందుఁ జెల్లును.

దీనికి లక్ష్యము—పైపద్యమున నాలవపాదము మొదటనుండు 'బలి కించె' ననుచోట కకారము మీఁది ఇకారమునకును విశ్రమస్థానమం దున్న 'ఎలమి' అనుపదములో నున్న ఎకారమునకును యతి చెల్లినది యని యెఱుంగు నది. భిన్నయతిలోఁ జెప్పినట్టి జగణమధ్యముగాని యియుఁడాగమకలితముగాని యిది గాదని యెఱుంగునది.

ఉదాహరణము

(దశకుమారచరిత్రము)

క. మించి మదించినరిపుల హ
రించక సత్కీర్తి యీమహీతల మెల్ల౯

నించక దీనుల దయఁ బో
షించక ప్రఖ్యాతి గల్గునే నరనాథా! 142

వి. వైశద్యము రెండవపాదము మొదటనున్న రేఫముమీఁది యికార మునకు యతిస్థానంబున హీ యను వర్ణమునకును యతి యనియుఁ, నాలవ పాదంబున షకారముమీఁది యికారమునకును యతిస్థానమునందున్న వకారముమీఁదనున్న ఏకారమునకును యతి చెల్లినది యనియు లక్షణసమన్వయము చేయఁబడెను.

భిన్నాభిన్న యతిభేదము

క. భిన్నయతి జగణమధ్య, మ
భిన్నము దక్కినగణాళిఁ • బెంపెనసినచో
[1]భిన్నమున నచ్చు చెల్లు న
భిన్నమునకు రెండుఁ జెల్లు • బీభత్సనుతా! 143

వి. భిన్నయతి జగణమధ్యమున నున్నవర్ణమునకే కాని తక్కిన గణములందుఁ జెల్లదు. అనఁగా జగణమధ్య మగుచోటులందే యియుడాగమము గలుగుఁ గాన నిట్లు చెప్పఁబడినది. అభిన్నయతి యన్నిగణంబులయందు స్వరవ్యంజనోభయంబునకుఁ జెల్లునని యొఱుంగునది.

ఇందులకు లక్ష్యములు

(ప్రద్యుమ్నోపాఖ్యానము)

క. పంచశరుం డనఁగను జా
ళించి మహాప్రధనభూమిఁ • నీక్షించి మదో
దంచితుఁ డై శంఖముఁ బూ
రించెం గులగిరులు దిక్కరివ్రజ మదరఁగన్. 144

1. భిన్నమున వాల్లు చెల్లు - పూర్వపాఠము.

వి. ఇచ్చట రెండవపాదమున 'లించి' అనుచోట లకారముమీఁది ఇకారమునకును ఈక్షించి యనుచోట నున్న ఈకారమునకును యతి చెల్లెనని లక్ష్యము చూపఁబడెను మఱియు నాల్గవపాదమున 'భ్రూరించె' ననుచోట రేఫమునకు దిక్కరిప్రజయనుచో నున్న రేఫముతో యతి ఘటింపఁబడె. ఇది వార్త్రైత్రి ఘటన కుదాహరణము.

(లక్షణచూడామణి)

క. [1]కాంచనచేలుని దమి నుతి
యించె ననఁగ భిన్నవిరతి • యేపారుఁ గృతిం
గాంచక పోషించె న్విను
తించె నన నభిన్నవిరతి • యిటులు సెలంగున్. 145

వి. ఇందు రెండవపాదమున 'నుతించె' నను జగణశబ్దము భిన్నమై 'నుతియించె' ననురూపమందుటచే ఇకారమునకు యతిమైత్రి నందినది. నాల్గవ పాదమున జగణేతరంబగు 'వినుతించె' నను శబ్దము భిన్నముగాదు గాన నభిన్న విరతికి లక్ష్యమై స్వరముతో యతిమైత్రి నందెను. (వ్యంజనముతో నేని మైత్రి ఘటింపవచ్చునని యెఱుంగునది.)

సూచన—భిన్నయతి యభిన్నయతి యని రెండు యతులు ప్రత్యేకముగాఁ జెప్పుటకన్న 'ఇంచు' చేరిన ధాతువుల కుభయయతులు చెల్లునని యొక మాటవ్రాసినఁ జాలునని మాయభిప్రాయము.

1. కాంచనచేలుని ద్రేమను, తించె న[illegible]యించె ననఁగ [illegible] భిన్నంబౌ, గాంచక పోషించె న్విను, తించె ననఁగ [illegible]విరతి యిటుల సెలంగున్. ఇట్టి దుష్టపాఠములతోఁ బూర్వలక్షణసారము[illegible]గలదు.

Library A. C. No.......... Hyderabad-500 044.

17. అభేదయతి

[1](నన్నయభట్టు లక్షణసారము)

క. [2]వపరయో ర భేద యనియెడు
నెపమున ప ఫ బ భలు వాకు ♦ [3]నేర్పున వడిగా
నుపమింపవచ్చుఁ గృతులం
దుపనిషదుచితార్థసూక్తు ♦ లొలసిన చోటన్. 146

వి. వకార బకారములకును, రకారలకారములకును, డకార ళకారముల కును భేదంబు లేదని సంస్కృతమునఁ జెప్పఁబడును గాన వాని కభేదయతి చెల్లును. మఱియు వకారమునకును ప, ఫ, బ, భలు నాలుగును జెల్లును.

ఇందులకు లక్ష్యము

(లక్షణవిలాసము)

తే. [4]భరిత భువనార్ణవంబుతో ♦ వంక సరియె
రమ్యమణిరాజరాజితో ♦ లక్క సరియె
లలితవీణారవంబుతో ♦ డక్క సరియె
యనఁగను నభేదనామాఖ్య ♦ యతులు సెలఁగు. 147

1. రంగకవిఛందమున నీపద్యము నన్నయ లక్షణసారము లోనిదిగా నుదాహృతము. 2. వబయోరభేద - పూ. ను - పా. 3. నిలిచిన యెడలం దుపమింప......సూక్తి యొనర్చుటవలనన్ - రంగరాట్ఛందము పాఠము. 4. భరిత......వ్రంత సరియె, రమ్యమణిరాజరాజితో......ధక్క సరియె యనఁగఁ జెల్లు నభేదాఖ్య సమరసన్న - అప్పకవిపాఠము. సులక్షణసారమున నీపద్యపాదములు క్రమము మాఱియున్నవి. లలిత వీణా...రమ్యమణి... భరితభువనా.

వి. ఇందు మొదటిపాదమున 'శషయో రభేదః' అనుటచే 'శ-ష' లకు, రెండవపాదమున 'రలయో రభేదః' అనుటచే 'ర-ల' లకు, మూఁడవపాదమున 'లడయో రభేదః' అనుటచే 'ల-డ' లకు యతులు ఘటింపఁబడెను.

(అనిరుద్ధచరిత్రము)

*చ. నెలవుల నుప్పతిల్లి సరి
    •నిక్కి మొనల్ తలలెత్తి క్రొవ్వి లో
బలిసి సమంబులై బిగిసి
    •వట్రువలై మెఱుఁగెక్కి చక్కనై
కెలఁకులఁ బిక్కటిల్లి చెలి
    •కిం గడు నొప్పెఁ గుచంబు లొప్పుకు
ప్పులుగను మన్మథుండు సరి
    •వాలుగఁ ద్రాసునఁ దూఁచెనో యనన్. 148

వి. ఇందు రెండవచరణమున 'బ-వ' లకును, నాల్గవపాదమున 'ప-వ' లకును యతి చెప్పఁబడెను.

18. ఎక్కటివడి

(అనంతుఁడు)

క. [1]ధర నెక్కటి వళ్లనఁ దగు
    ల ర మ ఱ వలు, వానితోఁ దొలంగక, లాకుఁ

---

1. ధర నెక్కటివళ్లై తగు, శరమఱవలు వానిలోఁ దొలంగను లాకుఁ - అనంతునిఛందము పాఠము. ధర......వళ్లై చను, లరమఱవలు వానితోఁ దొలఁగక లాకుఁ, సరిగా-రంగరాట్ఛంద పాఠము. ధర నెక్కటి వళులై తగు...దానితోఁ దొలంగక - అప్పకవి పా.

సరిళా యన విశ్రమవే
ళ రమాధిప రెండునుం గ•లసి వర్తించున్. 149

వి. ల, ర, మ, ళ, వ, యను నక్షరములం దొక్కొక్కటి తన తనకే యతిమైత్రి నొందును. దీనికే ప్రత్యేకయతి యని నామాంతరము. లళలకు మాత్రము పరస్పరము చెల్లునని యిం దిందుఁ జెప్పఁబడినది. సంస్కృతమున లళల కభేద మగుటచే నిట్లు చెప్పఁబడియెనని యెఱుంగునది. లకారమునకు లకారము, రేఫమునకు రేఫము, మకారమునకు మకారము, ళ వర్ణమునకు ళ వర్ణము, వకారమునకు వకారము యతిమిత్రములు.

గమనిక — (ఏకొక్కటియతియందుఁ జెప్పఁబడియున్నను ల, ళ, డ, ఱ, ర, ఱ, లు, ప, ఫ, బ, భ, వ, లు తమలోఁ దామ మిత్రములని యీఛందమే చెప్పుచున్నది. పైపద్యము రెండవపాదమున 'ల' కు 'ల' యతి. నాల్గవ పాదమున 'ళ' 'ల' యతి.

ఇందుల కుదాహరణము

(అనంతునిఛందము)

ఆ. మరునితండ్రి లోక•మహితుండు యాదవ
రాజసింహమూర్తి • రక్షకుండు
[1]తాఁగవేలు పసఁగ • అంపిల్లు నెక్కటి
వళ్లు నాఁగ నిట్లు • వనజనాభ! 150

వి. పైపద్యమునందు మొదటిపాదమున 'మ' కారమునకును, రెండవ పాదంబున రేఫము (ర) నకును, మూఁడవపాదమున 'ళ' కారమునకును, నాలుగవ పాదమున 'వ' కారమునకును యతి చెప్పఁబడినది.

ల ళ లకు సులక్షణపద్యమందే కలదు.

1. తాచవేలు పసఁగ రంజిల్లు - ఘ్రా. సు. సా - ఇది పొరపాటు.

1౯. సరసయతి

ఆ. [1]ణ నలు చెల్లుఁ గమల•నాథ! యొండొంటికి
[2]అ య హ లొనరఁ జెల్లు • హస్తివరద!
శ ష స లొందు నండ్రు • చ ఛ జ ఝంబులతోడ
సరసయతులు నాఁగ • జలధిశయన! 151

వి. 1. ణ-న ఇవి యొండొంటికి మిత్రములు.
2. అ-య-హ ,, ,,
3. శ-ష-స-చ-ఛ-జ-ఝ ,, ,,

వీనికిఁ బైపద్యముననే యుదాహరణములు గలవు.

1. పాదమున ణ-నా యతి చెల్లెను.
2. పాదమున అ-హ ,,
3. పాదమున శ-చ ,,
4. పాదమున స-జ ,,

గమనిక—న ణ లను పాఠమే యనంతునిఛందమునఁ గలదు. లక్షణ లక్ష్యము లొకే పద్యమునఁ జెప్పఁబడినది గాన న ణ మైత్రి లక్ష్యము కానఁ గుటకై 'ణ న' లని మార్పఁబడెను.

అ య హ లు చెల్లునని యుండుటంబట్టి యీ క్రిందివి గ్రాహ్యములు.

అ-ఆ-ఐ-ఔ-య-యా-యై-యౌ-హ-హా-హై-హౌ మిత్రములు
ఇ-ఈ-ఋ-ఎ-ఏ-యి-యీ-యృ-యె-యే-హి-హీ-హృ-హె-హే ,,
ఉ-ఊ-ఒ-ఓ-యు-యూ-యొ-యో-హు-హూ-హొ-హో ,,

---

1. న ణ లని పూర్వపాఠము. 2. అ య హ లమరియుండు...సరస యతు లనంగ - అనంతుని పా.

20. సంయుక్తయతి

(భీమనఛందము)

క. [1]వెలయఁగ సంయుక్తాక్షర
ములలో నెద్దానినైన • మునుకొని వడిగా
నిలుపందగుఁ బాదంబుల
నలఘుగుణాన్వితుఁడ! రేచ • యసదృశదానా! 152

వి పాదముల మొదటనైనను యతిస్థానమునందైనను సంయుక్తాక్షరములుగలవేని వానిలో నొక యక్షరము నెత్తికొని యతి చెప్పనగును.

(అనంతునిఛందము)

క. ఒక్కెడుగున విశ్రాంతులు
[2]పెక్కగు సంయుక్తమునకుఁ • బెనుపుగ మును జ
డ్డక్కరములఁ దానెత్తిన
యక్కరమె యొసర్పవలయు • నన్నిటఁ గృష్ణా! 153

వి. ఒక్కపాదంబున రెండు, మూఁడు, నాలుగు యతులు గలవృత్తము లందు సంయుక్తాక్షర మున్నచో నందలియొక్కయక్షరమే యన్ని యతి స్థానములందును గూర్పవలయును. పాదాదియందు సంయుక్తమున్నచోఁ దొల్త యతిస్థానమునఁ బెట్టినయక్షరమే తరువాతి స్థానములందును వ్రాయవలయు. నడుమ సంయుక్తమున్నచో నందలి యొక యక్షరము పాదాదియందును నదే యక్షరము తత్పాదమందలి తక్కిన యతిస్థానములందును నిలుపవలయునని యెఱుఁగునది.

1. వెలయఁగ...ములలో నెద్దియును జనను మునుకొని...నలఘు పరాక్రముఁడ రేచ యసదృశవిభవా; నిలుపఁగ వగు...రేచనా వినయనిధీ-పా. 2. పెక్కగుచో సంయుతములు పెనుపక...జడ్డక్కరముఁ...యక్కరమే యునుపవలయు-పా.

ఉదాహరణము

[1] (తారాశశాంకవిజయము)

మహాస్రగ్ధర

అని దిగ్వేదండశుండా • యతపృథులభుజో
•దగ్రదంభోళికేళిఁ
గాని రోదోమండలిఁ మిణ్గురులు గుములుగా
•గుప్ప పారించి యుద్య
ద్ఘనశక్తిం ద్రిప్పఁ గొండల్ • గడగడ వణఁకిం
•గల్పవిశ్రాంతివేళా
జనితామర్షోగ్రకాల • స్మరహరుక్రియ నా
స్థాని దిగ్గంచు లేవన్. 154.

వి. దీనికి ముందు చెప్పినట్లు తొమ్మిదవ పదునాలుగవయక్షరములు యతులు.

1. ఈ యుదాహరణంబున రెండవపాదమున మొదట 'గా' యని యుండుటచే 'ఙ్గ' అని యతిస్థానంబున నున్న 'గ' కారమె గ్రహింపఁబడెను.

2. ఇట్లు మూఁడవపాదము మొదట 'ద్ఘ' యని యున్న దానినుండి ఘకారముగానే గ్రహించి దానికి మిత్రములగు 'గ' కారములె తక్కిన యతిస్థానంబులందు నిల్పఁబడెను.

3. నాలుగవపాదము మొదట 'జ' యుండుటచే దక్కిన యతిస్థానములలో రెంటిలోను 'స్మ' 'స్థా' యని యున్నను, జకారమునకు మిత్రమయిన 'స' కారమునే గ్రహించి యతి సమకూర్పఁబడెను.

---

1. ప్రక్షిప్తము. ఈ యుదాహరణము లేకపోవుటం గానఁ బూర్వ సులక్షణసారములోని యీపద్యము చేర్పఁబడియె.

ఇట్లే రెండు మూఁడుయతు లుండుకవిరాజవిరాజితాదివృత్తములం దెఱుఁగవలయును.

21. వికల్పయతి

(అనంతుఁడు)

తే. [1]హాయుతవర్గవులు వికల్పయతులఁ జెల్లు
దేవకీనందనుఁడు జగద్ధితుఁ డనంగ
హాలధరుఁడు సంగరాంగణోద్ధతుఁ డనంగ
నవని మోచినయవి కకుబ్భస్తు లనఁగ. 155

వి. క చ ట త ప లకు (పొల్లులకు) పరమైన హకారమునకు ఘ, ఝ, ఢ, ధ, భ వర్ణములు క్రమముగా వికల్పముగా నగు. హకారము పరంబు కాఁగా క, చ, ట, త, ప లు గ, జ, డ, ద, బ లగు.

ఉదా, వాక్+హరి - వాగ్+హరి - వాగ్ఘరి, వాగ్హరి - ఇట్లే తక్కినవి. ఇట్టి వికల్పసంధులందు లోపించి యున్న హకారమునకుఁగాని వర్గాక్షరమునకు.గాని యతి చెల్లును. 'వాగ్ఘరి' అనుచోట గకారమున కొండె హకారమున కొండె యతి ఘటింపవచ్చు. వికల్పసంధియందలి యతి గాన దీనికి వికల్పయతి యనుపేరు గలిగె. పైపద్యమున రెండవపాదమున 'జగత్+హిత - జగద్ధిత' అనుచోట తకారమునకు, మూఁడవపాదమున ఉత్+హత - ఉద్ధత' అనుచోట హకారమునకు యతి ఘటింపఁబడె; రెండియు నాల్గవపాదమున 'కకుప్+హస్తి - కకుబ్భస్తి' అనుచోట హకారమునకు యతి చూపఁబడియె.

---

1. హాయుతమైన పొల్లుల - పా. హాయుతవర్గహల్లు వికల్పయతిఁ జెల్లు...హరి కుమారాగ్రజుండు వాగ్ఘరుఁ డనంగ, నవనిఁ దాల్చినయవి - రంగకవిపాఠము. కవిరాక్షసచ్ఛందములోని దని రంగకవి.

లక్ష్యము

(దశకుమారచరిత్రము)

క. సుతకీర్తి వడసి సుజన ప
ణితులై వర్ధిల్ల దుష్టనిగ్రహశిష్ట
ప్రతిపాలకులై త్రిజగ
ద్ధితముగ నేలంగఁ దగు మహీతల మెల్లన్. 156

వి. ఇచ్చట నాలవపాదమున మొదట 'ద్ధి' యనుదానిలో నున్న ఇకారమునకును విశ్రమస్థానంబునందున్న 'హీ' కారమునకును యతి విలసిల్లెనని లక్ష్యము చూపఁబడినది.

22. అనునాసికవికల్పయతి

(అనంతునిఛందము)

గీ. [1]నలిఁ గకారహల్లితరానునాసికాఖ్యఁ
గదిసి తత్పంచమముగా వికల్పవిరతి
గలుగుఁ జక్రి నల్లవసుదృఙ్మఘుఁ డనంగఁ
గమలనేత్రుండు సకలదిఙ్మహితుఁ డనఁగ. 157

వి. అనునాసికసంధియందు కకారంబునకు ఙకారం బగు. ఇదియుం వికల్పమే. దిక్+మహిత - దిఙ్మహిత, దిగ్మహిత. ఇందు లుప్తకకారమునకు యతి ఘటింపవచ్చును. పైపద్యమునఁ దృతీయ చతుర్థ చరణంబులందు 'దృక్+మఘ, దిక్+మహిత' అనుచోటులఁ గల కకారంబులకు యతి ఘటింపఁబడెను.

గమనిక-కకారమున కొక్కటికే కాక యితర వర్గములకు నిది చెల్లును.

---

1. నలి గకారహల్లుగ కనునాసికాఖ్యఁ, గదిసి తత్పంచమశబ్దవికల్పవిరతి, గలుగుఁ జక్రి విమలసుదృఙ్మఘుఁ డనంగ - సులక్షణసారము. నలి ఙకారహల్లిత .. అనంతునిఛందము. ఇది పొరపాటు.

ఇందులకు లక్ష్యము

(భారతము)

క. మగతనముఁ జూపఁజాలక
మగఁటిమి చెడి విఱిగి పాఱు • మనసైన్యములో
జగదత్తుఁడు రుచిచేఁ బ్రా
జ్ఞగమున వెలుఁగొందురీతి • గవ్వడి పొలిచెన్. 158

వి. ఇచట నాలవపాదము మొదటనున్న 'జ్ఞ' యనుదానిలోని గకారమునకు విశ్రమస్థానముననున్న 'గవ్వడి' శబ్దముయొక్క మొదటి 'గ' వర్ణముతో యతి చెల్లినది.

23. ఱావడి

క. ధారుణి ఱావడి యనఁదగు
ఱారేఫకు రేఫఱాకు • ఱహిఁవడిఁ దనరున్
[1]నీరమ్యకీర్తి నగుఁ దా
ఱారాజొన్నలువ బలుగు • ఱాలు ననంగన్. 159

వి. లఘురేఫమునకును (ర) బండి ఱాకును యతి చెప్పవచ్చును. దీని విషయమై లాక్షణికులు భిన్నాభిప్రాయము గలవారలై యున్నారు.

ఈపద్యమున రెండవపాదమునను నాల్గవపాదమునను 'ర-ఱ' యతులు ఘటితములు.

లక్ష్యము

(భారతము) [2]

క. తెంపును బెంపును గదుర ని
లింపులు వెఱఁగంది చూడ • రిపుసైన్యములం

---

1. నీరమ్య - కీర్తియగు-పూ. ము. 2. ఈపద్యము భారతమునఁ గానరాదు. రెండవపాదమున 'ర-ల' ల కభేదయతియుఁ గలదు.

గంపింపఁ దనబలంబులు
ఱంపిలి బిట్టార్వ సింధు • రాజుం దాఁకెన్. 160

వి. ఇచ్చట నాలవపాదము మొదటనున్న ఱకారమునకును యతి స్థానముననున్న రేఫమునకును యతి చెల్లినది యని కవియొక్క లక్ష్యము చూపఁబడియె.

24. ఉభయయతి

(యుష్మదస్మద్యతి) [1]

గీ. యుష్మ దస్మ దనెడు • నుభయంబునకుఁ బొల్చు
నచ్చు గూడి ద్వివిధ • మయ్యె విరతి
తరమె కృష్ణ యుష్మ • దవతారకథనంబు
లభినుతింప నస్మ • దాదులకును. 161

వి. యుష్మదస్మచ్ఛబ్దాంతమున నున్న తకారమునకుఁ జెల్లుబడి యైన వ్యంజనముతో నయినను దానిమీఁదనున్న స్వరముతో నయినను యతి చెప్ప వచ్చును. దీనికే యుభయయతి యని పేరు. పైపద్యమున మూఁడవ పాదము నందు మొదట నున్న తకారమునకును విశ్రమస్థానమున నున్న యుష్మదవతార యనుపదమునందలి దకారమునకును యతి చెప్పఁబడియె. ఇది వ్యంజనముతో యతి చెల్లుట కుదాహరణము. నాలవపాదమున మొదటి అకారమునకును విశ్రమస్థానమున నున్న దకారముమీఁది అకారమునకును యతి చెప్పఁబడియె నని యెఱుంగునది.

1. పూ. సులక్షణసారమున నీపద్య మనంతునిఛందములోనిదిగా ముద్రితము. ఇది యనంతునిఛందమునఁ గానరాదు.

25. శకంధ్వాదియతి

(పరరూపయతి)[1]

(కవిజనసంజీవని)

తే. స్వాంతవేదండమార్తండ॰శబ్దములకు
యతులు నుభయంబులగు బుధ॰స్వాంతములకు
నతిసుఖావహుఁ డెప్పుడు వే॰దండవరదుఁ
డనఁగ హరి దైత్యతిమిరమా॰ర్తండుఁ డనఁగ. 162

వి. సంస్కృతభాషయందుఁ బరరూపసంధి యని యొకసంధి గలదు. అయ్యది శకంధ్వాదిగణపఠితశబ్దముల కగు నండ్రు. అది యెట్లనిన—శక+అంధు=శకంధు, వేద+అండ=వేదండ, స్వ+అంత=స్వాంత, మార్త+అండ=మార్తండ.

పైనాలుగు శబ్దములవంటి శబ్దములందున్న అకారమునకు విశ్రమస్థానమందున్న యచ్చుతోనైనను హల్లుతోనైనను యతి చెప్పవచ్చును.

పైపద్యమునందు రెండవ, మూఁడవ, నాలవ పాదములందు మొదట నున్న య, అ, అ, వరుసగా స్వాంత, వేదండ, మార్తండ శబ్దములలోనున్న అకారమున విశ్రమము చెల్లినది యని లక్ష్యము చూపఁబడినది.

26. ప్రాదియతి

(భీమనఛందము)

క. ప్రపరాపసమనుసుప్ర
త్యపినిర్దురధిన్యుపాభ్యు॰దాఙ్ వ్యత్యవప

---

1. శకంధ్వాదిశబ్దము లీలక్షణమునఁ జెప్పఁబడలేదు, కాని వేదండ మార్తండశబ్దము లాదులలోనివి. 'స్వంతవేదండ' అని పూ.ము-పా. 'స్వ+అంత' అని యందుఁ దెలుపఁబడియె. కవిజనసంజీవనిలో నున్నరీతింబట్టియు, బుధస్వాంతము లనుపదమును బట్టియు స్వాంతశబ్దమే గ్రాహ్యము.

ర్యుపసర్గవింశతికి వ
[1]ళ్లుపరిస్వరయు క్తమైన • నుభయము చెల్లున్. 163

వి. ప్ర, పర, అప, సమ్, అను, వు, ప్రతి, అవి, నిర్, దుర్, అధి, ని, ఉప, అభి, ఉత్, అజ్, వి, అతి, అవ, పరి — ఇవి ప్రాదులు. ఈ ప్రాదులు సంధియై పాదాదివిశ్రమస్థానంబులం దుండనేని కొన్నిచోట్ల నచ్చులకును, గొన్నిచోట్ల నఝల్లులకు రెంటికిని మిత్రత్వంబు గలుగు.

దీనికి లక్ష్యము

(శూద్రకరాజచరిత్రము)

మ. *సమదేభారి మసంగి పైనుఱికినఁ • శంకించి భూపాలుఁ డా
లము గన్నంగని దాని శూద్రకుఁడు లీలం ద్రుంచె నే నప్పుడ
త్యమలోద్యత్ప్రసవార్థినై కుసుమగంధఘ్రాణలుబ్ధభ్రమ
ద్భ్రమరభ్రాజితపాటలీవిటపమం • ధ్యస్థుండనై చూచితిన్. 164

వి. ఇందు మూఁడవపాదమున 'అతి+అమల-అత్యమల' అను ప్రాదిసంధి.

27. నిత్యసమాసయతి

(అనంతునిఛందము)

గీ. పదము విభజించి చెప్పఁ జొప్పడని[2]యవియు,
నన్యశబ్దంబుఁ గొని విగ్రహంబుఁ జెప్పు
[3]నవియు నిత్యసమాసమై • యతిశయిల్లు,
నట్టి సంధుల నచ్చుహల్లైన విరతి. 165

1. వళ్లు పరస్పరయోగమైన నుభయము చెల్లున్ - భూ. సు. పా.
2. యదియుం. 3. నదియుం నిత్యసమాసమై యతులఁ గృతుల నంటి సంధిని వచ్చు హల్లయిన విరతి - భూ. సు-పా.

వి. రెండుపదములు చేరి యొక్కపద మైనట్టుండి పదవిభాగము చేయం బడు యుక్తము గానిచోటను అప్పుడవిగ్రహసమాసమునందును అచ్చులతోఁ గాని హల్లులతోఁగాని యతి సెల్లునని యభిప్రాయము.

లక్ష్యము

(అనంతుని ఛందము)

గీ. *నాస్తి యనక మహి • ననంత సంపదలు నా
రాయణుం డొసంగు • రమ్య మగుర
సాయనంబు బుధుల • కతఁడన్న నిత్యస
మాసయతులు రెంట • నంటియుండు. 166

వి. నాస్తి, అనంత, నారాయణ, రసాయన సమాస ఇత్యాదిశబ్దములు నిత్యసమాసములు. వీనికి స్వరముగాని వ్యంజనముగాని యతిమైత్రి సేయనగు. కర్ణాటవసాశబ్దము లాదియందు గ్రహింపనగు. పైపద్యమున నిత్యసమాసశబ్దములకు మొదటి రెండుపాదములలో వ్యంజనమైత్రియుం దక్కిన రెండుపాదములలో స్వరమైత్రియుం ఘటింపఁబడినది. మొదటిపాదమున స్వరమైత్రి యనియుం గ్రహింపఁదగు.

నారాయణపరాయణశబ్దములకు

(ఆదినారాయణచరిత్రము - కవిరాక్షసకృతము)

ఉ. *శ్రీయుతలోచనోజ్జ్వలమ • రీచులు భానుమరీచివిస్ఫుర
త్తోయజకాంతితోఁ దుల • తూఁగెడుపచ్చనిపట్టు గట్టి య
త్యాయతశంఖచక్రరుచి • రాసిగదాధరుఁ డేగుదెంచె నా
రాయణుఁ డార్తరక్షణప • రాయణుఁ డాకరిరాజుపాలికిన్.

వి. ఇందు నాల్గవపాదంబున నారాయణ పరాయణశబ్దములలో మునుకేని యచ్చునకే యతి చెల్లును.

వనౌకశ్శబ్దమునకు

(అథర్వణభారతము - విరాటపర్వము)

క. శ్రీకంఠు డెదురునపుడు వ
నౌకోధ్వజ మింద్రమకుట • మగ్గునతురగా
నీకము దివ్యశతాంగము
నాకవ్వడి కబ్బియున్న • నత డేమగునో. 168

వి. ఈ పద్యమున రెండవపాదములోని 'న' కారము వినాది 'నౌ' కారమునకును యతిస్థానంబునందున్న 'అ' కారమునకును యతి చెల్లినట్లు తెలియవలెను. ఇట్లే కర్ణాటాదుల నూహించునది.

కర్ణాటశబ్దమునకు

(శ్రీనాథుని వీథినాటకము)

మ. కుసుమం బెట్టినచీరకొంగు వ్రాలయం
•గ్రొవ్వాఁడి పాలిండ్లపైఁ
ద్రిసరంబు ల్పొలుపార వేణి యవటూ
•దేశంబుపై రాయఁగాఁ
బస నెవ్వాఁడో యొకండు రాత్రి రతులం
•బల్గాసి కావించిన
వ్యసివాళ్వాడుచు వచ్చుచున్నయది క
•ర్ణాటాంగనం గంటిరే. 169

వి. చతుర్థ పాదమున కర్ణాటశబ్దమధ్య ణకారమునకు డాదాది నకారముతో యతిమైత్రి. అచ్చునకేని మైత్రి చెప్పవచ్చు. (కర్ణ+అట=కర్ణాట).

28. ఆదేశయతి

(కావ్యాలంకారచూడామణి) [1]

క. ద్వీపమునకు నాకమునకు
నాపై [2]శాస్త్రోక్తి నచ్చు • లాదేశ సమా
సాపత్తి గలుగుటయు వళు
లాపాదింపుదురు గొంద • అచ్చును హల్లున్. 170

వి. ద్వీపనాకశబ్దము లాదేశసంధిఘటితములు. ద్వి+అప్ - ద్వి+ఇప్- ద్వీప - ఇత్వ మాదేశమయ్యె. ద్వ్యన్తరుపసర్గేభ్యోఽప ఈత్ అని వ్యాకరణ సూత్రము. న+అక - నాక - ఇందు ఆకారాదేశము. ద్వీపమువంటివే అంతరీప ప్రతీపశబ్దములు. ఇవి యతిస్థానపతితము లగుచో హల్లునకుఁగాని యాదేశ మగు స్వరమునకుఁగాని యతి చెప్పవచ్చు. ద్వీపమునకు - ఇకారము, నాక మునకు అకారము స్వరయతిమైత్రి యని యెఱుంగునది.

ద్వీపశబ్దమునకు లక్ష్యము

(కావ్యాలంకారచూడామణి) [3]

ఉ. ద్వీపులఁ [4]ద్రుంచి విశ్వజగ
•తీపతి యుత్తమ మైనజాంబవ
ద్వీపమునందు గోవులకు
•నిమ్ముగఁ జేయుటయుం బ్రసన్నయై

1. అనంతునిఛందములోనిదిగా పూర్వసులక్షణమున ముద్రితము. పొరపాటు. 2. శాస్త్రోక్తి వచ్చునాదేశ . గలుగుటయు వళ్లాపాదింపుదురు. పూ. సు. సా. 3. ఆదిపర్వములోనిదిగా పూ. సులక్షణమున ముద్రితము. ప్రమాదము. 4. ద్రుంచు విశ్వజగతీధరుఁ డుత్తమ...గోవులను నిమ్ముగ...ప్రసిద్ధమై...విభునకుఁ ధనమిచ్చిన నిచ్చెఁగాక.

గోపతిధేను వవ్విభున
 •కుఁ దనవైభవ మిచ్చెఁ గాక యే
భూపతు లివ్వదాన్యగుణ
 •బుద్ధిఁ బ్రసిద్ధి వహించి రుర్వరన్. 171

వి. మొదటిపాదమున 'ద్వి-థి' వ్రాల్లుతో యతిమైత్రి.
రెండవపాదమున 'ద్వి-ఇ' అచ్చుతో యతిమైత్రి.

నాకశబ్దమునకు

(కావ్యాలంకారచూడామణి) [1]

క. [2]నీకరవాలనిహతు లై
నాకంబున కేఁగి రాజ • నారాయణ! యా
భూకాంతు లెంత చలమో
నాకవిటోత్తములఁ దూలనాడుదు రెలమిన్. 172

వి. రెండవపాదమున నాకశబ్దములోని నకారమునకు, నాల్గవపాదమున నాకశబ్దములోని అకారమునకు (నాక-తూలక్+ఆడుదు) యతిమైత్రి.

వెండియు

(భారతము)

ఉ. ఓకమలాక్ష! వింటివె సు•యోధనుతోఁ గురుసేన లెల్లఁ జీ
కాకు పడంగ ధర్మజుఁడు • గౌతుక మందఁగ నీవు మెచ్చఁగా
నాకవిభుండు లేఖతతి • యచ్చెరుపాటున నన్నె చూడ నే
నే కమలాప్తపుత్త్రు వధి•యించెదఁ గార్యము నిర్వహించెదన్.

---

1. రాజశేఖరచరిత్ర-అని పూర్వసులక్షణసారము-పాఠపాటు. 2 నీ కరవాలముపాలై నాకంబున కరిగి...భూకాంతు లెట్టిచనవో...దూలనడతురు లీలన్-చూడామణి. పా. నాకంబున కేఁగి రాజనారాయణ...నడఁతురు కడిమిన్-అప్పకవి. పా.

వి. ఇచట మూఁడవపాదమున, 'సాశ' శబ్దము విడఁదీయ, 'స+ఆశ' యని యగును. ఆ 'ఆ' కారమునకును విశ్రమస్థానంబున నున్న 'అ' కారమునకును యతి చెల్లెనని యెఱుంగునది.

29. దేశీయవడి

(లక్షణసారసంగ్రహము - చిత్రకవిపెద్దన)

గీ. అచ్చుతోఁ గూడి దేశీయ ♦ మనెడువిరతి
రైన్న నొక్కొక్కచోటఁ గ్రొ♦క్కిఱియుఁ [1]గృతుల
సరసలక్షణకవులు గ్ర♦చ్చఱ [2]నమర్ప
భండితాసురసముదాయ ♦ యాంజనేయ! 174

వి. వ్యుత్పత్తి సరయఁగా సంధి దోఁచుచు దేశ్యశబ్దములు కొన్నియఖండములుగానే భావింపఁబడును. అట్టి వేవన-క్రచ్చఱ, క్రొక్కఱియు, వికటము-ష్ట ఱెంకఱ, రూకఱ-మొ. మొదటి రెండు శబ్దములు పైలక్షణమున నొసఁగఁబడియున్నవి. ఇట్టి దేశ్యశబ్దముల కుభయయతి చెల్లును. పైపద్యమున రెండవ పాదమున 'క్రొక్కఱియు' అనుచోట నచ్చునకును మూఁడవపాదమున 'క్రచ్చఱ' అనుచో వాల్లునకు యతి చూపఁబడినది.

30. నిత్యయతి [3]

(అనంతుఁడు)

ఆ. ఏని యనుపదంబు♦తో నాది [4]విధమంది
సంధి నిత్య[5]యతుల ♦ జరగుచుండు

---

1. యతుల. 2. నొసర్ప. 3. నిత్యసమాసయతి యని ప్రమాదమున వ్రా. ప్ర. లో ముద్రితము. 4. విధమంది. 5. యతులు జరగ రాదు. ఇవి వ్రా. ప్ర. పాఠములు. 1. అచ్చు వల్లును దేశీయ మనియెడివడి .. గ్రొక్కిఱియుఁ గృతుల-అప్పకవిపాఠము. 4. పదమూఁది .. జరుగు రెంట-రంగకవి పాఠము.

న్నెట్టిక్రూరకర్ముఁ డేని సద్గతి నొందు
నిన్ను నాత్మఁ దలఁచెనేని కృష్ణ! 175

వి. విశబ్దంబులో సంధిఁగూడిన వర్ణంబున కుభయయతి చెప్పుట నిత్యయతి యనంబడు. పైపద్యమున మూఁడవపాదమున 'ఎట్టి...కర్ముఁడు+ఏని' అనుచో నచ్చునకు యతి. నాల్గవపాదమున 'నిన్ను...దలఁచెనేని' అనుచో హల్లునకు యతి.

81. ప్రభుయతి

(అనంతుఁడు)

గీ. ఓవర నన్నమ్మ యనుచోట • నూఁదఁబడక
ద్వివిధ మగుఁ [1]బ్రభునామాంత•విరమణంబు
మహి నయోధ్యకు రాజు రా•మన యనంగ
నతని పట్టపుదేవి సీ•తమ యనంగ. 176

వి. [2]ద్విత్వరహితంబులై అన్న, అమ్మ శబ్దములు (అన, అమ) పరంబులై నిత్యసంధి ఘటిల్లఁగా యతులందు స్వరవ్యంజనము లుభయమునకుఁ జెల్లుబడి యగును. పైపద్యమున మూఁడవపాదమున 'మహి-రామన' అనుచో హల్లునకును, నాల్గవపాదమున 'అతని...'సీత+అమ' అనుచో నచ్చునకు యతు లుంచఁబడెను. అన్నమ్మలు శ్రేష్ఠవాచకములు, ప్రభువాచకములు గాన దీనికిఁ బ్రభుయతి యని పేరు. అన్నమ్మ శబ్దద్వయమే కాక అయ్య, అక్క, అప్ప, అవ్వ ఇత్యాదు లిందు గ్రాహ్యములు.

---

1. బ్రభునామాంతరవిరమణము - ర్లూ. ము. పా. 2. వివరణమునఁ బూర్వరచయిత కన్న తండ్రి యనునిట్టి పదంబులయం దీప్రభువిరామము చెల్లదని అన్న అమ్మ యను రెండుపదములను మాత్రము చెప్పుటచేత సూచించునది యని వ్రాసినాఁడు. ఇది యవిచారమూలకము.

దీనికి లక్ష్యము

(భీమకవిచాటువు)

మ. ఘనుఁడన్ వేములవాడవంశజుఁడ దాక్షారామభీమేశనం
దనుఁడన్ దివ్యవిషామృతప్రకటనానాకావ్యధుర్యుండ భీ
మన నా పేరు వినంగఁ జెప్పితిఁ [1]దెలుంగాధీశ! కస్తూరికా
ఘనసారాది సుగంధవస్తువులు [2]వేగం బిచ్చి లాలింపురా.

వి. ఇందు మూఁడవపాదమున 'భీమన (భీమ+అన)' అనుచోటఁ గల అకారమునకు విశ్రమస్థానమున 'తెలుఁగ+అధీశ' అనుచోఁ గల అకారమునకుఁ జెల్లుబడి యని యెఱుంగునది.

32. విభాగయతి

(అనంతుఁడు) [3]

తే. సంఖ్యకుం బరిమాణసంజ్ఞకుఁ దనర్చు
శబ్దములపై విభాగోక్తి సరణి సంఘ
టించినప్పుడు యతులు రెండేసి యగు ను
పేంద్రుఁ డిచ్చు [4]ధనము మోపెండేసి యనఁగ. 178

వి. విభాగమును దెల్పుచోట సంఖ్యకుఁ బరిమాణార్థక మగు 'ఏసి' పరంబై నిత్యసంధి ఘటిల్లనేని యచ్చునకైనను హల్లునకైనను యతి పొసఁగును. మూఁడవపాదమున హల్లునకు నాల్గవపాదమున (ఉప+ఇంద్ర...... మోపెఁడు+ఏసి) అచ్చునకు యతులు చూపఁబడినవి.

---

1. గళింగాధీశ. 2. వేగం దెచ్చి లాలింపురా, లాలింపరా. 3. ఈపద్యము కవిరాక్షసచ్ఛందములోనిదిగా రంగకవి చెప్పినాఁడు. అం దీక్రింది పాఠభేదము గలదు. సంఖ్యకును బరిణామ...విభాగోక్తి సంఘటించు నప్పుడు యతులు రెండేసి యగు నుపేంద్రుఁ, డిచ్చుచుం డర్థమును మోపెఁడేసి యనఁగ. 4. నర్థము.

ఇందులకు లక్ష్యము

క. [1]ఆసేనలఁ గని కినిసి మ
హాసాయకవృష్టి ముంచి ♦ యధికులపై నై
దేసి పదేసి మఱియు నూ
ఱ్ఱేసి శరములు నిగిడించె ♦ రిపు లదరంగన్. 179

వి. పైపద్యమున నాలవపాదమున నున్న '(నూఱు+ఏసి) నూఱేసి' యను పరిమాణసంధిఁ గూడినశబ్దములోని ఉకారమునకు యతిస్థానముననున్న రేఫమునకు యతి చెప్పఁబడినది. ఇది హల్మైత్రికి లక్ష్యము. సంధి విడఁదీసి యచ్చుతో యతిమైత్రియుఁ జెప్పవచ్చునని యెఱుంగునది.

33. కాకుస్వరయతి

(అనంతుఁడు) [2]

క. [3]కాకుస్వరయతి యగు నితఁ
డే కదలక జలధిఁ బవ్వళించె ననఁగఁ బ్ర
శ్నాకలితదీర్ఘ మగు నితఁ
డే కవ్వడి రథముఁ గడపె ♦ నిమ్ముల ననఁగన్. 180

వి. ఏవార్థక ప్రశ్నార్థక సంబుద్ధ్యాదులందు దీర్ఘాంతస్వరము వచ్చును. అట్టిది కాకుస్వరము. అట్టి కాకుస్వరము హల్లులోఁ జేరియున్నప్పు డుభయ యతి చెల్లును. రెండవపాదమున ఇతఁడు+ఏ - ఇతఁడే - ఏవార్థకము. హల్లు

1. ఇది యెందలి పద్యమో తెలియకున్నది. 2. అథర్వణచ్ఛందము లోనిదిగా రంగకవి వ్రాసినాఁడు. సరికాదు. 3. కాకుస్వరయతు లగు నితఁ, డేకతమున జలధిఁ బవ్వళించె ననఁ బ్ర,శ్నాకలిత దీర్ఘ మున నితఁ,డే...వ్రా. ప్ర. పా - ఇందుఁబూర్వమునఁ బ్రశ్నార్థకము, ఉత్తరమున నేవకారార్థము, రెండవపాదమున క ద ల క భేదయతి.

నకే యతిమైత్రి ఘటింపఁబడినది (నవ్వ+డించె). నాలవపాదమున కవ్వడి రథముఁ గడపె నితఁడే. ఇతఁడా యని ప్రశ్న. ఇతఁడు+ఏ అనుచోట వచ్చు నకు యతిమైత్రి (కడపె+ఇమ్ముల).

మఱియొక లక్ష్యము

(అనంతుఁడు)

తే. వరుస దీర్ఘాంతసంబుద్ధివచన[1]యతుల
కమరుఁ గృతులందుఁ గాకుస్వరము సహస్ర
నామశోభితగోపకృష్ణా యనంగ
నమరవందిత గోపకృష్ణా యనంగ. 181

వి. సంబోధనదీర్ఘాంత కాకుస్వరయతిని చెప్పుచున్నాఁడు. మూఁడవ పాదమున 'నా-ష్ణా' లకు యతి. హల్లులమైత్రి. నాల్గవపాదమున 'అమర-ష్ణా' అకారమునకు సంబుద్ధి దీర్ఘాకారమునకు యతి. అచ్చులమైత్రి.

34. ప్లుతయతి

(భీమనఛందము)[2]

క. ప్లుత మనఁ బరఁగుఁ ద్రిమాత్రా
న్వితవర్ణము దానిమీఁద • వితతస్వరముల్
[3]కృతి నయ్యక్షరములు చనుఁ
జతురాననచతుర వల్లు • [4]చక్కటిఁ జెల్లున్. 182

---

1. వచనయతులు నమరు - సు. సా. యతుల, కదరుఁ గాకుస్వరంబు నరమసహస్ర - అనంతునిఛందము - ద్వితీయముద్రణము. యతి భంగ మేర్పడుచున్నది. 'యతుల కమరు' అని యుండవలె. 2. అనంతునిఛందమని యా. సులక్షణము. 3. కృతిపై నక్షరములు చనుఁ జతురాననసదృశ - యా. సు. 4. చక్కటి కెల్లన్. సు సా.

వి. ఒక్కమాత్రకాలమున నుచ్చరింపఁబడు వర్ణము లఘువు. రెండు మాత్రల కాలమున నుచ్చరింపఁబడువర్ణము గురువు. మూఁడు మాత్రలకాలమున నుచ్చరింపఁబడు వర్ణము ప్లుతము. ప్లుతాక్షరమును గురువుగానే లెక్కింపవలెను.

(భీమనఛందము)

క. దూరాహ్వానమునందు మ
హారోదనగానసంశయార్థముల [1]తుదన్
జేరువఁ దగ నాద్యచ్చుల
నారూఢిగఁ బ్లుతము వడి మహాత్త్వము మీఱున్. 183

వి. దూరముననుండువానిం బిలుచుట, ఏడ్చుట, పాడుట, సంశయపడుట యనునర్థములం దుచ్చరించు శబ్దాంత్యవర్ణము పాదము మొదట నైనను యతిస్థానమందైనను నుండెనేని దానిమీఁద ప్లుత మవశ్యముగా నుండును గాన హ్రస్వదీర్ఘములతోఁ గూడిన హల్లుమీఁద న చ్చాఁదక పోయినను నావ్యంజనస్వరములు రెండును విశ్రమమునకుఁ జెల్లును.

ఇందులకు లక్ష్యము

[2] (భాస్కరరామాయణము)

ఉ. *ఏజనకాత్మజన్ దశరథేశ్వరుకోడల రాముభార్యఁ జుం
డో జనులార యడ్డపడరో సురలార సురారి కంచు నం

---

1. తుదిన్, జేరువ నగునాద్యచ్చుల నారూఢిం బ్లుతము...... మెఱయన్ - భూ. సు. పా. జేరువలో నాద్యచ్చుల,లో రూఢిన్ బ్లుతము వడి మొదల్కొని నిలుచున్ - పాఠాంతరము. 2. భూ. సు. లో నీపద్యము లేదు. అత్తటి లక్ష్యశూన్యమగు. భీమనఛందములో నైత మీ లక్ష్యము కలదు. తక్కిన ఛందములందు నున్నది గానఁ జేర్పఁబడె.

భోజదళాక్షి శైలవన • భూములు దాఁటుచు భీతి నేఁగుచో
నీజలరాశిఁ జూచి మది • నెంత దలంకెనొ యేమి సేయుదున్.

వి. ఇందు రెండవపాదమునఁ బ్లుతయతి. చూడు+ఓ...అడ్డపడరు+ఓ ప్లుతస్వరమైత్రి. ఇది రోదనప్లుతము.

35. అఖండవడి

(భీమనఛందము)

ఉ. మానుగ విశ్రమాక్షర [1]సమన్వితమై స్వర మూఁదినం దదీ
యానుగుణాక్షరంబె కొనియైనను జెప్పఁగవచ్చు నీక్రియన్
భానుసహస్రభాసి వృషభాధిపుఁ డన్నటు లర్థయుక్తమై
[2]పూనినచో నఖండయతి • పొల్పగు నాదికవిప్రణీత మై. 185

వి. యతిస్థానమునందుఁగాని, పాదాదియందుఁగాని యీ రెండిటిలో నొకచోటనైన నేహల్లుమీఁద స్వర మూఁదుచున్నదో, రెండవచోట స్వరమూఁదకపోయినను, నా హల్లునకుఁ జెల్లుబడియైన వర్ణముతో జెప్పుటచే యఖండయతి యనఁబడును. అనఁగా సచ్చంధియందుఁ బరస్వరము పూర్వహల్లుతోఁ గూడి యతిస్థానమందుఁగాని పాదాదియందుఁగాని యుండునేని యాశబ్దము నఖండముగా గ్రహించి విడఁదీయక హల్లుతోనే మైత్రి గావించుట. స్వరమూఁదుట యనఁగా బరస్వరము పూర్వపదాంతాక్షరముతో సంధించుట. ఇచ్చట మూఁడవపాదము మొదటనున్న 'భాను' అనుపదము మొదటనున్న భకారమునకు విశ్రమస్థానమునందు వృషభ+అధిపుఁడు అని యుండఁగా స్వరమూఁది సవర్ణదీర్ఘసంధియై యఖండశబ్దముగా గ్రహింపఁబడుటచే నందలి 'భా' యను నక్షరముతో యతిమైత్రి చెల్లెను.

---

1. సమంచితమై. 2. పూని యఖండనామయతి.

ఇందులకుఁ గొన్ని లక్ష్యములు †

(భారతము - ఆదిపర్వము)

క. *నావచనమున నసత్యము
గావించుట నీకు గొంతి ♦ కడునెయ్యమునన్
నీవగచినయాయర్థము
సూవె మనంబున[1]ను దలఁచు♦చుండుదు నెపుడున్. 186

వి. నాల్గవపాదమున సూ తలఁచుచు+ఉండుదు = తలఁచుచుండుదు-యతిమైత్రి.

(ఉద్యోగపర్వము)

క. *తమతండ్రి భంగి నీకును
సముచితముగ భక్తిఁజేసి ♦ సజ్జనమతమా
[2]ర్గమునఁ జరింపంగా నమ
లమతీ నీకన్నకొడుకు ♦ లట్లరయఁ జనున్. 187

వి. కొడుకుల+అట్లు-కొడుకులట్లు. అమల - యతిమైత్రి.

(ఆనుశాసనికపర్వము)

క. *అతిథి నినుఁ గోరెనేనియు
[3]మతిఁ గింకిరిపడక యో♦మాసపడక నీ
వతనికిఁ బ్రియంబు సలుపుము
సతికిం బతిపనుపు సేయఁ ♦ జను నెల్లవిధమున్. 188

వి. మతి...ఓలము+ఆస - ఓలమాస - యతిమైత్రి.

---

† వైపద్యములందలి యఖండవడిపాఠములు దొలఁగింపఁబడి యిప్పటి ముద్రితభారతమునకు ఆప్పకవీయమునను గానవచ్చెడు పాఠభేదములు. 1. తలంతు+సుందరి. 2. ర్గమునను జరియింపంగా, నమలమతీ కన్నకొడుకు లట్లరయ. 3. అతికింకిరిపడక.

(ఆరణ్యపర్వము)

చ. *ఉరమునయందుఁ గన్నులు పృ
♦థూదర దేశమునందు నోరు ప్ర
స్ఫురితభుజద్వయంబు ను స
♦ముజ్జ్వలదున్నతభావముం గరం
బరుదుగ నుగ్ర మైనవికృ
♦తాకృతితోడ నశేషసత్వఘు
[2]స్మరుఁ డగుచున్నవాని దివి
♦జారిఁ గబంధునిఁ గాంచి రచ్చటన్. 139

వి. స. దివిజ+అరి = దివిజారి - యతి.

(ఉద్యోగపర్వము)

చ. *అని మది నిశ్చయించి తగ♦నందఱుఁ బిల్వఁగఁ బంచి వారితో
ననిచినమాటలాడి విన♦యంబునఁ బ్రార్థన సేసి మీరు మా
కొనరినసైన్యము ల్పదునొ♦కొంటికిఁ బ్రాభవ మాచరింపఁజొ
చ్చిన సకలంబు నొప్ప నభి♦షేకముఁ గైకొనుఁ డుత్సవంబునన్.

వి. మాకు+ఒనరిన = మాకొనరిన - పదునొకొంటి - యతి.

(భాస్కరరామాయణము)

ఉ. అన్నవు తండ్రియట్ల విను ♦ మంతియకాదట మీఁద రాజ వే
[3]మన్నఁ గొఱంతలేదు మణి♦మండనముఖ్యము లైనకానుకల్
మున్నుగ సీత నిచ్చి జన♦లోకపతిం గని నన్నుఁ బ్రోవుమీ
సన్నపుఁగార్యము ల్వలదు♦సందియ మే లటుగాక తక్కినన్.

---

1. (గులధూమిధరోన్నత. 2. అశేషసత్వసంహారుఁ డగుచున్నవాని.
3. వేమన్న .. మణిహారము లాదిగఁ జెక్కకానుకల్.

వి. విమి+అన్న = వితన్న - మణిమ్మంటన - యతిమైత్రి.

(భాస్కరరామాయణము)

ఉ. *ఓకపివీరులార ! సుగు•ణోదధి నీరఘురాము సర్వలో
[1]కైకశరణ్యునిం గొలువఁ • గా నిట వచ్చితి నొండుగాదు నా
రాక మహా•పరాధి నగు • రావణుతమ్ముఁడ నే విభీషణా
ఖ్యాకుఁడ వీరు నాసచివు • లర్కకులాగ్రణితోడఁ జెప్పరే.

వి. లోక+ఏక = లోకైక...గా యతిమైత్రి.

(దేవకీనందనశతకము)

మ. *చతురంభోధిపరీతభూవలయ[2]రా•జానీకకోటీరరం
జితమాణిక్యవిరాజితచ్చరణరా•జీవుండు ధర్మాత్మజుం
డతికార్పణ్యముతోడ మత్స్యపతిఁ దా•నాసింపఁడే నీమశా
శ్వతకారుణ్యము గల్గునంతకును గృ•ష్ణా! దేవకీనందనా!

వి. చ...రాజ+అనీక = రాజానీక - యతిమైత్రి.

అవ. అక్షౌహిణీ శబ్దమునకు లక్ష్యలక్షణములు చెప్పుచున్నాఁడు.

క. పూనుకొని యక్షశబ్దము
పై।నూహిని శబ్దమున్నఁ • బటువృద్ధి యగున్
మానుగ గుణముం జెల్లును
దాన నఖండంబు స్వరము • దనరున్ గృతులన్. 194

వి. అక్షశబ్దమున కూహినీశబ్దము పరంబగునపుడు 'అద్గుణః' అను సూత్రముచే గుణసంజ్ఞ గలఓకారంబు వచ్చును. అప్పుడు 'అక్షోహిణి' అని రూపంబు సిద్ధించును. మఱియు 'అక్షా దూహిన్యా ముపసంఖ్యానమ్' అను

1. లోకైక...గొలువ నిప్పుడు వచ్చితి. 2. రాజన్యాలికోటీర.

సూత్రముచే వృద్ధిసంజ్ఞ గలయౌకారము వచ్చుటచే అక్షౌహిణి యనియుం రూపాంతరంబు గలదు. కనుక ఓకారమునకుఁ జెల్లుబడి యగునచ్చుతోనైనను, ఔకారమునకుఁ జెల్లుబడి యగునచ్చుతోనైనను యతి చెప్పవచ్చును. వీనికి అఖండయతియుఁ జెప్పవచ్చు. అనగా హల్లుతో మైత్రి సేయవచ్చు.

మఱియు నితరగ్రంథములనుండి యుదాహరణము చెప్పఁబడుచున్నది.

(కవిజనసంజీవని) [1]

ఆ. లక్షణాన్వితముగ • నక్షశబ్దంబుపైఁ
దనర నూహి నను • వంబు వెలయు
నపుడు వృద్ధి సెప్పఁగను గుణంబును జెల్లు
నాగుణం బఖండ • మై చెలంగు. 195

వి. ఇదియును స్పష్టార్థము గాన మున్ను వ్రాసినలక్షణంబె యూహించునది.

ఇందులకు లక్ష్యములు

(ఉద్యోగపర్వము)

క. *బాహాబలఘనుఁడు భీముఁడు
సాహసరసికాత్ముఁ డయిన • సాత్యకియు మహో
గ్రాహవభూమి సహస్రా
క్షౌహిణు లట్లగుట మీరు • చూడరె యొందున్. 196

వి. ఇందు అక్షౌహిణి యనుగుణసంధిఘటితరూపము గలదు. అఖండయతి చేయఁబడియున్నది.

---

1. కవిజీవసంజీవమని పూర్వులక్షణము. ఇదియే కవిజనసంజీవని కాఁబోలు. ఇప్పుడ్య దున్నదో లేదో? కవిజనసంజీవని సమగ్రముగా లభింపకున్నది.

(జైమినిభారతము)

సీ. స్ఫురదడింపుచు దశాక్షౌహిణీసైన్యంబు
లనిశంబు గోలగోల మనుచునుండ... 197

వి. ఇందు వృద్ధిసంధిరూపమున నఖండయతి చెప్పఁబడిరెను. స్వరముతో మైత్రి గల లక్ష్యములు చెప్పఁబడలేదు. అవి సాధారణములు. ఇం దఖండయతి మాత్రమే గ్రహింపఁబడిన దని యెఱుంగునది.

36. సౌభాగ్యయతి

(లక్షణచూడామణి)

తే. ఉభయములు సెల్లుయతులు రెండొక్కపదము
నందు నెలకొన్న సౌభాగ్యయతి సెలంగుఁ
బ్రాంచితామరవినుత వేదండవరద
నాకరిపుశిక్ష శౌరి యనంత యనఁగ. 198

వి. ఉభయయతి చెల్లునట్టిశబ్దములు రెండొక పాదమున నిలిచి యూనసంధ్యక్షరము రెండింటికి యతిమైత్రి ఘటించుట సౌభాగ్యయతి యనఁబడును.

మూఁడవపాదమున ప్రాంచిత (ప్ర+అంచిత), వేదండ (వేద+అండ) అనుశబ్దము లుభయయతి చెల్లునవి. అవి రెండేకపాదమునసుండి వానిలోని అకారము యతిమైత్రి నొందెనని యెఱుంగునది. ఇట్లే నాల్గవపాదమున నాక (న+అక), (న+అంత) అనంత = అనుశబ్దములలో అకారస్వరమైత్రి.

లక్ష్యము

(భారతము)

క. భండనమున నెదిరినరిపు
మండలముల నెల్లఁ గినిసి మర్దించి మదో

ద్దండుండై కవ్వడి మా
ర్తాండసుతుం దోడరి పోరెనాకులు మెచ్చన్. 199

వి. ఇందు నాలవపాదమున మార్తాండ యనుచోట సంధి నున్న అకారమునకు (మృతం అండం బ్రహ్మాండం జీవయతీతి మార్తాండః) యతిస్థానమున నాకశబ్దములోని అకారమునకు (కం సుఖం, తన్న భవతీతి అకం దుఃఖం, తత్ర తన్నాస్తీతి నాకః)యతి చెల్లినది. మార్తాండనాకశబ్దములు రెం డుభయయతి ఘటనాయోగ్యములు. ఒకే పాదమున నెలకొనుటచే సౌభాగ్యయతికి లక్ష్యముగా నొసఁగఁబడినది.

† ప్రాసయతి

(లక్షణచూడామణి)

తే. పాకశాసనసుతుఁడు లో • కైకవీరుఁ
డనఁగఁ దగుఁ బ్రాసవిరతు లి • ట్లలరు నేని
చారుతరహాసకీర్తి ప్ర • చారుఁ డనఁగ
[1]బ్రాసయతి గాదు; వర్గువు • పంకజాక్ష! 200

† ప్రాసవిరతి యనగనేమో యీ లక్షణమునఁ జెప్పఁబడదు. ఈ క్రింది రీతి నవరించిన బాగుండును.

సీసముల గీతములయందుఁ • బ్రాసమైత్రిఁ
జేసి యతులను విడనాడఁ • బ్రాసవిరతి,
పాకశాసనసుతుఁడు లో • కైకవీరుఁ
డనఁగ లక్ష్యంబులై యొప్పు • వనరుహాక్ష.

ఇందు నాల్గవపాదములందును బ్రాసయతిమైత్రి. పై సులక్షణసార పద్యోత్తరార్థవిషయము నిరర్థకమని తోఁచుఁగునది.

1. ప్రాసయతి. గాదు వర్గువు, అనురీతి విరామచిహ్నము మార్పుతో తా. ముద్రణమున నున్నది. ఇం దర్థము వ్యత్యస్తమగును.

వి. ప్రాస మనఁగాఁ బాదమునందు రెండవయక్షరము. మొదటియక్షరమునకుఁ దగినవిశ్రమంబు చెప్పక ప్రాసము ననుసరించి యతి చెప్పుట ప్రాసయతి యనఁబడును.

ఇచ్చట మొదటిపాదము మొదటియక్షరము 'పా,' యతిస్థానమున 'కై', వీనికి యతిమైత్రి చెప్పక రెండవయక్షరమగు 'క' యను ప్రాసమునకు 'కై' యను యతిస్థానము రెండవయక్షరమగు 'క' యను ప్రాసముతో మైత్రి చెప్పఁబడినది గాన నిది ప్రాసయతి యనంబడును. ఈప్రాసయతి తేటగీతి ఆటవెలఁది సీసము అను మూఁడుజాతిపద్యములందుఁ జెప్పనగు. యతి కుదురనిచోఁ బ్రాసయతి చెప్పుదురని యోజింగునది. గీత సీసములందుఁ బ్రాసయతి యైచ్ఛికము. లయగ్రాహ్యాదులందు నిర్బంధము.

ఇట్లు మూఁడవపాదమున 'చాయ' 'చారు' అని ప్రాసయతులు రెండును కలిసియున్నవి గాన నిచ్చోట వర్గయతియే గ్రహింపవలయును గాని ప్రాసమును గ్రహింపఁగూడదని కవి యభిప్రాయము. ఇట్లు ప్రాసమును నిషేధించుటవలనఁ బ్రయోజనం బెద్దియో తెలియలేదు.

అగ్రాహ్యయతులు

(యశవర్గద్వయయతి)

క. యశ వర్గద్వయమునకును
విశదము దమయక్షరములు ♦ వెలయఁగ వళ్లోఁ
గుశల మగుపదము ధరలో
శశి నోఁదలఁ దాల్చునతఁడు ♦ హరుఁడనుమాడ్కిన్. 201

వి. య, ర, ల, వ—ఇవి నాలుగును అంతస్థములు అనఁబడును. శ, ష, స, హ—ఇవి యూష్మము లనఁబడును. అంతస్థము లొండొంటికి విశ్రమమునందు మిత్రములగును. అట్లే శ, ష, స, హ లు దమలోఁ దాము యతియగు

నొప్పును. య, ర, ల, వ లు నాల్గు చెల్లుటకు అంతస్థ్సయతి యని పేరు. శ, ష, స, హ లు మిత్రము లగుటకు ఊష్మయతి యని పేరు.

ఈలక్షణపద్యమున నాలవపాదాదినున్న శవర్ణమునకును యతిస్థానముననున్న హకారమునకును యతిసెలంగెనని లక్ష్యము తెలియంగవలయును. ఈయతి గ్రామ్యముగాదని ప్రయోగింపరాదని తెలియుంగునది

6. ప్రాసప్రకరణము

ప్రాసలక్షణము

అవ. యతిప్రకరణముఖంబుననే 'చరణాద్యక్షరమే వడి చరణంబు ద్వితీయవర్ణసమితియె ప్రాసం, బరయంగఁ బ్రాసం బొక్కటి, చరణంబుల వళ్ళు వేఱై జగతిం జెల్లుఁ' అను పద్యమునందుఁ బ్రాసనిర్వచనము సేయఁబడెను.

ప్రతిపాదమందు ద్వితీయాక్షరము ప్రాసము. ప్రాసపూర్వాక్షరము గురులఘువులలో నెయ్యది తొలిచరణమున నిలుచునో యట్టిదే తక్కిన యెల్ల చరణంబుల నిలుపవలయు. ప్రాసాక్షరము తుల్యము. అనఁగా సమానహల్లు నాల్గుపాదముల నిలుపవలయు. స్వరభేదమైన బాధకము గాదు. ప్రాసాక్షరము సంయుక్తముగాఁగాని పూర్ణబిందుపూర్వకముగాఁగాని యున్నచో నన్నిపాదముల నట్లే యుండవలయు. ఇందలి పద్యములందు లక్ష్యము లూహ్యములు. ప్రాసమైత్రీ విశేషములు:—

---

1. ఈప్రకరణమునందుఁ బ్రాసలక్షణాదికము పూర్వముద్రిత సులక్షణసారమం దించుకయుఁ గానరాదు. శబ్దాలంకారప్రాసములు మాత్రము వెలయుచున్నవి. అవతారికయందుఁ బ్రాసలక్షణము చెప్పఁబడినది. లక్ష్యముల కితరచ్ఛందములఁ జూచుకోవలెను. పాఠకుల సౌకర్యముకొఱకుఁ బైయవతారికోద్ధరితము.

లళలు, ఋరలు, నణలు, రఱలు, లడలు, దధలు, థఠలు పరస్పరము ప్రాసమైత్రి నందును. ఇందులకు మహాకవుల ప్రయోగములు గలవు. అన్యత్ర లక్ష్యంబు లరయునది.

శబ్దాలంకార ప్రాసములు

షడ్విధ ప్రాసములు

(భీమనచ్ఛందము)

క. [1]భాసురము లగుచు సుకర
ప్రాసాను ప్రాసదుష్కర ప్రాసాంత్య
ప్రాసద్వి ప్రాసత్రి
ప్రాసము లన షడ్విధములు ప్రాసము లుర్విన్. 202

వి. సుకరప్రాసము, అనుప్రాసము, దుష్కరప్రాసము, అంత్యప్రాసము, ద్విప్రాసము, త్రిప్రాసము అని ప్రాసము లాఱు తెఱంగులై యుండు.

(1) సుకర ప్రాసము

(భీమనచ్ఛందము)

క. పరమోపకార! ధరణీ
[2]సురవరసురభూజ! [3]సుగుణ ♦ సుందర! తరుణీ
స్మరనిభ! [4]సుకర ప్రాస మ
మరఁ జెప్పఁగఁ గృతులఁ జెల్లు ♦ మల్లియరేచా! 203

1. ప్రాసంబులమరు - పూ. ము. పా. 2. షడ్విధములఁ బరఁగును కృతులన్ (రేచా) - భీమనఛందము పా. 3. సురగురు గురుభూమిసుర - పూ. ము. పా. 4. వణిజ. 5. సుకరప్రాస మమరుగఁ గృతులందు నొప్పు సత్కవిచరితా - భీమనఛందము పా.

వి. ఇచ్చటఁ బ్రాసస్థానమునం దున్న రేఫము అకారముతోఁ గూడినది గానఁ బ్రతిపాదమునను నచ్చటచ్చటను నట్టి రేఫముతో బ్రయోగించుటచేఁ నిది ముకరప్రాస మనఁబడియె.

(2) అనుప్రాసము

(అనంతుఁడు)

క. విప్రప్రకర[1]మునిప్రీ
తిప్రద! సుప్రభవ! యప్రతిమదోఃప్రభవా!
విప్రణుత! సుప్రసన్న! య
నుప్రాసప్రవణ మిది మఱు ప్రియచరితా! 204

వి. ఈపద్యమునఁ గల్లయెడలను, మఱియుఁ బ్రాసస్థానమునను రేఫయుక్తపకారముం బ్రయోగించుటం జేసి యిది యనుప్రాస మనఁబడియె.

(3) దుష్కరప్రాసము

(అనంతుఁడు)

క. దోఃకకీలితమణికటక! యు
రఃకలితరమాభిరామ! [2]రాజితసుగుణాం
తఃకరణ! [3]ఖండితారి శి
రఃకందుక! యనిన దుష్కరప్రాస మగున్. 205

వి. ఇచ్చట ప్రతిపాదమునను ప్రాసస్థానమునం దున్న పరుషసంజ్ఞ గల కకారము విసర్గపూర్వకంబై యున్నది గాన నిది దుష్కరప్రాసం బగును.

1. ముఖప్రీతి ప్రకమాప్రమితవాక్ప్రౌఢి ధీప్రవరాళిప్రణుత - పూ. సు. పా. 2. రంజితసుగుణా. 3. ఖండితతమఃకి...పూ. సు. పా.

(4) అంత్యప్రాసము

(అనంతుఁడు)

క. అగణితవిభవస్ఫూర్తీ!
నిగమాగమసతతవినుత • నిర్మలమూర్తీ!
జగదభిరక్షణ[1]వర్తీ!
యగు నంత్యప్రాస మిట్లుదంచితకీర్తీ! 206

వి. ఈపద్యమునఁ బ్రతిపాదముకడను 'ర్తీ' యని చెప్పఁబడియుండు టచే నిది యంత్యప్రాస మనఁబడియె.

(5) ద్విప్రాసము

(అనంతుఁడు)

క. కంజనయన! భవభీతివి
భంజన! శుకశౌనకాది • బహుమునిచేతో
రంజన! ద్వంద్వప్రాస మ
నం జను నిప్పాటఁ బల్కినం గృతులందున్. 207

వి. ఇప్పద్యంబునందు 'జన' 'జన' 'జన' జను' అని ప్రాసస్థానములందు రెండేసి యక్షరములు జంట జంటగాఁ బ్రయోగించియున్నందువలన నిది ద్విప్రాస మనఁబడు.

(6) త్రిప్రాసము

(అనంతుఁడు)

క. తా నవనీతప్రియుఁ డన
దానవనిర్మూలనైక • [2]తత్పరుఁ డన స

1. మూర్తీ-పూ. ము. పా. 2. తత్పరుఁ డనఁగన్, మాని యీతుండు నునన్-పూ. ము. పా.

స్థానివినుతుఁ డన నతసుర
ధేను వనఁగఁ గృతులయందుఁ ద్రిప్రాస మగున్. 208

వి. ఇట నాలుగు పాదంబులాదునం బ్రాసస్థానంబునందు మూఁడేసి యక్షరములు క్రమముగాఁ జెప్పఁబడియున్నందున నిది త్రిప్రాస మనఁబడియె.

7. అక్షరగుణదోషవిచార ప్రకరణము

అవ. ఈ ప్రకరణమునఁ గావ్యాదిం బ్రయోగించు నక్షరముల శుభాశుభాదిలక్షణములను విస్తరంబుగాఁ దెలుపుచున్నాఁడు.

పంచభూతబీజాక్షరములు

(పాదాంగచూడామణి) [1]

(1) వాయుబీజాక్షరములు

క. పరఁగఁగ అ ఆ ఏ లును
వరుసఁ గచటతపయషలు ధ్రువంబుగఁ బవియుఁగా
ధరఁ బవనబీజములు గో
వరవాహన సకలలోకవందితచరణా! 209

వి. అ, ఆ, ఏ, క, చ, ట, త, ప, య, ష యను పదియక్షరములును వాయుబీజాక్షరము లనఁబడును.

(2) అగ్నిబీజాక్షరములు

క. క్రమమున ఇ ఈ ఐ లును
రమణ ఖ ఛ ఠ థ ఫ రసలును రాజిలుఁ బవియుఁగా
సమముగను దహనబీజము
లమరఁగఁ దలపోయ శంబరాంతకహరణా! 210

1. ఇది మల్లనకృత మందురు.

వి. ఇ, ఈ, ఐ, క్ష, ఛ, ఠ, ఢ, ఫ, ర, ష యను పదియక్షరములును అగ్నిబీజాక్షరము లనఁబడును.

(3) భూబీజాక్షరములు

కం. మున్నుగ ఉ ఊ ఓ లును
నెన్నఁగ గజడదబలహలు • నీధరఁ బదియుం
బన్నగ భూబీజంబులు
పన్నగవరశయనబాణ • పన్నగభరణా! 211

వి. ఉ, ఊ, ఓ, గ, జ, డ, ద, బ, ల, హ యను నీపదియును భూబీజాక్షరము లనఁబడును.

(4) ఉదకబీజాక్షరములు

కం. ధీరత ఋ ౠ ఔ లును
సారపు ఘ ఝ ఢ ధ భ వ శ లుపరఁగ బదియుం
దోరపుజలబీజంబులు
ఘోరాసురపురవిదార • గోధ్వజకలితా! 212

వి. ఋ, ౠ, ఔ, ఘ, ఝ, ఢ, ధ, భ, వ, శ యను నీపదియును నుదకబీజాక్షరము లనఁబడును.

(5) ఆకాశబీజాక్షరములు

కం. ఌ ౡ అం ఙ ఞ ణ న మ లు
సల్లలితములై వెలుంగు • శ క్ష లు పదియుం
జెల్లు గగనబీజము లని
తెల్లముగా వాసవాది • దివిజస్తుత్యా! 132

వి. ఌ, ౡ, అం, ఙ, ఞ, ణ, న, మ, శ, క్ష అను పదియక్షరములును నాకాశబీజాక్షరము లని చెప్పఁబడును.

ప్రథమము	వాయుబీజములు	అ	ఆ	ఏ	క	చ	ట	త	ప	య	ష
ద్వితీయము	అగ్నిబీజములు	ఇ	ఈ	ఐ	ఖ	ఛ	ఠ	థ	ఫ	ర	స
తృతీయము	భూబీజములు	ఉ	ఊ	ఓ	గ	జ	డ	ద	బ	ల	హ
చతుర్థము	ఉదకబీజములు	ఋ	ౠ	ఔ	ఘ	ఝ	ఢ	ధ	భ	వ	ళ
పంచమము	ఆకాశబీజములు	ఌ	ౡ	అం	ఙ	ఞ	ణ	న	మ	శ	క్ష

పైచక్రములో మొదటి రెండువరుసలు తప్పు తక్కినవి నిలువుగాఁ జదివిన వర్ణక్రమ మేర్పడును. 3. ఏ, ఐ, ఓ, ఔ, అం. 4. క, ఖ, గ, ఘ, ఙ ఇట్లు తక్కినవరుసలలో నెఱుఁగవలయును. కావున ఏకారము మొదలు 'అం' వరకును, క మొదలు, 'క్ష' వఱకును వరుసగా వాయు, అగ్ని, భూ, జల, ఆకాశబీజము లని యెఱుఁగవలయును.

క—వాయుబీజము. గ—భూబీజము. ఙ—ఆకాశబీజము. ఖ—అగ్ని బీజము. ఘ—జలబీజము.

ఇట్లే తక్కిన వర్గములలోను, యాది పదివర్ణములలోను దెలియ వలయును.

పంచభూతబీజాక్షరఫలంబులు

(భీమనఛందము)[1]

మ. క్షితిబీజంబులు సంపద ల్వొదలఁ బో
షించుఁ బయోబీజము

1. రంగకవి యిది కవిసర్పగారుడము లోనిదిగాఁ జెప్పె.

ల్పతతంబుల్ బ్రమదం బొనర్చు శిఖిబీ
జంబుల్ మృతుం జేయు మా
రుతబీజంబులు శోకవార్ధిఁ బడఁగాఁ
ద్రోయు న్నభోబీజముల్
పతి నత్యంతదరిద్రుఁ జేయు [1]మిగులం
బద్యాది నొందించినన్. 214

వి. గ్రంథాదియందు భూబీజాక్షరంబు లిడిన నాకృతి నందినవానికిఁ
గలసంపదల నిచ్చి పోషించును. ఉదకబీజంబు లుంచిన నెల్లప్పుడు సంతసం
బొదవును. అగ్నిబీజంబు లైనచోఁ గృతిపతిని జంపును. వాయుబీజము లంకిత
మొందినవానికి సర్వదా దుఃఖముఁ గల్గించును. ఆకాశబీజములు దారిద్ర్యం
బొదవించును గానఁ గవీశ్వరుండు దెలిసి ప్రయోగింపవలెను.

అమృతాక్షరవిషమాక్షరములు

(గోకర్ణచ్ఛందము)

క. అమృతాక్షరములు హ్రస్వము
లమరఁగ దీర్ఘములు విషము లనఁబడు వీనిన్
గ్రమమున క చ ట త ప య శ ష
సముదయమును దెలిసి నిలుపఁ జనుఁ బద్యాదిన్. 215.

వి. హ్రస్వాక్షరము లమృతాక్షరము లనియు, దీర్ఘాక్షరము లన్నియు
విషమాక్షరము లనియుఁ జెప్పఁబడును గాన నేఁబది వర్ణములలో వీని క్రమంబుఁ
దెలిసికొని గ్రంథము నారంభించు పద్యము మొదటఁ బ్రయోగింపఁదగిన
వర్ణములే ప్రయోగింపవలయును.

క. తెలియఁగ ఘోషాక్షరములు
నెలవుగఁ బద్యాదియందు నిలిపినచోటన్

1. మొదలం బద్యాది (భీమన పా.) (గృతులం బద్యాది-రంగకవి. పా.

నలమటఁ బొందియుఁ గృతిపతి
పలుమఱు వెత నొంది దైన్య•పాటుం జెందున్. 216

వి. వ్యాకరణమందు గ, ఘ, ఙ, జ, ఝ ఞ, డ, ఢ, ణ, ద, ధ, న, బ, భ, మ, య, ర, ల, వ — కీయక్షరములు ఘోష మనుసంజ్ఞ గలవి. ఈ యక్షరములను గృత్యాదియందుఁ బ్రయోగించినయెడల నాకృతి నందిన వాఁడు రాజ్యభ్రష్టుఁడై దారిద్ర్యము నొంది సకలకష్టములు ననుభవించును.

(ఉత్తమగండచ్ఛందము)

క. అ క చ ట త ప య శ లెనిమిది
ప్రకటితగిరిబుతుల మూఁటఁ • బదునొక్కంటన్
వికటముగఁ బెట్టి పద్యము
సుకవులు సత్ప్రభుల కిడ రం•శుభకర మగుటన్. 217

వి. అ, క, చ, ట, త, ప, య, శ అను నీ యెనిమిది యక్షరంబులు పద్యము మూఁడింట, నాలింట, యేడింట బదునొక్కంటను బ్రయోగించినఁ గెలుపు గలుగును గాన సుకవు లటులఁ బ్రయోగించి పద్యములఁ బ్రభువుల కంకితము చేయరు.

(అనంతునిఛందము)

క. పుర శర [1]రస గిరి రుద్రుల
నరయ న క చ ట త ప లిడుట • యనుచిత మీయ
[2]క్షరములు న ర చ ఫ జంబులు
[3]బరిహారణీయంబు లాది • బంకజనాభా! 218

1. పుర శర ధన గిరి - భూ. సు. పా. 2. క్షరములను రసభజంబులు (అనంత పా.) 3. బరిహరణీయములు నాది - భూ. సు. పా.

వి. మూఁడింట నైదింట నాఱింట నేడింటఁ బదునొక్కటింటను ఆ, క చ, ట, త, ప యను నాఱక్షరములను నిలుపరాదని యుఁ బద్యాదియందు స, ర, శ, ఛ, జ యను నైదక్షరములు నుండరాదనియు నెఱుంగవలయును.

మఱియు విషమాక్షరములం జెప్పుచున్నాఁడు.—

చ. రసగిరిరుద్రసంఖ్యలను
  • రాదొనఁగూర్ప స్వరాదివర్ణముల్
వసుధ హకారముల్ క్ష ర ట
  • వర్ణచవర్ణ భముల్ దలంపఁగా
న స జ గరంబు లగ్నులెడ
  • నైదవచోట హలాదివర్ణముల్
నసి దగఁ జెప్ప నాఱిట ర
  • సల్ జగముల్ గదియింప వర్జ్యముల్. 219

వి. ఆఱు ఏడు పదునొకండుచోటులందు అ, ఆ, హ, క్ష, ర, ట, చ, భ వర్ణములు ప్రయోగింపరాదు. రెండియు మూఁడవచో నసజగరలు, ఐదవచో క, ఆఱవచో రసజగలు వర్జ్యములు. ఈయక్షరములను గృతిముఖ. మునఁ బ్రథమపాదమునఁ బ్రయోగింపరాదని యెఱుఁగునది.

(అథర్వణచ్ఛందము)

క. [1]ఇ లు ఋ లు జ ఛ ఝ ఞ ట ద ధ ణ
దలు నవబణములును రళలు • దగ నక్షసలున్
నెలకొని పద్యముఖంబున
నిలుపరు సత్కవులు శాస్త్రనింద్యము లగుటన్. 220

---

1. ఇ ఈ ఋ ౠ ఛ ఝ ఞ ట ద ధ ణ - ప్రా. ము. పా. (గణభంగమగు) - ఇందుఁ బునరుక్తి లెక్కవు.

వి. ఋ, ౠ, ఌ, ౡ, ఙ, ఛ, ఝ, ఞ, ట, ద, ధ, ణ, న, ప, బ, ర, శ, క్ష, స యను నీయక్షరములు పద్యము మొదట సత్కవులు ప్రయోగింపరు. ఇవి శాస్త్రదూషితంబులు గాన వీనిని పద్యాదియందుఁ బ్రయోగింప రాదని యెఱుంగవలయును.

(భీమనఛందము)

క. హా జ గ డ లివి మూఁడవచో
టి నిజముగ నిండించి చెప్ప • నీల్గుట యరుదే
భుజగమునకన్నఁ గీడగు
[1]సుజనామరభూజ! రేచ! సుగుణసమాజా! 221

వి. పద్యముయొక్క మొదటనుండి మూఁడవచోట హా, జ, గ, డ యను నక్షరములలో నెద్దియైన నుంచి తిట్టినయెడలఁ ద్రాఁచుపాము గఱచి నటులఁ జచ్చిపోవును.

(భీమనఛందము)

క. ఘోరతరపద్యముఖమున
వేఱుగ నొకచోటు చూచి • వెదకఁగ నేలా
యాఱవకడ 'త' నిలిపిన
[2]మాఱమ్మునఁ గ్రుమ్మినట్లు • మడియు మనుజుఁడున్. 222

వి. పద్యముయొక్క మొదటినుండి యాఱవ యక్షరము తకారముగా నుంచి తిట్టినేని ఱొమ్మున బాణము దాఁకిన తెఱంగున వెంటనే చనిపోవును.

---

1. రేచసంబుద్ధికలిమిచే భీమనఛందములోనిదిగాఁ దోఁచెడు. నేఁటి భీమనఛందమున నిది గానరాదు. 2. మాఱమ్మున నర్థమేమో, 'మారామున' అని సవరించుకొన్న రమ్యతరముగా నుండు. (మారాము = మర్మము.)

విషమాక్షర ప్రయోగములకు లక్ష్యములు

సీ. *గడియలోపల మూఁడు•కండ్రికలై తాఁడి
ధరఁ గూలఁ దిట్టె మే•ధావిభట్టు,
కినిసి యొక్కముహూర్త•మున బ్రహ్మదండిముం
డెల్ల డుల్లఁగఁ దిట్టె • మల్లఘనుఁడు,
మూఁడునాడికలకు • ముట్టిడి వైచిన
మారని భీమన • మడియఁ దిట్టె
నరజామునకుఁ జెఱు•వంతయు నింకంగఁ
దిట్టెను బడబాగ్ని•భట్టసుకవి,
గీ. వాసరత్రయమునకుఁ జా•వంగఁ దిట్టె
శ్రీనగము దోఁచు తుక్కని • శేషమంత్రి
తురగచోరకుఁ బడఁ దిట్టెఁ • దిరుమలయ్య
పద్యగతదుష్టవర్ణ ప్ర•భావములను. 223

వి. సుగమము. ఆతిట్టు పద్యములు క్రింద వరుసగాఁ జూపఁబడును.

మేధావిభట్టు

క. *సాళువ! పెదతిమ్మ మహీ
పాలవరుఁడు వీఁడె వచ్చెఁ • బద్యము వ్రాయన్
గేలను లే దాకొకటియుఁ
దాళమ ముత్తునియ లగుచు • ధరపైఁ బడుమా. 224

వి. మేధావిభట్టు ఆఱవచోట శకారము నిలిపి గడియలోపలఁ దాఁడిచెట్టు విఱుఁగఁ దిట్టిన చాటుధార యియ్యది.

ప్రౌఢకవిమల్లన

క. *గుడి యన్న నృపతిఁ దొడఁగన
నడవంగాఁ గొండపల్లి•నగరిపడమటం

గుడియడుగుమడమఁగాఁడిన
చెడుముండులు బ్రహ్మదండిఁ • జెట్టున దుల్లున్. 225

వి. ఇయ్యది ప్రౌఢకవిమల్లన మూఁడవచోట అకారము నిల్పి (గుడి యన్న) రెండు గడియలకుఁ గాలు గ్రుచ్చుకొన్న బ్రహ్మదండిముండ్లు రాలఁ దిట్టిన చాటువు.

వేములవాడ భీమకవి

ఉ. *చక్కఁదనంబుపేరి యగు
• సాహిణిమారఁడు మారుకైవడిన్
బొక్కఁపడంగలండు చల
• మున్ బలంబుం గలయాచళుక్యపుం
జొక్కనృపాలుఁ డుగ్రుఁ డయి
• చూక్కల మంటలు రాలఁ జూచినన్
మిక్కిలి రాజశేఖరుని
• మీఁదికి వచ్చినరిత్త వోవునే. 226

వి. భీమకవి పదునొకండవచోట హకారము నిల్పి మూఁడుగడియలకు రామగిరిమర్గమునఁ జొక్కరాజుపై దాడివెడలిన సాహిణిమారనిఁ జావఁ దిట్టిన చాటుధార యిది.

బడబానలభట్టు

క. *బడబానలభట్టారకు
కుడిచేయుంగరము రవికి • గొబ్బున నర్ఘ్యం
బిడువేళ నూడి నీలోఁ
బడియెఁ దటాకంబ! నీటిఁ • బాయుము వేగన్. 227

వి. ఇయ్యది బడబానలభట్టు త్రిపురాంతకమునుండి శ్రీశైలమునకుఁ బోవుత్రోవఁ దటాకమున నర్ఘ్యమొసఁగుచుండఁ దనయుంగరమూడి నీరం బడుటచే జలమింకుటకై యేడింట టకారము నిలిపి కటాకమును దిట్టిన చాటుధార.

ఏలూరి శేషమంత్రి

చ. *మాను పాక కేల రావణుఁడు
  • మోదమునన్ రజతాద్రి యెత్తినం
తనె హరుఁ డప్పుడే తనప
  • దంబునఁ ద్రొక్కి మదం బడంచెఁ గా
వనమయగోరి తుక్కసచి
  • వా! యల శ్రీగిరి గడ్డపాఱలన్
గనలుచుఁ ద్రవ్వి సర్వమును
  • గైకొన నీకిపు డాతఁ డోపునే. 228

వి. ఏలూరి శేషమంత్రి యైదవచో కకారమునిల్పి శ్రీశైలముం దోఁచిన తుక్కరుసును మూడు దిగములకుఁ జావఁదిట్టిన చాటువు.

[1]వెల్లూరి తిరుమలయ్య

చ. హాయ మది సీత పోతవసు
  • ధాధిపుఁ డాగయ రావణుండు ని
శ్చయముగ నేను రాఘవుఁడ
  • జాహ్నవి వారిధి మాఱుఁ డంజనా

---

1. ఈచాటువు వేములవాడ భీమకవిదిగా వాడుక. ఇప్పద్యము మాత్రము పూర్వసులక్షణసారమునఁ గలదు. అందాడికవిలక్ష్య మని యున్నది. దీనికే తురగా రామకవి చెప్పె నందురు.

ప్రియతనయుండు [1]సింగన వి
•భీమనుఁ డాగుడిమెట్ట లంక నా
జయమును బోతరక్కసుని
•చావును నేడవనాఁడు సూడుఁడీ. 229

వి. తిరుమలయ్య యాఱవచోట తకారము నిల్పి తన గుఱ్ఱమును దొంగిలించిన పోతరాజును నేడు దినములకుం జావఁ దిట్టిన చాటుధార.

మఱియుం గొన్నిలక్ష్యములు

ఎడపల్లి పర్వతన్న.

క. *అంగజసంహారుం డగు
సంగరభీముండు ప్రళయ•సమయోగ్రుండై
యింగలపుఁగంటఁ జూచిన
బంగరుకామయ్య మేను • భస్మంబయ్యెన్. 230

వి. పంచమస్థానమున హకారము.

పింగళి రామరాజు,

ఉ. *పింగళి యేకచక్రపురి
• పెంపుగ నందు వసించియున్న యా
తంగొడ కొండఁడే బకుఁడు
• తథ్యము మానవులార వాని బా
ధం గడముట్టఁ జేసె మును
• ధర్మజుతమ్ముఁడు భీముఁ డిప్పు డీ
రొంగలిముచ్చుఁ జంపుటకు
• నీశ్వరు వేఁడుఁడు భీముఁ డయ్యెడున్. 231

వి. అయిదవచోట కకారము, ఆఱవచోట చకారమును.

1. లచ్చన - అప్పకవిపాఠము.

తెనాలి రామకృష్ణుఁడు.

క. *బసవనకుఁ బుట్టినప్పుడె
పసరము గోవిందరాజు • పసరం బైనన్
గస వేటికిఁ దినఁ డనఁగాఁ
గసవుం దిను శత్రు లాజిఁ • గడిసినవేళన్. 232

వి. అయిదవచో కకారము, ఏడవచో టకారము.

రంగరాజు లింగయ.

క. *రవికోటిధామమయమై
నవకాంచనయుతము నగుచు • నానాఁటి కొగిన్
భువిని శివాన్వితమగు నీ
భవనము జూపల్లి లింగ•భవగుణసంగా! 233

వి. తృతీయస్థానమున కకారము.

శరభాంకుఁడు.

ఉ. *చాపముగా నహార్యమును•జక్రిని బాణముగాఁగ నారిగాఁ
బాఁపదొరన్ దొనర్చి తలఁ•పన్ ద్రిపురంబులఁ గాల్పవే మహో
ద్దీపితతీవ్రకోపమున • దేవతలెల్ల నుతింప నాఁటివిల్
పాపపు ఢిల్లిమీఁదఁ దెగఁ•బాపఁగదే శరభాంకలింగమా!

వి. ఆదియందు చకారము, అఱవచోట హకారము, పదునొకండవ చోట కకారమును నిల్పి ఢిల్లీపట్టణమును దిట్టిన చాటుధార.

కర్తయెఱుఁగరాని మఱియొకచాటువు

క. కూరడుగము కాయలు మే
మూరంగా నుల్లి [1]పచ్చ•డల్ల మడుగ మీ

1. బచ్చలల్లమడుగ-పూ. ము. పా.

పేరాముదపా కడిగినఁ
[1]బారమ్మున నేసినట్లు • పాఱుఁడు ద్రెళ్లున్. 235

వి. అఱవచో శకారము పెట్టి తిట్టినది.

[2]శ్రీకార ప్రభావము

క. శ్రీకారము [3]కృత్యాదిని
ప్రాకటముగ నున్నఁ జాలు • [4]బహుదోషములం
బోకార్చి శుభము లొసఁగును
[5]ప్రాకృతముగ నినుము సోఁకు • పరుసము[6]భంగిన్. 236

వి. శ్రీకారమునకు శుభదత్వ మెట్లనిన;—శవర్ణ, రేఫ, ఈకారములు సంయోగమువలన శ్రీ యనునక్షరమయ్యెను. శవర్ణ, రేఫలకు చంద్రుఁడును, ఈకారమునకు సూర్యుఁడును గ్రహములుగాన వారిరువురు నొండొరులు కల్మిగలవా రగుటచేతను, ఈకార శవర్ణంబులకు లక్ష్మి యధిదేవత యగుట వలనను, (లక్ష్మీప్రదోహంతాశనః = అగ్నిబీజములు కల్మి నిచ్చునవి), (శ్రియ మిచ్ఛేద్ధుతాశనాత్ = అగ్నిబీజమువలనఁ గల్మి గోరవలయును) అని యుండుటచేతను, శ్రీకారము సంపత్ప్రదంబని యెఱుఁగునది.

తే. *దిక్ప్రసిద్ధంబుగా మును • దీర్ఘ మయ్యు
ననఘతర సంయుతాక్షర • మగుటఁ జేసి

---

1. పాఱమ్మున నేసినట్లు పాఱుఁడు ద్రెళ్లెన్ - పూ. సు. సా. 2. సులక్షణసారము అని రంగరాట్ఛందము. విశ్వేశ్వరచ్ఛందమని తంజావూరి సులక్షణప్రతి. 3. ప్రథమంబున. 4. బహుదోషంబుల్ వేసంచి. 5. ప్రాకటముగ. 6. మాడ్కిన్.

ధరను శ్రీకారమతిశుభదాయి యగుచుఁ
గాంచె నాద్యక్షరలిఖిత విఖ్యాతి రామ! 237

వి. అమృతాక్షరములు హ్రస్వము లనుద్యమున దీర్ఘములు విషము లని చెప్పఁబడియున్నవి సంయుక్తాక్షరమగు శ్రీకారము శుభప్రదమగు చున్నది. ఆరంభమున శ్రీకారప్రయోగము శుభదాయకమని యెఱుంగునది.

వర్ణముల కధిపతిగ్రహములు

తే. ఆదులకు రవి కాదుల • కవనిజుండు
చాదులకు బుధుఁడును గవి•టాదులకును
తాదులకు బృహస్పతి శని•పాదులకును
యాదులకు నెల్ల శశియు గ్ర•హంబు కృష్ణ! 238

వి. అచ్చులు పదునాఱింటికి సూర్యుఁడును, కవర్గమునకు నంగారకుఁడును, చవర్గంబునకు బుధుఁడును, టవర్గమునకు శుక్రుఁడును, తవర్గమునకు బృహస్పతియు, పవర్గమునకు శనియు య ర ల వ శ ష స హ ళ క్ష యను పదివర్ణంబులకు చంద్రుఁడును నధిపతులయిన గ్రహంబులు.

అక్షర కులవివేకము

(అథర్వణచ్ఛందము)

క. వసుధామరులకు క చ ట లు
వసుధాపతులకును త ప ర • వ లు వైశ్యులకుఁ
య స హ ల శ ష లును శూద్రుల
[1]కసమపు ళ క్ష అ లు చెప్ప•నగుఁ బద్యాదిన్. 239

1. కసమున - భూ. సు. పా.

వి. బ్రాహ్మణులకు క, చ, ట వర్గలును; రాజులకు త, ప, వర్గలు; ర, వ లును; వైశ్యులకు య, స, హ, ల, శ, షలును; శూద్రులకు ళ, క్ష, ఱ యనువర్ణములను బద్యముల మొదటఁ జెప్పవలయును.

[1] (అనంతుని-ఛందము)

క. [2]కాదులువర్గత్రయమును
భూదేవతలు, తపవర్గములు రవలును క్ష్మా
త్రీదయితులు య ల శ ష స హ
[3]లాదట నర్యులును ళక్షఱంబులు శూద్రుల్. 240

వి. కవర్గ, చవర్గ, టవర్గములలోని యక్షరంబులు బ్రహ్మబీజములు. తవర్గ, పవర్గములలోని యక్షరములు రేఫవకారంబులును క్షత్త్రియబీజములు. య, ల, శ, ష, స, హ వర్ణములు వైశ్యబీజంబులు. ళ, క్ష, ఱ కారములు శూద్రబీజములు.

మాతృకార్చనావిధానము

(కవిసర్పగారుడము)

సీ. కాదిత్రివర్గవ[4]ర్ణాలికి మౌక్తిక
వజ్రభూషలుఁ దెల్లవస్త్రములును
[5]తపవర్గరవవర్ణ తతి కజ్జరాగంపుఁ
దొడవులు వలువలు దొవరుచాయ
యలశషసహాబీజములకు గసుఁ బుష్యరా
గాభరణములు పీతాంబరములు

---

1. నేఁటియనంతునిఛందమునఁ గానరాదు. 2. ఆదులు. 3. లాదట మారుణాలు ళక్ష ఱాఖ్యలు. 4. ర్ణాదికి. 5. తపవర్గరవలకుఁ బవిదుపగారంపు- (శ్రీ. సు. పా.)

శూద్రులకును నీ • లాలసొమ్ములుగారు
కొను నీలివన్నెల • [1]కోకలెల్ల
గీ. వరుస [2]నీనాల్గు తెఱఁగుల • వర్ణములకు
[3]ననుభవంబగు ద్రవ్యంబు • లానవాలు
నాజ్యమును గమ్మఁదేనియ • యాసవంబు
[4]వీనిఁ దెలియక సత్కవి • యౌనె జగతి. 241

వి. అకారాది క్షకారాంతమునకు మాతృకలని పేరు. కృతిభర్త చెందిన కులమునకుఁ దగిన యక్షరము నాదియందు నిలిపి పద్యము వ్రాయవలయు. ఆయక్షర ప్రయోగము సేయునపుడు మాతృకార్చన సేయవలయు. తద్విధానము నీపద్యమునఁ దెల్పుచున్నాఁడు. (కచట వర్గములే కాక స్వరములు సైతము విప్రమాతృకలే. దానంజేసియే అదులువర్గత్రయ మను పాఠాంతరము గలదు. తదనుగుణముగా 'ఆదిత్రివర్గ' అని మార్చుకొనగు.)

బ్రాహ్మణులకుఁ బ్రయోగింపఁదగిన వర్ణములగు క, చ, ట వర్గములకు ముత్తియములు వజ్రములుం బొదివిన సొమ్ములును, తెల్లనివస్త్రమును, ఇగురఁ గాచిన పాలు భోజనద్రవ్యము నగు. క్షత్రియులకుఁ బ్రయోగింపఁదగిన తవర్గ, పవర్గ, రేఫ, వకారములకు కెంపులుచెక్కిన సొమ్ములును, ఎఱ్ఱబట్టలును, నేయి భోజనద్రవ్యమునై యుండును. మఱియు వైశ్య ప్రయోగయోగ్యమైన య, ల, శ, ష, స, హ వర్ణములకు పుష్యరాగంబులు దాఁచిన సొమ్ములును, పచ్చని బట్టలును, మంచి తేనె భోజనపదార్థము నగును. మఱియు శూద్రప్రయోగయోగ్యములైన ళ, క్ష, ఱ వర్ణములకు నీలాలసొమ్ములును, నీలిబట్టలును, మద్యనైవేద్యమునునై యుండునని తెలియఁగునది. ప్రతిజాతి మాతృకకు నాభరణవస్త్రనైవేద్యములు చెప్పఁబడినవని గ్రహించునది.

1. కోకలమరు. 2. వివి. 3. ననుభవించెడు ద్రవ్యము లౌనఁబాలు. 4. దీనిఁ దెలియ కేగతిఁ గవియౌను. (పా.)

సంయుక్తాక్షర ప్రయోగము

(భీమనఛందము)

తే. మొదల సంయుక్తవర్ణంబు • [1]గదిసెనేని
[2]మడవ కారెంటికిని గ్రహామైత్రి వలయు
[3]నిది విచారింపఁడేనిఁ గృతీశ్వరుండు
పిడుగు మొత్తినగతిఁ గూలు • [4]బిట్ట బిఱ్ఱు. 242

వి. గ్రంథాదియందలి పద్యముల మొదటిది సంయుక్తవర్ణంబయ్యె నేని యారెంటికి గ్రహమైత్రి యుండవలయు. అట్లు లేదయ్యె నేనిఁ గృతిపతి కొత్తినఁ బిడుగుపడి చచ్చినట్లు వేగముగఁ జచ్చిపోవును. అక్షరములకు గ్రహములు 'అదులకు రవి' యనుపద్యమునఁ జెప్పఁబడి యున్నవి. గ్రహశత్రుమిత్రత్వములు 'ఇనశశికుజ్ రవి కుజా' లను పద్యమున ముందు చెప్పఁబడును.

అక్షరశుద్ధి

గీ. [5]ఆదిపద్యాది శ్రీకార • మైన దేవ
వాచకం బైననప్పుడు • వఱలు సిరులు
నాదిపద్యాది మూఁడుగ•ణాక్షరములు
చూడవలెఁ గాని యన్నియుఁ • జూడవలదు. 243

వి. గ్రంథారంభపద్యము మొదట శ్రీకారము నుంచినను దేవతా వాచకం బయినశబ్దము నుంచినను సంపదలు గలుగును. మఱియు గ్రంథాది

---

1. పొందు 2. మఱవ. 3. నిది విచారింపరేని. 4. బిట్టుమిట్టు. 5. ఇందు ఆదిపద్యాది మూఁడు గణాక్షరములమట్టుకుఁ జూచినఁ జాలునని కలదు. పదునొకండవస్థానమునను దోషముగలదు. గాన దానికిది బాధకమగును. నాల్గుగణాక్షరములనియున్న నిర్బాధమగునని యాశయము.

పద్యమున మూఁడుగణములవలన గుణదోషంబులఁ జర్చింపవలెను గాని యావల నక్కఱలేదని యెఱుంగునది.

క. తలపోసి గద్యపద్యా
దుల నక్షరగణములకును • దొరకొని మైత్రుల్
గలుగఁగఁ జెప్పిన హస్తా
మలకముగాఁ దగుఫలంబు • మహి నిర్వరకున్. 244

వి. గ్రంథాదియందు నక్షరములకును గణములకును ఛంద శ్శాస్త్రంబునందుఁ జెప్పఁబడిన పొందికలు తెలిసికొని ప్రయోగించినయెడల కృతినందిన ప్రభువునకును కృతియిచ్చిన కవీశ్వరునకును శుభఫలంబులు చేతిలోని యుసిరికకాయవలె సిద్ధంబుగా నుండును.

---

8. గణవిషయవిచారప్రకరణము

గణోత్పత్తి

[1] (భీమనఛందము)

ఆ. చంద్రసూర్యవహ్ని • చక్షుఁడౌరుద్రుని
మూఁడుకన్నులందు • మూఁడుగురువు
లుదయమయ్యె [2]దాన • నొప్పారె మగణమై
యందు సప్తగణము • లమరఁ బుట్టె. 245

వి. ఈశ్వరునికి సూర్యుఁడు, చంద్రుఁడు, అగ్నియను మూఁడు నేత్రములు గలవు. ఈమూఁడు నేత్రములవలన మూఁడు గురువులు పుట్టి మగణమను నామంబు నొందె. ఆమగణమునుండి తక్కిన యేడు గణములు పుట్టినవి.

---

1. ఉత్తమగండచ్ఛందము. 2. వాన; వవియు.

[1] (కవిగజాంకుశము)

క. ఒనరఁగ మ య ర స త జ భ న
లన నీయెనిమిది గణముల • నతిసత్కృపతో
నెనసినమతిఁ బింగళునకు
[2]మనసిజమథనుండు దాఁ గ్రమంబునఁ దెల్పెన్. 246

[3] (కావ్యచింతామణి)

క. మగణమువలనఁ యగణము
యగణమువలనఁ జనించె • నా రగణంబుఁ
రగణమువలనఁ సగణము
సగణంబును తగణమునకు • జనకం బయ్యెన్. 247

క. తావలన జగణ మయ్యెఁ
జావలనను భగణమయ్యె • సరసంబుగ నా
భావలన నగణ మయ్యెను
భావింపఁగ జన్యజనక•భావము గాఁగన్. 245

క. అది గానఁ దండ్రి కొడుకుల
కొదవదు వైరం బటంచు•నొనరఁగ సుకవుల్
[4]గొడుకళ బంధుగణంబులఁ
గదియింతురు రసలుదక్కఁ•గావ్యముఖములన్. 249

వి గణము లెనిమిది యని పరమేశ్వరుఁడు పింగళునకు దయతో నుప దేశించెను. మగణమువలన యగణము, యగణమువలన రగణము, రగణము వలన సగణము, సగణమువలన తగణము, తగణమువలన జగణము, జగణము వలన భగణము, భగణము వలన నగణమును బుట్టినవి. వానిలో రగణమువలన

---

1. భైరవకవికృతము. 2. మనసిజమద మథనుఁ డాగమంబుగఁ దెలి పెన్. 3. తాతంభట్టకృతము. 4. గొడుకళ బంధురగణములు.

నగణము పుట్టినను, నివి రెండుఁ దక్కఁ దక్కినగణములకు జన్యజనకభావం బుచే నన్యోన్యమైత్రి గలదని యెఱుంగునది.

అష్టగణలక్షణంబులు

1. మగణము

(కవిసర్పగారుడము)

మ. ధర దైవంబు గ్రహంబు సౌమ్యుఁడు వారి
 •వర్ణంబు సత్కాంతి యా
సుర మూహింప గణంబు జాతి [2]తిలకిం
 •చుచున్ [3]శూద్రియా యోని దా
హరిణం బుజ్జ్వలతార జ్యేష్ఠ రసము
 •స్యద్రౌద్ర మారాశి తే
లురుభద్రంబు ఫలంబునా మగణ మిం
 •పొందున్ బుధస్తుత్యమై. 250

వి. మగణమునకు భూమి దైవము, బుధుఁడు గ్రహము, పచ్చనివన్నె, మంచికాంతి, రాక్షసగణము, శూద్రజాతి, హరిణయోని, జ్యేష్ఠానక్షత్రము, రౌద్రరసము, వృశ్చికరాశి, శుభఫలము.

2. యగణము

(కవిసర్పగారుడము)

మ. [4]అలరున్ దైవము వారి బ్రాహ్మ్యము కులం
 •బావన్నె తెల్పథమా
ఫలమా యోని ప్లవంగమా గణము దే
 •వ్పున్ మానవం బాగ్రహం

1. కాచనబసవనకృతము. 2. దలపించుచున్. 3. శూద్రజాయోని. (ఘా. ను.) 4. అలరున్...బ్రాహ్మము (ఘా. ను.)

బలశుక్రుండు రసంబు దాఁ గరుణ
యపూర్వాషాఢ నక్షత్ర మి
మ్ములఁ గోదండము రాశి యాయగణ మొ
ప్పు న్గోవిదస్తుత్యమై. 251

వి. యగణమునకు జల మధిదైవము. బ్రాహ్మణము కులము, తెల్లనివన్నె; ఫల మర్థము, వానరజాతి, మనుష్యగణము, శుక్రుఁడు గ్రహము, కరుణ రసము, నక్షత్రము పూర్వాషాఢ, ధనుస్సు రాశి యని యెఱుంగవలయును.

3. రగణము

అనలుం డీశుఁడు రాశి మేషము గ్రహం
బా భౌముఁ డత్తార సం
ప్రణతిన్ గృత్తిక దైత్యమా గణము వై
రాజ్యంబు వంశంబు మే
క నెఱి న్యోని ఫలంబు భీరసము శృం
గారంబు సత్కాంతి కో
కనదాచ్ఛచ్ఛవి మించు నా రగణ మె
క్కాలంబు నొప్పున్ భువిన్. 252

వి. రగణమున కగ్ని అధిపతి. మేషము రాశి, గ్రహ మంగారకుఁడు, నక్షత్రము కృత్తిక, క్షత్రియగణము, యోని మేక, భయము ఫలము, శృంగారము రసము, ఎఱ్ఱకలువవంటి కాంతి.

4. సగణము

(పాదాంగచూడామణి)

చ. అనిలుఁ డధీశుఁడున్ గువల
యంబుల కాంతి కులంబు హీనమున్

[1]జను గ్రహమా శనైశ్చరుఁడు
 •చాలఁగ నల్పగువన్నె [2]తౌళి యౌఁ
[3]దనరఁగ రాశి స్వాతియగుఁ
 •దార ఫలంబు క్షయంబు దానవం
బౌనర గణంబు [4]సమ్మహిష
 •యోని యగుణ్ సగణాన కీశ్వరా! 253

వి. సగణమునకువాయు వధిపతి. నల్లకలువలవంటి కాంతి, చండాల కులంబు శని గ్రహంబు, నలుపు వన్నె, తులారాశి, స్వాతి నక్షత్రము, ఫలము నాశము, అసురగణము, మహిషయోని యని యెఱుంగునది.

5. తగణము

(కవిసర్పగారుడము)

మ. అమరు [5]న్నిన్నధిదైవముం గులము బ్రా
 •హ్మ్యం బాగణం బెన్న దై
వము జీవుండు గ్రహంబు నల్పు రుచి యై
 •శ్వర్యంబు లబ్ధంబు మే
షము దా యోని రసంబు కాంత మల న
 •క్షత్రంబు పుష్యంబు రా
శి మహిం గర్కటకంబు నా తగణ ము
 •త్సేకం బగుణ్ జెల్వమై. 254

---

1. శనిగ్రహ...కాలఁగ. 2. తౌలమా. 3. దనరఁగరాశిస్వాతి తమ తార. పూ. సు. 4. నమ్మలమయోని...సగణంబునీశ్వరా. పూ. సు. (మలవ మననేమో? తాత్పర్యమునను నట్లే వ్రాయఁబడినది) 5. మిన్నధి దైవ మత్కులము.

వి. తగణమున కాకసం బధిదైవము, బ్రాహ్మణకులము, దేవతాగణము, బృహస్పతి గ్రహము, నల్లనికాంతి, ఫలమైశ్వర్యము, మేషము యోని, కాంతి రసము, పుష్యమి నక్షత్రము, కటకము రాశి యని యెఱుంగునది.

6. జగణము

(కవిసర్పగారుడము)

మ. అరుణుం డేలిక ఛాయ రక్తిమ రసం
బవ్వీర మా యన్వయం
బురువై రాజ్యము రాశి సింహము గ్రహం
బుష్ణాంశుఁ డుత్తార యు
త్తర రోగంబు ఫలంబు యోని యిరవొం
బఱ ధేను వమ్మానవం
బరుదారంగ గణంబు నా జగణమిం
పారుఁ జగత్సేవ్యమై. 255

వి. జగణమునకు సూర్యుఁడధిపతి, ఎఱ్ఱనిచాయ, వీరరసము, క్షత్త్రియ వంశము, సింహము రాశి, సూర్యుఁడు గ్రహము, ఉత్తర నక్షత్రము, రోగము ఫలము, గోయోని, మనుష్యగణము నని యెఱుంగునది.

7. భగణము

(పాదాంగచూడామణి)

ఉ. [1]చంద్రుఁ డధీశ్వరుం డమృత
సారము కాంతియు విట్కులంబు నా

1. చంద్రుఁ డధీశ్వరుం...నాచంద్రముఁడే గ్రహంబ...(పా). ఈ పద్యమున అమృతసారము కాంతి, అతనిచాయ తెల్పని రెండు మాఱులున్నది. రసము చెప్పఁబడలేదు. "చంద్రుఁ డధీశ్వరుండగు రసం బుదహాస్యము విట్కులంబు" - అని మార్చుకోవచ్చు.

చంద్రుఁడె తద్గ్రహం బతని
•చాయయుఁ దెల్పు వృషంబురాశి భో
గీంద్రము యోని దేవగణ
•మీప్సితసౌఖ్యము [1]తత్ఫలంబిలన్
[2]జంద్రుని తారయై తనరుఁ
•జంద్రధరా! భగణాన కెన్నఁగన్. 256

వి. భగణమునకు చంద్రుఁడధిపతి, తెల్లనికాంతి, వైశ్యకులము, చంద్రుఁడు గ్రహము, వృషభరాశి, సర్పయోని, దేవతాగణము, ఫలము సౌఖ్యము, మృగశిర నక్షత్రము నని తెలియునది.

8. నగణము

(కవిసర్పగారుడము)
మ. పరమాత్ముం డధినాయకుండు జయసౌ
•భాగ్యైకసామ్రాజ్యపూ
జ్యరమాసంతతు లీవి లబ్ధము నిజో
•పాంతస్థదుష్టాక్షరో
త్కరదోషాధ్యగణౌఘధూర్తగుణముల్
•ఖండించుటల్ శీలమె
వ్వారికిం గా దన రాదు నానగణమ
వ్యాజస్థితిన్ బొల్పగున్. 257

వి. నగణమునకు శ్రీమహావిష్ణు వధిదేవత. జయము సంపదను సామ్రాజ్యమును నొసంగుటయే దీనికి ఫలము. దీనిచెంగటనున్న దుష్టగణముల

1. తత్ఫలంబునన్. 2. జంద్రునిచాయయై తనరు. (పూ. ము.) జంద్రునితార యెన్నఁగను జంద్రధరా.

దుష్టవర్ణముల దోషములఁ బోఁగార్చుటయే యీనగణముయొక్క స్వభావము గాన నీ నగణమునకు నక్షత్రరాశియోనికూటములు చెప్పనక్కఱలేదని కవి యభిప్రాయము.

గణాధిదైవతములు

(అనంతుఁడు)

చ. భగణము నేలుఁ జందురుఁడు
ఁభానుఁడు దా జగణంబు నేలు నా
నగణము నేలు నిర్జరగ
ణంబు సమీరణుఁ డేలు చెప్పఁడు
న్సగణము నుర్వియేలు మగ
ణంబునొగిన్ యగణంబుఁ దోయము
న్రగణము పావకుండు తగ
ణంబు నభంబును నేలుఁ గేశవా! 258

వి. భగణమునకు: చంద్రుఁడును, జగణమునకు సూర్యుండును, నగణమునకు వేల్పులును, సగణమునకు వాయువును, మగణమునకు భూమియును, యగణమునకు జలమును, రగణమునకు అగ్నియు, తగణమున కాకాశంబును నధిపతులు.

గణఫలములు

(అనంతునిఛందము)

ఉ. సవ్యసుఖప్రదాయి భగ
ణంబు జకారము రుక్ప్రదం బగుం
ద్రవ్యముసేయు నా లయక
రంబు సకారము మా సుఖంబు యా

దివ్యసువర్ణకారి వెతఁ
•దెచ్చును రేఫ విభూతి నిచ్చుఁ దాఁ
[1]గావ్యములందు నాది నిడఁ
•గర్తకు భర్తకు నంబుజోదరా! 259

వి. భగణము సుఖము నిచ్చును. జగణము రోగము నిచ్చును. సగణము ధనము నిచ్చును. నగణము నాశము గావించును. మగణము శుభప్రదంబు. యగణము బంగారు నిచ్చును. రగణము దుఃఖప్రదంబు. తగణము కలిమి నిచ్చును. గాన వీని నెఱింగి సత్కవులు గ్రంథాదియందు శుభప్రదములైన గణములను బ్రయోగింపవలయును.

మఱియు

(భీమనఛందము)

క. సరసాన్న రుచిరభూషణ
[2]పరితాపస్థానచలన • బహుదుఃఖరుజా
పరమాయురచలలక్ష్మీ
కరములు మయరసతజభన•గణములు వరుసన్. 260

వి. మగణమునకు షడ్రసములతోఁ గూడినమధురాన్నమును, యగణమునకు విశేషాలంకారమును, రగణమునకు దుఃఖమును, సగణమునకు స్థానభ్రంశమును, తగణమునకు బహుదుఃఖములును, జగణమునకు రోగములును, భగణమునకుఁ బూర్ణాయువును, నగణమునకు తఱుఁగనిసంపదయుం ఫలంబులు వరుసగాఁ జెప్పఁబడియున్నవి గాన గ్రంథము మొదటిపద్యమును మంచిఫలము నిచ్చుగణముతోఁ బ్రారంభింపవలయును.

---

1. గావ్యములందు నాది నిడఁగందగు భర్తకు - (పూ. ము.) 2. పరితాపస్థాన. (భీమన. పా.)

గణయామములు

(కవిసర్పగారుడము)

సీ. జయవిజయంబులు ♦ శంఖమహాశంఖ
[1]ములు నన బగటిజా ♦ ల్వెలయుచుండు
రాత్రిజాల్రామవి ♦ రామసుప్తప్రసు
[2] ప్తంబులు ననగను ♦ దనరుచుండు
నీరెనిమిదిజాలఁ ♦ బాయక మగణాది
గా [3]జనించు గణాష్ట ♦ కంబు వరుస
నేజామునను గావ్యఁ ♦ [4]దెలిమితోఁ గబ్బంబు
విరచింపఁ బూనెన ♦ వ్వేళయందు
తే. [5]నుద్భవం బయిన గణప్ర ♦ యోగమునకు
శుద్ధిగాఁ గూర్చు నదియు; వి ♦ జ్ఞోడుపడఁగ
గణము లూహించి కూర్చు బి ♦ కారికుకవి
పద్య మొల్లఁడు [6]బ్రతు కాస ♦ పడఁడు వాఁడు. 261

వి. పగటి నాలుగుజాములకు వరుసగా జయము, విజయము, శంఖము, మహాశంఖము ననియు, రాత్రి నాలుగుజాములకును రామము, విరామము, సుప్తము, ప్రసుప్తము ననియును పేర్లు. మ, య, ర, స, త, జ, భ, న యను నెనిమిదిగణములను క్రమముగా నెనిమిదిజాములయందుఁ గవిత్వారంభము చేయవలయును. అట్లుగాక యది విజ్ఞోడుపడినట్లు కూర్చు కుకవికిఁ బ్రాణహాని గలుగును.

---

1. ములనంగఁ బగటిజాములు వెలుగు. 2. ప్తులు ననఁగా భువిఁ బరఁగు. 3. జనించె. 4. దెలియఁ గబ్బంబును. 5. నుద్భవం బైనగణము ప్రయోగమునకు శుద్ధిగాఁ గూర్పరేక (గూర్పకుండక) విజ్ఞోడు. 6. బ్రదు కానపడెడువాఁడు. (3-6- రంగరాట్ఛందములోని పాఠములు.)

గణజాతులు

క. లలితయతులు విప్రకులం
బులు రజ లవనీశకులజములు భసలు వై
శ్యకులజులు మగణము నాలవ
కులజము సగణంబు హీన • కులజం బమరన్. 262

వి. యగణ, తగణములు బ్రాహ్మణకులంబునను; రగణ, జగణములు క్షత్రియకులంబునను; భగణ సగణములు వైశ్యకులంబునను; మగణము శూద్రకులంబునను; సగణము చండాలకులంబునను బుట్టినవి.

(అధర్వణచ్ఛందము)

క. నాయకుఁ డేకులమైనను
నాయక తత్కులగణంబు - పద్యము మొదటన్
దీయుక్తి [1]నిడఁగ మేలగు
నేయెడ సంకరము లిడఁగ • నెగ్గగుఁ బలికిన్. 263

వి. కృతినాయకుఁ డేకులంబునఁ బుట్టినవాఁడో, వానికులంబునకుఁ దగినగణంబునే గ్రంథములోని మొదటిపద్యము మొదట నుంచిన మేలు గలుగును. అట్లుగాక యొకకులమువానికి మఱియొక కులంబునఁ బుట్టిన గణంబును గ్రంథాదియం దుంచినఁ గీడు గలుగును.

గణలింగములు

(భీమనఛందము)

క. మగణము నగణము పురుషులు
జగణ రగణ సగణములు నిజంబుగ నింతుల్

---

1. నిలుప.

యగణము తగణము [1]భగణ
మ్మగు క్లీబము లెసఁగు నుత్తమాదిఫలంబుల్. 264

వి. మగణము, నగణమును పురుషులు. జగణము, రగణము, సగణము స్త్రీలు. యగణము, తగణము, భగణము నపుంసకములు. వీరికి వరుసగా నుత్తమ, మధ్యమ, నీచఫలంబులు గలుగును.

(కవిసర్పగారుడము)

క. సంగతిగఁ గృతుల స్త్రీపుం
లింగపుశబ్దములు నిల్ప • లెస్సగుఁ బతికిన్
వెంగలి బుద్ధి నపుంసక
లింగం బగుశబ్ద మిడిన • లేవు సుఖంబుల్. 265

వి. గ్రంథములందు స్త్రీగణములగు జగణ, రగణ, సగణములను పురుష గణములగు మగణ, నగణములతోఁ జేర్చిన మేలయ్యెడు. అటుగాక మూఢ బుద్ధి గలదుకవి స్త్రీనపుంసక గణములను, పుంనపుంసక గణములను జేర్చిన మేలు గలుగదు.

రసమైత్రి

తే. *మున్ను శృంగార బీభత్సములకు నొంటు,
దరులు తమలోన వీరభయానకములు
సమవిరోధంబు రౌద్రాద్భుతముల కెపుడు
హాస్యకరుణములకుఁ బగ • యనుదినంబు. 266

1. భగణ మ్మగుక్లీబము లుత్తమాధమఫలములు ఛందిన్-పూ. ను. పా. (ఇందు మధ్యమశబ్దము లుప్తము). భగణము నగును నపుంసకము లుత్తమాది ఫలంబుల్ (భీమన. పా.)

వి. శృంగారబీభత్సరసములకు, వీరభయానకములకు, రౌద్రాద్భుతము లకు, హాస్యకరుణములకుఁ దమలోఁ దమకు వైరము గాన రసమైత్రిఁ దెలిసి తదనుగుణములైన గణములఁ బ్రయోగింపవలయు నని యెఱుంగునది.

గణయోనులు

(పాదాంగచూడామణి)

క. హరిణవలీముఖ[1]మహిషీ
వరసైరిభమేషధేను • వాతాశనులుఁ
వరుసను మయరసతజభల
కరయఁగ నక్షత్రయోను • లై విలసిల్లున్. 267

వి. మగణమునకు లేడి, యగణమునకుఁ గోఁతి, రగణమునకు గేదె, సగణమునకు దున్నపోతు, తగణమునకు మేఁక, జగణమునకు గోవు, భగణమునకు సర్పము యోనులు. నగణమునకుఁ బాదాంగచూడామణియందు నక్షత్రము చెప్పలేదుగాని సకలైశ్వర్యముల నొసంగునట్టి గుఱ్ఱమని పెద్దలు చెప్పుదురు.

గణముల ఛాయలు

క. రవి తురగ రజత విద్రుమ
కువలయ హరినీలశకల • కురువింద సుధా
ర్ణవ కనక నికష రేఖా
ప్రవిమలకాంతులఁ దనర్చుఁ • బరువడి గణముల్. 268

---

1. రగణమునకు మేషయోని. మహిషయోని గాదు. మఱియు నీపద్యమున నగణమునకు యోని చెప్పలేదు. గుఱ్ఱమని వివరణమునఁ గలదు. గణము తెలియుచున్నది. ఈ క్రింది విధముగ సవరించుకొనగును.

హరిణీకీశచ్ఛగలక, వరసైరిభ మేషధేను ఫణికుంజరముల్
వరుస మయరసత జ భ న ల, కరయఁగ నక్షత్రయోనులై విలసిల్లున్.

వి. మగణము ఆకుపచ్చని చాయయు, యగణంబు వెండిచాయయు, రగణము పగడపుఁ జాయయు, జగణంబు కలువచాయయు, తగణ మింద్ర నీలపుఁజాయయు, జగణంబు గురివిందగింజ చాయయు, భగణంబు పాల సంద్రపుఁ జాయయు, నగణము బంగారు చాయయుఁ గలదై యుండు.

నక్షత్ర శుభాశుభ ఫలములు

(అథర్వణచ్ఛందము)

క. కమలహితుఁ డున్న నక్ష
త్రము మొదలుగ నేడుదోషతమములునదుమ్ముత
ప్రమద ప్రదములు పండ్రెం
డమరఁగ నశుభములు తొమ్మిదగుఁ బద్యాదిన్. 269

వి. సూర్యుఁ డున్ననక్షత్రము మొదలుకొని యేడు దుష్ట నక్షత్రములు. ఎనిమిదవ నక్షత్రము మొదలుకొని పండ్రెండు నక్షత్రములు శుభ ప్రదంబులు. ఇరువదవ నక్షత్రము మొదలుకొని యభిజిత్తుతోఁ గూడఁ దొమ్మిది నక్షత్రము లశుభప్రదంబులు.

జీవనిర్జీవనక్షత్రములు; తత్ఫలములు

(శ్రీధరచ్ఛందము)

క. విదితముగ రాహుభుక్తిని
నొదవినపదుమూఁడు జీవయుక్తములందు
న్నది యావల నెరితారలు
పదునాలుగు మృతము లనఁగఁబడు నెల్లెడలన్. 270

వి. గ్రహంబు పట్టిననక్షత్రంబు మొదలు పదుమూఁడు నక్షత్రములు జీవనక్షత్రంబులు. తక్కిన పదునాలుగు మృతనక్షత్రములు.

1. కవిగజాంకుశమని శ్రీ. ము.

(కవిగజాంకుశము)

పతి మృతుఁ డగుఁ బద్యాదిని
మృతనక్షత్రంబు నిడిన మేదురసౌఖ్యా
న్వితుఁ డగు నమృతములన న
ప్రతిమము లగుతారకములఁ బద్యాది నిడన్. 271

వి. మృతనక్షత్రము కృతిపతికి మరణంబుఁ దెచ్చును. అమృతనక్షత్రము కృతిపతికి మేలుఁ గావించును.

క. మొదలనె జీవగణం బిడఁ
గొదలేక కృతీశు బ్రదుకు గొనసాగు మఱిన్
వెదకక నిర్జీవగణం
బదికిన నపు డాకృతీశు కాయువు దఱుఁగున్. 272

వి. జీవనక్షత్రంబు గలగణంబు మొదటఁ బ్రయోగించెనేని కృతిపతి దీర్ఘాయుష్మంతుఁ డగును. నిర్జీవనక్షత్రము గలగణంబుఁ బ్రయోగించెనేని యాయువు నశించును.

దగ్ధ జ్వలిత ధూమితనక్షత్రములు

[1](గోకర్ణచ్ఛందము)

క. క్రూరగ్రహ[2]ముక్తము లగు
తారలు దగ్ధములు, ధూమితంబులు వానిన్
[3]జేరి యెదు రెదుర నున్నవి
క్రూరగతంబు లని యెఱుఁగఁ గొను జ్వలితంబుల్. 273

1. కవిగజాంకుశమని తంజావూరి లైబ్రరీ సులక్షణప్రతి. 2. భుక్త. 3. చేరంగ నెదుర నున్నవి క్రూరయుతంబు లని - (రంగకవిఛందము. పా.)

వి. సూర్యాంగారకశనిరాహుకేతువులు విడిచిపెట్టిన నక్షత్రంబు లవి యేవి యనిన; అశ్వినియందుండెనేని రేవతియు, భరణియందుండెనేని అశ్వినియు, కృత్తికయందుండెనేని భరణియు నిట్లన్ని నక్షత్రంబులకు నూహింపవలయును. ఎదురు అనఁగా పాపగ్రహములు విడిచిపెట్టిననక్షత్రంబునకుఁ బదునాఁడవనక్షత్రము. అదియుం గూడదు. ఈ నక్షత్రములందుఁ గవిత్వారంభము చేయరాదు.

(అథర్వణచ్ఛందము)

ఆ. ధనముఁ గోలుపుచ్చు • దగ్ధనక్షత్రంబు
చావు చేటుఁ దెచ్చు • జ్వలితతార
ధూమితంబు మారితుని జేయు నెప్పుడు
గాన మొదల నిల్పఁ • గాదు వీని. 274

వి. పాపగ్రహంబులు విడిచినది దగ్ధనక్షత్రంబు. వారున్నది ధూమిత నక్షత్రము. వారున్న నక్షత్రమునకుఁ బదునాఁడవది జ్వలితనక్షత్రము. ఈమూఁడునక్షత్రములు గలగణములను బద్యము మొదలఁ బ్రయోగింపఁ గూడదు. కవిత్వారంభకాలమున వీనిని బరిశోధించి గ్రంథాదియందు గణములఁ బ్రయోగింపనగును.

క. కృతి మొదల దగ్ధతారయుఁ
బతి నతిదుఃఖితునిఁ జేయుఁ • బ్రజ్వలితంబుగా
మృతిఁ బొందించును మఱి ధూ
మిత నక్షత్రంబు నతని • మే నలయించున్. 275

వి. కృత్యాదియందు దగ్ధనక్షత్రము గలగణం బిడినఁ గృతిపతికి దుఃఖము సంభవించును. జ్వలితనక్షత్రగణ మిడిన నతనికి మరణము సంభవించును. ధూమితనక్షత్రంబు గలగణ మతనికి రోగముఁ దెచ్చు.

[1](గోకర్ణచ్ఛందము)

క. పతితారకు సంబంధ
స్థితి తారకుఁ జెల్లు కీడు చింతింపక దు
ర్మతిఁ గవిత చెప్పఁ దివిరెడు
నతఁడె సుమీ కవిపిశాచ మారయ నుర్విన్. 276

వి. కృతిపతియొక్క నక్షత్రమునకును, గణముయొక్క నక్షత్రమున కును మైత్రి యుండవలయును. ఆమైత్రి తెలియక లక్షణజ్ఞానము లేక కవిత్వము చెప్పువాఁడు దయ్య మనఁబడును.

గణగ్రహమైత్రి

క. మగణాదిగణంబులకును
బగయును మైత్రియు నెఱుంగఁబడు సుకవులకున్
జగమునఁ దద్గ్రహముల
పగయును మైత్రియును శాస్త్రపద్ధతిఁ గనఁగాన్. 277

వి. గణములయొక్క గ్రహములకు మిత్రత్వ శత్రుత్వములు దెలియక కవి కావ్యముఁ జెప్పరాదు గావున శాస్త్రముఁ జదివి లక్షణములం బరిశీలించి గణగ్రహమైత్రి నెఱుంగవలయును.

నైసర్గికశుభపాపగ్రహములు

ఉ. వారిజమిత్రసూనుఁడును
వారిజమిత్రుఁడు భూమిపుత్రుఁడున్

---

1. గోకర్ణచ్ఛందములోని పద్యము ఈయులక్షణసారపద్యమునకుఁ గొంత భిన్నముగా నున్నది.

"పతితారకుఁ బద్యముకు, స్థిత తారకమునకుఁ గలిమి తెలియక బదుఁడై
కృతియొందెఁ బద్యమొందెను వితరంబుగఁ జెప్పునతఁడు పిశాచి గాఁడే."

క్రూరులు వారిఁ జేరునెడఁ
• క్రూరుఁడు చంద్రతనూభవుండు బృం
దారకరాజమంత్రియును
• దైత్యగురుండును సౌమ్యుఁడుర్క విధుం
డారయఁ గృష్ణపక్షతిథు
• లందు శుభప్రదు లెన్ని చూడఁగన్. 278

వి. శనైశ్చరుఁడు, సూర్యుఁడు, అంగారకుఁడు క్రూరులు. బుధుఁడు మంచివాఁడయినను పాపగ్రహములతోఁ జేరెనేని క్రూరుఁ డగును. బృహస్పతి, శుక్రుఁడు పాపగ్రహసంబంధము లేనిబుధుఁడును శుక్లకృష్ణపక్ష మధ్యమునం దుండెడిచంద్రుఁడును శుభగ్రహంబులు.

గ్రహగణరాశిమైత్రి

క. తొలుత గణగ్రహమైత్రులు
దలఁపఁ ద్రికోణాధిపతులు • తత్తద్గ్రహరా
సులగణము వారణమ్మునఁ
గలసిన చుట్టంబు లవియె • గ్రహగణమైత్రుల్. 279

ఆ. ఏయవస్థనుండి • యేవేళ నేగ్రహ
మేశుభాశుభంబు • లిచ్చుచుండు
నాయవస్థనుండి • యావేళ నాగణ
మాశుభాశుభంబు • లందఁ జేయు. 280

వి. గణరాసులకు గ్రహరాసులకు మైత్రి యరసి నాయకునకు శుభదంబుగాఁ గృత్యారంభమున నాగణములోఁ బద్యము వ్రాయవలయు. గ్రహము లేరాశియం దుండఁగా నేశుభాశుభఫలము లొసఁగునో గణములు నయితము దదురాశి ననుసరించి యట్టిఫలము లొసఁగును[1]

---

1. దీనికి సంబంధించిన విషయము లీఛందమున వ్రాయఁబడలేదు. ఇతర గ్రంథములనుండి గ్రహింపవలసి యున్నది.

ఆ. గ్రహము పొత్తు కలిమి • గలగణసంగతి
నుండి క్రూరగ్రహము • నొందు శుభము
గ్రహము పొత్తు లేని•గణముతోఁ బద్యాదిఁ
గూడి మంచిగణము • కీడు సేయు. 281

వి. నైసర్గికదుష్టగ్రహగణమైనను మైత్రిగల గణంబుతోఁ గూడెనేని యదియును మంచి గణమే యగును. మఱియు గ్రహమైత్రి లేనిగణముతోఁ గూడినది మంచిగణమయినను కీడునే కావించును.

గ్రహమైత్రి.

సీ. *ఇనశశుల్ రవికుజు•లిన గురు ల్గురు భూజు
లుశనార్కజుల్ శుక్ర • శశితనూజు
లన్యోన్యమైత్రి వా•రమరంగ బుధరవుల్
గురుసుధాధాములు • కుజశశులును
మందసౌమ్యులు సమ•మైత్రి వారలు గురు
శనులును గవికుజుల్ • సమమువారు
మార్తాండశుక్రులు • మందప్రభాకరు
లన్యోన్యశాత్రవు • లైనవారు
గీ. రాజసౌమ్యులు శత్రుమి•త్రములవారు
గురుకవులు కుజసౌమ్యులు • గురుబుధులును
శనికుజులు భార్గవేందులు • సౌరిశశులు
వరుస సమశాత్రవంబుల • వారు రామ! 282

వి. గ్రహములందు శత్రుమిత్రసమతలను జెప్పుచున్నాఁడు.

(1) అన్యోన్యమిత్రులు:—సూర్యచంద్రులు, సూర్యాంగారకులు, గురుసూర్యులు, గురుకుజులు, శుక్రశనులు, శుక్రబుధులు.

(2) సమమిత్రులు:—బుధరవులు, గురుచంద్రులు, కుజశశులు, శని బుధులు.

(3) సములు:—గురుశనులు, శుక్రాంగారకులు.

(4) అన్యోన్యశత్రువులు:—సూర్యశుక్రులు, శనిసూర్యులు.

(5) శత్రుమిత్రులు:—చంద్రబుధులు.

(6) సమశత్రులు:—గురుశుక్రులు, కుజబుధులు, గురుబుధులు, శని కుజులు, శుక్రచంద్రులు, శనిచంద్రులు.

వీనిలో నెవి గ్రాహ్యములో నీక్రిందఁ దెల్పుచున్నాఁడు.

(కవిసర్పగారుడము)

గీ. మైత్రి యత్యుత్తమము, సమ • మైత్రి గలయ
మధ్యమం బగు, సమ మధ • మంబుఁ దలఁప
శాత్రవము మారణము, శత్రు • మిత్రయుతిను
జగడము, విరోధమగు సమ • శాత్రవమున. 283

వి. గ్రహముల యన్యోన్యమైత్రి యున్న నుత్తమము. సమమైత్రి మధ్యమఫల మొసంగును. సమత యధమము. అన్యోన్యశత్రుత్వము మరణము గూర్చును. శత్రుమిత్రగ్రహములు జగడమును సమశత్రులు విరోధమును గల్గింతురు. దీనిఁబట్టి యన్యోన్యమైత్రి సమమైత్రి గలగ్రహములు శుభావహము లని రూఢియగునది.

గ్రహములవర్ణము.

ఆ. శుక్రశశులు తెలుపు • శోణితవర్ణులు
తరణికుజులు బుధుఁడు • సురగురుండు
పసిఁడివన్నె వారు • భానుజరాహులు
సలిలజలధరంబు • చాయవారు. 284

వి. శుక్రుఁడు, చంద్రుఁడు తెల్లనివారు. సూర్యుఁడు, అంగారకుఁడు ఎఱ్ఱనివారు. బుధుఁడు, బృహస్పతి బంగారుచాయ గలవారు. శని రాహు కేతువులు నల్లనిచాయ గలవారు.

చంద్రునకుఁ గల ప్రత్యేకఫలము.

చ. ఉడుపతి యే గ్రహంబు కడ
 నున్నను దానును వానివన్నె యుఁ
దడుమను నాశుభంబుగ గ
 ణంబులలోపల నేగణంబు సం
గడి భగణంబు నిల్చు నధి
 కంబుగ నా ఫల మిచ్చు నవ్విధుం
డొడయఁడు గాన దానికిని
 యుక్తమ యంద్రు కుయుక్తు లేటికిన్. 285

వి. చంద్రుఁడు దాను గూడుకొన్న గ్రహంబుయొక్క వన్నె గలవాఁ డగును. భగణం బేగణంబుతోఁ గూడుకొనిన నాఫలం బిచ్చును గాని దాని కధిపతి యగుటవలనఁ జంద్రుఁడు సత్ఫలమునే యొసఁగును.

చంద్రునివన్నెకు ఫలము.

ఆ. శ్వేతచంద్రుఁ డయిన సేమంబుఁ గావించు
 రక్తచంద్రుఁ డయిన రణ మొనర్చుఁ
 గృష్ణచంద్రుఁ డయినఁ [1]క్రూరత లొడఁగూర్చుఁ
 బీతచంద్రుఁ డయినఁ [2]బ్రీతి నిచ్చు. 286

---

1. కృ - క్రూ. ఇందు యతిమైత్రి యలాక్షణికము. 2. ప్రియము వలుపు; ప్రియ మొనర్చు.

టి. తెల్లనిచాయ గలచంద్రుఁడు క్షేమమును, ఎఱ్ఱనిచాయ గల చంద్రుఁడు కలహమును, నల్లనిచంద్రుఁడు క్రూరతను, పచ్చనిచంద్రుఁడు ప్రియమును నొసంగును. రక్త కృష్ణ చంద్రులు పాపులు.

కావ్యారంభ ప్రశస్తవారములు.

సీ. శుక్ర గురు బుధ వారముల్ ♦ సొంపుసేయు
సోమవారంబు సంపదల్ ♦ సొరిది నిచ్చు
శనియు మంగళవారముల్ ♦ చావు దెచ్చు
భానువారంబు సంగరం ♦ బమరఁజేయు. 287

టి. శుక్ర, గురు, బుధవారంబులందుఁ గృతి యారంభించిన గ్రంథము మనోహరంబయి యుండును. సోమవారమున నారంభించిన సంపద గలుగును. శనివారమున, మంగళవారమున నారంభించిన మరణము సంభవించును. ఆదివారమున నైనచోఁ గలహము సంభవించును.

గణయోగములు.

(ఉత్తమగండచ్ఛందము)

క. చందనతరుసంగతి పిచు
మందంబులు పరిమళించు♦మాడ్కి [1]నమందా
నందకర మైనగణముల
పొందున దుష్టగణవర్ణ♦[2]ములు ప్రియ మిచ్చున్. 288

1. నినందా......బొందును...వర్ణము ప్రచయ మొసఁగుఁ-(వ్రా. ను. పా.) 2. ములు శుభ మొసఁగుఁ. (రంగకవి పా.) వెండియు రంగరాట్ఛందమున నిట్లున్నది. 'నమందానందకర మైననగణముపొందున' అని నగణ ప్రభావమును జెప్పినట్లు తెలియవచ్చెడు.

వి. పద్యాదియం దున్నగణము శుభప్రద మయినచో దాని వెంట నున్నగణము దుష్టగణమయినను మంచిగంధపుచెట్టుదాపున నున్న వేపచెట్టును బరిమళించునటుల మంచిదే యగును.

ఆ. పరుసవేదితోడఁ • బెరసినలోహంబు
జాతరూప మైన • చందమునను
సార మైనగణము • సంగతిఁ దనకీడు
మాని దుష్టగణము • మంచిదగును. 289

వి. పరుసవేదిని దాఁకిన యినుము బంగార మగులాగున మంచిగణము యొక్క సాన్నిధ్యమువలన దుష్టగణంబును శుభంబు నిచ్చును.

మగణయోగము.

([1]శ్రీధరునిఛందము)

క. మగణంబు పద్యముఖమున
[2]నగణితముగఁ గూర్చి చెప్పినఁ గృతియొందెఁ
దగఁ బద్య మొందెఁ గర్తకు
నగణితముగ నొసఁగు నాయు రైశ్వర్యంబుల్. 290

వి. మొదట మగణమును బ్రయోగించి యొకగ్రంథమైనను, లేక యొక పద్యమునైనను చెప్పినయెడల నట్టికవికి దీర్ఘాయువును బహుల సంపదలను గలుగును.

---

1. శ్రీధరచ్ఛందమని రంగకవి. భీమనఛందమునను గలదు. పైపాఠము సులక్షణసారములోనిది. 2. మగణముతోఁ గూర్చి చెప్పఁ బూనఁ గృతి...... నగణితముగ నర్థసిద్ధు లయ్యెడుఁ గాలమునన్ - (భీమన). దగఁ బద్యమిడిన కర్తకు, నగణితముగ నర్థసిద్ధు లగు సత్యముగాఁ. (రంగకవి).

(కావ్యచింతామణి)

క. జగతిని గణముల కెల్లను
మగణము కారణము గాన • మగణము గదియన్
నిగిడించినగణ మెల్లను
దగ శుభ మొనరించుఁ గీడు • దగులదు దానన్. 291

వి. గణంబు లన్నింటికిని మగణము కారణము గాన దాని చేరువనున్న గణములు దుష్టములైనను శుభఫలంబునే యొసఁగును.

క. మించినపరుసము లోహముఁ
గాంచనముగఁ జేయునట్టి • కైవడి గణముల్
మంచివి గానివి యైనను
మంచివియై వెలయఁ జేయు • మగణము పతికిన్. 292

వి. పద్యాదియందు మగణము నుంచిన రెండవగణ మెట్టి దుష్టగణమైనను మగణముదాపున నుండుటచేఁ గృతి నందినవానికి సకలసంపదల నిచ్చును.

క. మగణముతోఁ బద్యాదిని
మగణము గదిసినను ధరణి • మండల మెల్లన్
బొగడొంద నేలుఁ గృతిపతి
సగణము గదిసినను గీర్తి • జగముల్ వెలయున్. 293

వి. పద్యాదిని మగణముచెప్పి రెండవ గణమును మగణమును జెప్పిన నాకృతిపతి యగురాజు భూమండలం బెల్ల నేలును. అలాగు రెండవగణము సగణముగా నున్న నాకృతిపతి యగురాజుయొక్క కీర్తి నలుదిక్కులందును వ్యాపించును.

క. మించులు గిరికొనుముత్యము
గాంచనముం గదిసినట్టి • గతి నల యగణం

బంచితముగఁ దనుఁ గదిసిన
మంచిపైఁడై లక్ష్మి నొసఁగు • మగణము పతికిన్. 294

వి. కృతి మొదటిపద్యము మొదట మగణంబును బెట్టి దానిప్రక్కను యగణంబును జెప్పినచో బంగారుతోఁ గూడినమంచిముత్తెము చొప్పున వెలుఁగుచు రాజునకు మేలు చేయును.

క. ముందట నిల్పిన మగణము
క్రిందట జగణంబు గదియఁ • గీలించిన మే
లొందుట సగణం బటువలెఁ
బొందించిన విభుఁడు రిపులఁ • బోరఁ జయించున్. 295

వి. మగణమును బద్యాదిని నిల్పి దానివెంబడి జగణమునుగాని, సగణమునుగాని చెప్పినఁ గృతిపతికి సంపదలు, జయంబునుం గలుగును.

మతాంతరము.

(భీమనఛందము)

క. మగణం బెప్పుడు శుభకర
మగు నైనను గ్రూరగణము • నది డాసినచోఁ
దెగి చంపు బుధుఁడు క్రూరుం
డగు గ్రహముం గదిసి క్రూరుఁ • డై చనుమాడ్కిన్. 296

వి. మగణం బెల్లప్పుడు శుభప్రదమైనను, కృత్యాదియందు మగణము నిల్పి దానితోడ దుష్టగణంబు నిల్పినయెడల, "బుధః పాపయుతః పాపః" బుధుఁడు దాను సౌమ్యగ్రహమైనను పాపులగు రాహువు మున్నగు గ్రహంబుల సంబంధమువలనఁ బాపుఁ డగునట్లు దుష్టగణసాంగత్యమువలన శుభప్రదమైన మగణముగూడ దుష్ట మగును.

---

1. శ్రీధరచ్ఛందమని రంగకవి.

యగణయోగము

క. శంకింపక యగణముతోఁ
బంకజహితగణము గదియ • బద్యముఁ జెప్పన్
బొంకము సెడి విభుఁ డొరులకుఁ
గింకరుఁ డై దిక్కు లేక • గీడ్పడి యుండున్. 297

వి. యగణముతో జగణముం జేర్చిచెప్పినఁ గృతిపతి రాజ్యభ్రష్టుఁడై యితరులకు సేవ సేయుచు దారిద్ర్యము ననుభవించును.

రగణయోగము

[1](భీమనచ్ఛందము)

క. పొగడొందఁ బద్యముఖమున
రగణము యగణంబుఁ గూడి • రాజిల్లినచోఁ
జగమంతయు నేలెడివాఁ
డగుఁ గృతిపతి విభవయుక్తుఁ • డగుఁ గవివరుఁడున్. 298

వి. రగణము మధ్యగణమైనను యగణముయొక్క కూడికబలిమివలనఁ గృతిపతికి రాజ్యంబును, గవీశ్వరునకు విశేషసంపదయుం గలుగును.

క. ఇంగల రగణము జగణము
సంగడమున నొండె దగణ సంగతి నొండేన్
మంగళకర మని పద్యము
ముంగలఁ జెప్పుదురు సుకవిముఖ్యులు గృతులన్. 299

వి. రగణ జగణములను గాని, రగణ తగణములను గాని చేర్చిన మేలు గలుగును గాన, కవీశులు గ్రంథాదిపద్యములందు వానిని జెప్పుదురు.

---

1. అధర్వణునిఛందమని రంగకవి. శ్రీధరునిఛందమని తంజావూరిప్రతి.

(అథర్వణచ్ఛందము)

క. *అనలానిలసంయోగం
బనుపమకీలాకరాళ • మగు వహ్నిభయం
బొనరించుఁ గర్తృగృహమున
ననుమానము లేదు దీని నంద్రు కవీంద్రుల్. 300

వి. రగణ సగణయోగము చేయరాదు. చేసినచో కర్తృగృహమున వహ్నిభయము ఘటిల్లించును.

సగణయోగము

క. [1]మారుతగణంబు సంప
త్కారణ మగు జతగణములఁ • గదిసినచో నా
మారుతగణంబు జతగా
నారవిగణ మున్నఁ బలికి • నలమట వచ్చున్. 301

వి. సగణము వెంబడి జగణముగాని తగణముగాని నిలిపిన సంపత్కారణమగు. సగణ జగణములు కృతిపతికి హాని కలిగించును.

క. మారుతగణంబుజత నం
గారపుగణ మున్నఁ బలి మృగంబులచేతఁ
జోరులచే శత్రులచే
ధారుణిఁ జెడు మందిరంబు • దరికొని కాలున్. 302

వి. వాయుదేవతాకమైన సగణంబును, అగ్నిదేవతాకమైన రగణంబును చేర్చి పద్యము చెప్పినచోఁ గృతిపతి నానాబాధలం బొందును. మృగబాధ లెచ్చును. ఇండ్లు తగులఁబడి పోవును.

---

1. సగణ జగణములు హానికరములని యుత్తరార్థము. పూర్వార్థమున సంపత్కరము లని యున్నది. ఇది పొరపాటు. పాఠాంతర ముండునేమో!

[1](భీమనఛందము)

క. మునుకొని పద్యముఖంబున
ననిలగణం బిడిన నాయు • రారోగ్యములన్
గొనసాగు దానిముందట
ననలగణం బిడినఁ బతికి • నలజడి సేయున్. 303

వి. గ్రంథాదియందలి పద్యము మొదట సగణంబు చెప్పినఁ గృతినందిన వానికి దీర్ఘాయువు, సంపదలును గలుగును. దాని తర్వాత రగణమును జేర్చినఁ గృతిపతికి దుఃఖము నిచ్చును.

తగణయోగము

క. అగణితపదసంపత్కర
మగుఁ దగణము దానిపజ్జ • నమరినగణముల్
వెగటుగుణంబులు మానుఁ జె
లఁగుచున్ సౌఖ్యంబు లొసఁగు • లలితచరిత్రా! 304

వి. తగణముతోఁ గూడినగణము దుష్టమయినను శుభఫలంబు నొసంగును.

[2](భీమనఛందము)

క. ఆది తగణ మొప్పు • నది దేవతాగణం
బరసి చూడ దాని • కమరగురుఁడు
గ్రహము గానఁ బద్య•గద్యముఖంబుల
మంచి దనుచు భీముఁ • డెంచినాఁడు. 305

వి. గ్రంథాదియందు తగణప్రయోగము శుభకరమని భీమనమతము.

---

1. అథర్వణచ్ఛందమని రంగకవి; మునులోని పద్యముఖమున (భూ. సు. పా.) 2. ఇది భీమనఛందమునఁ గానరాదు.

(కావ్యచింతామణి)

కం. తగణంబున కధిదైవము
గగనం బది శూన్య మనుచుఁ • గాదని పలుకన్
దగ దది మిక్కిలి మంచిది
గగనం బొగి నిత్యవిభవుఁ•గాఁ జేయు నిలన్. 306

వి. తగణమునకు నధిదేవత యగునాకాశంబు శూన్యము గాన ఫలంబు లేదని తలంపరాదు. అదియే మిక్కిలి సంపద నిచ్చును.

[1](భీమనఛందము)

కం. తగణంబు దొలుతఁ బిమ్మట
భగణంబును గదియ నిల్పి • పద్యము హృద్యం
బుగ రచియించిన కర్తకు
నగణితముగ నొసఁగు నాయు•రైశ్వర్యంబుల్. 307

వి. కృత్యాదిపద్యము మొదట తగణమును, దానికి పిదప భగణమును నుంచి పద్యము చెప్పిన కవీశ్వరునికిఁ జిరంజీవిత్వముఁ గల్మియుఁ గల్గును.

కం. మొగివాల తగణ ముంచిన
వగవక యగణంబు దానివద్దనె నిలుపన్
దెగి తన్నుఁ జంపఁ దలఁచిన
పగవారికి నైనఁ దగదు • పద్యముఁ జెప్పన్. 308

వి. గ్రంథాదిపద్యము మొదట తగణ యగణములం జేర్చినఁ దప్పక మరణము సంభవించునుగాన నట్టి తగణ యగణ సంయోగము చేసి కృతి పేరిట నేని పద్యము వ్రాయరాదు.

---

1. ఉత్తమగండచ్ఛందమని రంగకవి.

జగణయోగము

(కావ్యచింతామణి)

క. [1]అవివేకులు జగణంబును
భువి రోగము సేయు ననుచుఁ బో నాడుదు రీ
[2]కవివరులు శబ్దార్థము
వివరింపరు రుక్కు దీప్తి విదితము గాఁగన్. 309

వి. జగణము రుక్ప్రదంబని హానిచేయునని కొందఱు మూఢులు చెప్పుదురు. రుక్కనఁగా నిందు రోగము గాదు. దీప్తి యని యర్థము వారెఱుంగరు. కావున జగణము మేలు సేయు నని యెఱుంగవలయు.

క. ఆరోగ్యకరుఁడు భాస్కరుఁ
డారయ జగణమున కొడయుఁ డది యొగి నిడఁగా
నీరోగము పైకొన దా
చేరువ చుట్టంపుగణముఁ జేకొనఁజాలున్. 310

వి. సూర్యుఁ డారోగ్యము నిచ్చువాఁడు (ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్) గాన సూర్యుఁ డధిపతిగాఁ గల జగణము గ్రంథాదియం దిడ రోగ హర మగును. మఱియు దాని తరువాతఁ దన్మిత్ర మగుగణము నుంచిన మంచిఫలమే యొసంగును.

---

1. అవివేకులు...భువిఁ గీడుం జేయుం ననుచు ..కవివరులకు శబ్దార్థము వివరింపఁగ మేలం దీప్తి విదితముగాఁగన్. (బ్రా. ను. పా.) ఇది దోషభూయిష్ఠము. 2. కవివర్యులు...వివరింపరు రోగహరము విదితము (రంగకవి పా)

[1](భీమనఛందము)

క. తగణంబుఁ గదిసి చంపును
రగణముతోఁ గదిసి ఘోరరణ మొనరించున్
భగణ మిఁక నొకవిచిత్రము
మగణముతోఁ గూడఁ గాలమానము పలికిన్. 311

వి. జతలు, జరలు, మరణరణములఁ జేయును. భమలు కృతిపతికి కృతిని కూర్చును.

క. [2]రాజులకు జగణ రగణము
లోజం గిలించి సుకవి యొసఁగినపద్యం
బాజిని జయ మీఁ జాలును
దేజీ లేనుఁగులు భటులుఁ దేరులు నేలా! 312

వి. కవి పద్యాదిని జగణ రగణ సంయోగ మొనర్చి రాజుల నాశీర్వదించి వ్రాసిన నారాజులకు యుద్ధమున విజయము సిద్ధము. అట్లుండఁ జతురంగబలవృద్ధి యగు నని వేఱ చెప్ప నక్కఱ లేదు.

---

1. ఈపద్యము దేనిక్రిందఁ జేరవలయునో స్పష్టపడ లేదు. వ్రా. సు. లో నున్నట్లు జగణముక్రిందఁ జేర్పఁబడెను. భీమన పాఠము. "తగణంబు... రగణము దా భీకరంపురణ మొనరించున్, భగణం బిఁక...పలికిన్," తంజావూరి సులక్షణప్రతిలో నిది భగణముక్రింద వ్రాయఁబడియున్నది. అందలి పాఠము:—యగణంబు గదిసి చంపును, రగణముతో......గాలమరణము పలికిన్. అథర్వణునిఛందము లోనిదిగా రచితము.

2. భీమనఛందమున నీపద్యముం బోలిన దొకటి కలదు.
రాజుల కాదిన్ జగణము, నోజం గదియించి సుకవు లొసఁగెడిపద్యం
బాజుల జయ మీఁజాలదె, తేజులు నేనుఁగులు భటులుఁ దేరులు సేవల్.

భగణయోగము

క. భగణంబు సకలశుభములఁ
బొగడొందఁగఁ జేయు దానిఁ • బొందినగణముల్
మిగుల శుభంబుల నొసఁగును
యగణంబు సువర్ణకారి • యగుఁ బద్యాదిన్. 313

వి. పద్యాదియందు భగణ ముండెనేని దానిదాపున నున్నగణములు శుద్ధ మైనవు శుభఫలంబు నొసంగును. అట్లే పద్యాదియందు యగణ మున్నను మేలు గలుగును.

నగణయోగము

(అథర్వణచ్ఛందము)

గీ. పర్వతములందు మేరువు • భాతి యగుచు
సర్వసురలందు [1]శంకరు • సామ్య మగుచు
నరయ మృగములయందు సిం • హంబుకరణి
గణములం దెల్ల నగణంబు • గరిమఁ గాంచు. 314

వి. పర్వతములలో మేరుపర్వతంబువలెను, దేవతలలో నీశ్వరునివలెను, మృగంబులలోపల సింహంబువలెను గణంబులలోపల నగణము శ్రేష్ఠము.

[2](భీమనఛందము)

క. [3]ఏగణము గదియు నగణం
బాగణము సమస్తమంగ • ళావాప్తం బై

1. శంకరుచంద మగుచు. 2. గోకర్ణచ్ఛందము. 3. ఏగణముఁ గదియు (నె)...మంగళావ్యాప్తంబై...పరుసము యోగంబై—మూడిన మాడ్కిన్ (భంగిన్) - పాఠాంతరములు.

రాగిల్లు నినుము పరుసపు
యోగంబునఁ బసిఁడివన్నె • నూనినకరణిన్. 315

వి. నగణ మేగణముతోఁ గలసినను పరుసవేదితోఁ దాఁకింపఁబడిన యినుము బంగార మగునట్లు రెండవగణముయొక్క దోషము పోయి రెండు గణములును శుభప్రదంబు లగును.

గణసంయోగవిశేషములు

[1](భీమనఛందము)

క. [2]రసలం జెప్పినఁ జిచ్చగు
జసలం జెప్పినను దెవులు • చయ్యన వచ్చున్
తసలం జెప్పిన మే లగు
మసలం జెప్పినను గర్త • మండల మేలున్. 316

వి. రసలు, జసలు మంచివి గావు. తసలు, మసలు శ్రేయస్కరములు. శార్దూలవిక్రీడితము మ స జ స త త గ గణసంయుతము, మసలతో మొదలు పెట్టుచున్నది గాదఁ గృత్యాదిపద్యము శార్దూలముగా నున్నఁ గర్త ప్రభువగు నని యాశయము.

[3](గోకర్ణచ్ఛందము)

క. సయలన్ జెప్పిన శుభమగు
జయలన్ జెప్పినను బతికి • జయకీర్తు లగున్

---

1. ఉత్తమగండచ్ఛందము. 2. రసలం జెప్పిన మేలగు, మసలం జెప్పి నను గర్త మండల మేలున్. అని రెండు పాదములే సులక్షణసారమున నున్నవి. ఇది పొరపాటు. రసలం జెప్పిన నశుభము. (పా). 3. సయలం జెప్పిన శుభ మగు, జయలం జెప్పినను బతికి జయకీర్తు లగున్, మయలం జెప్పిన సౌఖ్యము, రయలం జెప్పినను జెంపు రయమున విచ్చున్. అను పాఠముతో భీమనఛంద మునఁ గలదు.

రయలఁ జెప్పిన నెంతయుఁ
బ్రియ మగు మఱి మయలఁ జెప్పఁ • జెంపొనరించున్. 317

వి. సగణయగణములను గూర్చి చెప్పిన శుభమును, జగణ యగణములఁ గూడఁ జెప్పిన జయమును గీర్తియుం, రగణ యగణములఁ గూడఁ జెప్పినఁ గోరిక లనుకూలపడుటయుం, మగణ యగణములను గూడఁ జెప్పిన సఖి వృద్ధియుఁ గలుగును.

[1](ఉత్తమగండచ్ఛందము)

క. సభలం జెప్పిన విభవము
రభలం జెప్పినను జెట్ట • రయమున వచ్చుఁ
శుభ మగు మయలం జెప్పిన
సుభయము వర్తిల్లు నందు • రుత్తమగండా! 318

వి. సగణ భగణములం గూడఁ జేర్చిన సంపద గలుగును. రగణ భగణములం జేర్చినఁ జేటు వాటిల్లును. మగణయగణములఁ జేర్చిన కవికిని, సంకితము బొందినవానికిని వంశాభివృద్ధి గలుగును.

(కవిసర్పగారుడము)

ఆ. సగణ మగణములు వొసంగిన విభవంబు
[2]రస గణంబు లైనయఁ • బ్రబలుఁ గీడు

---

1. ఇది భీమనఛందమునఁ గలదు. అందలి పాఠభేదము. శుభమగు రయలం జెప్పిన......రుత్తమచరితా-బ్రా. సులక్షణసారము. సభ చెప్పిన విభవం బగు, రభసంబున జెప్పఁ జేటు రయమున......సుభయము వర్ధిల్లు నందు రుభయము చెప్పన్, తంజావూరి ప్రతి. శుభ మగు సయలం జెప్పిన.
2. రభసగణము లైనయ - (బ్రా. సు. సా.)

రగణ యగణయుతము • రాజ్యప్రదం బగు
భయము లిరవుగకును • భయము లిడును, 319

వి. సగణ మగణములు సంపదఁ దెచ్చును. రగణ భగణ సగణములఁ జేర్చిన హాని గలుగును. రగణ యగణములు రాజ్యము గలిగించును. భగణ యగణములు చేర్చినఁ గృతిపతికిని కవికిని భయము వాటిల్లును.

క. రగణంబును సగణంబును
జగణముఁ బద్యాది నిల్పఁ • జన దెవ్వరికిన్
దగ దనక యవియె నిల్పిన
మిగులం బతి కవయుఁ జెడుగు • మేదినిలోనన్. 320

వి. రగణ, సగణ, జగణములఁ బద్యాదిని నిల్పరాదు. అట్లుగాక, కవి వానిని నిల్పె నేనిఁ గృతి నొందినవానికిఁ దప్పక హాని కలుగును.

క. యగణముతో యగణంబును
జగణముతో జగణములును • సగణముతోడన్
సగణంబును రగణముతో
రగణంబును గూర్చి చెప్ప • రా దెయ్యెడలన్. 321

వి. యగణ, జగణ, సగణ, రగణములలో నెద్దియైనను మొదటఁ జెప్పి రెండవగణంబు నదియే చెప్పరాదు.

గ్రంథోపసంహారము

సీ. *వినుత పద్యాది నిల్పిన వర్ణమునకు నా
ఘనివర్ణమున కరి • తొడరకుండ
మొదటి రెండక్షరంబులు గణద్వంద్వంబు
గ్రహదైవములతోడఁ • గలయకుండఁ

కృతినాథు పేరింటి•కిని భార్యవర్ణముల్
క్రూరగ్రహప్రాప్తి • కూడకుండ
దగ్ధజ్వలితధూమి•తవ్యాధినిర్జీవ
తారక లాదులఁ • జేరకుండ

గీ. గణజననయామములు తత్త్వ•గతులు రసము
లొప్పఁగాఁ బొత్తువులు తప్ప•కుండఁ బలుకు
కబ్బ మొక్కటియే చాలు • గంపెఁ డేల
లక్షణవిహీనముల్ జగ•ద్రక్ష రామ! 322

వి. గ్రంథారంభపద్యము మొదట నిల్పిన యక్షరమునకుఁ గృతికర్త్ర నామాద్యక్షరమునకు మైత్రి యుండునట్టును నాపద్యము నాద్యక్షరద్వయము నకు, నాదిగణద్వయమునకు గ్రహాదికమైత్రి యుండునట్లును, కృతిపతి పేరి కివలావల నున్నయక్కరములం గ్రూరగ్రహప్రాప్తికూడ కుండునట్లు, దగ్ధాది తారకల వర్జించి గణానుగుణయామ మరసి కావ్యరచనారంభము గావింప వలయునని యెఱుంగునది.

క. *కొన్నిటికిఁ దెలియ వ్రాసితి
నెన్నిటికిని వ్రాయువాఁడ • నీయోచనచే
సన్నిహితగణాక్షరముల
కు న్నేర్పున నన్వయింపు • కొనఁ దగు రామా! 323

వి. స్థాలీపులాకన్యాయమున నక్షరగణసంబంధవిషయములు కొన్ని దల్పితిని. శేష మూహ్యము.

క. పాం దెఱఁగి యానుకూల్యము
నొందంగాఁ గూర్చి తగఁ బ్ర•యోగించి కృతుల్
సందర్భించు గణాక్షర
బృందం బిరువురకుఁ జాలఁ • బ్రీతి యొనర్చున్. 324

వి. గ్రహమైత్రి గణమైత్రి రాజభృత్యార్వణములు దలిసి కవిత్వంబు చెప్పినయెడల కృతిపతికిని గవికిని సకలైశ్వర్యసంపదలు గల్గును.

క. *ధరపై గుటగుట కవితల
నరసిన శుభలక్షణంబు ♦ లబ్బవు సుమ్మీ
పరిపరిగతుల మహాకవి
వరులకవిత్వముల నున్న ♦ వైఖరి రామా! 325

గీ. *అద్దమునఁ గరి కాన్పించు ♦ నట్టిపగిది
నంచితం బగుకవితా ప్ర ♦ పంచలక్ష
ణంబు లన్నియు నింద యు ♦ న్నవి గణించి
తెలియ ఘటనాఘటనశ క్తి ♦ గలుగు రామ! 326

గీ. *ఇన్నిలక్షణములు పల్క ♦ నీశ్వరునకుఁ
దరము గాదని కవు లాత్మఁ ♦ దలఁచి రేని
ప్రకటశుభలక్షణము లుండి ♦ యొకటి రెండు
చాలకుండినఁ గడమయే ♦ సదయహృదయ! 327

క. *లక్షణ మెఱుఁగనికవి యన
లక్షణుఁడు, తదీయకవిత ♦ లాఘవ మని ప్ర
త్యక్షమునఁ గీడు చూపుఁ, బ
రోక్షంబున స్వర్గసౌఖ్య ♦ మమరదు రామా! 328

గీ. *గ్రుడ్డియొద్ద జొన్న ♦ బడ్డట్లు సన్మార్గ
మెఱుఁగ లేక కవిత ♦ లెట్లు చెప్ప
నగును జెప్ప నేని ♦ హాస్యాస్పదము గాన
లాక్షణికుఁడె కావ ♦ లయును రామ! 329

వి. గుటకుట కవితలవలన (అలాక్షణిక కవితలవలన) శుభము చేకూరదు. మహాకవి గ్రంథములనుండి లక్షణ మెఱుంగవలయు. దర్పణమున గజము

శోధించునట్లు విస్తరకవిశాస్త్రపంచలక్షణ మంతయు నీ చిన్న సులక్షణ సారమునఁ జెప్పఁబడియున్నది. సూచనామాత్రముగాఁ జెప్పిన యీగ్రంథ లక్షణములనుండి తక్కిన నెఱుంగవలయు. ఇందుఁ గల లక్షణము లన్నియుఁ గుదురఁగాఁ గవిత చెప్పుట దుర్ఘటమని తోఁచెనేని శుభలక్షణము లుండి యొకటి రెండు తక్కినవి గుదురకున్నను బాధకము లేదని యెఱుంగునది. లక్షణ జ్ఞానశూన్యుఁ డగుకవి కిహపరసుఖము లేదు. అట్టి కవికవిత హాస్యాస్పదమగును గానఁ గవి లాక్షణికుఁడు కావలయునని యీగ్రంథకర్త యుద్ఘాటించి విశ్ర మించుచున్నాఁడు.

కం. *శ్రీసర్వజ్ఞాంచితరస
నాసంవాసితవిశేషనామబహువిధా
వాస! సులక్షణసారం
బాసోమార్కముగ నిల్పు మవనిసుతేశా! 330

కం. *భయహారణ కృపారంజిత
నయనప్రతిష్ఠితవిభీషణ రఘువర దు
ర్నయదైత్యరాజభంజన
జయసీతాహృదయపంకజాతద్యుమణీ! 331

మ. *కరుణాబంధుర! కామదాయి! కితవఘ్నా! కీశసేవ్యా! కుభృ
ద్వర! కూలంకషకీర్తి! కేవల! కృతార్థా! కైకసీపుత్త్రరా
జ్యరమాస్థాపక! కోటిసూర్యనిభ! కౌసల్యాత్మజా! కంబుక
ధర! కర్ణాంతవిశాలనేత్ర! రఘునాథా! భక్తచింతామణీ!

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1955.

ప ద్య కా వ్య ము లు

		ప్రతి 1-కి రూ.	అ.
అచ్చ తెనుఁగు రామాయణము	...	2	8
అడవిమల్లెలు	...	0	12
అనంతునిఛందము, (ఛందోదర్పణము)	...	2	0
అనిరుద్ధచరిత్రము, కనుపర్తి అబ్బయామాత్య ప్రణీతము	...	1	0
అనుభవసారము, శ్రీ పాలకురికి సోమనాథ ప్రణీతము	...	1	0
అప్పకవీయము, క్రొత్తకూర్పు	...	5	0
అప్పకవీయవిమర్శ, శ్రీ గిడుగు రామమూర్తిగారిది	...	0	12
అంబరీషోపాఖ్యానము, సటీక	...	0	8
ఆముక్తమాల్యద, (విష్ణుచిత్తీయము), సటీక	...	8	8
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...	0	4
అధ్యావాదకోలాహలము, ద్విపద, లఘుటీక	...	0	12
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము, 2 సంపుటములు	...	15	0
ఆంధ్రభారతము, పద్యకావ్యము:—			
ఆదిపర్వము, పద్యకావ్యము, పెద్దచ్చు	...	1	8
,, టీక, పాఠప్రతి	...	8	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము		11	4
యుద్ధపంచకము, స్త్రీపర్వము		7	8
శాంతిపత్రకము	...	7	8
ఆది సభాపర్వములు ఒకసంపుటము		4	0
అరణ్యపర్వము	...	4	0
విరాటోద్యోగపర్వములు	...	4	0
భీష్మద్రోణపర్వములు		4	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు		4	0
శాంతిపర్వము	...	4	0
అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...	4	0

Sundarayya Vignana Library
A c. No. 17,916
Hyderabad

		ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారిది		1	8
ఆంధ్రభాషాసంగ్రహము, పద్యకావ్యము, మూలము	...	0	4
డిటో సటీక	...	0	10
ఆంధ్రభాషాసంగ్రహము, ఆంధ్రభాషాకోశము, సాంబనిఘంటువు కాలికో	...	2	0
ఆనందరంగరాట్ఛందము	...	1	8
ఆంధ్రభాషాభూషణము, విమర్శతో	...	0	6
ఆంధ్రశ్రీమద్రామాయణము—జనమంచి శేషాద్రిశర్మగారిది, 8 సంపుటములు	...	15	0
7 సంపుటములు	...	18	0
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	1	4
ఉత్తరరామాయణము, చక్కనివారు	...	6	0
కవికంఠోక్తి	...	0	4
కవిగజాంకుశము	...	0	4
కవిజనాశ్రయము	...	1	0
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవి	...	1	4
కవిరాజమనోరంజనము	...	1	4
కవిజనరంజనము	...	0	12
కళాపూర్ణోదయము	...	4	0
,, లఘుటీకానుక్రమణికతో	...	5	0
కృష్ణదండకము	...	0	2
కృష్ణరాయవిజయము	...	0	12
కాశీఖండము, శ్రీనాథునిది	...	[illegible]	8
శ్రీడాభిరామము, శ్రీవల్లభరాయకృతము	...	1	8
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0	8
కుమారసంభవము-నన్నెచోడకృతము	...	5	0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 1372, 292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. 1